5-2Pg1exHMNWJQEV.qxd:5-2Pg1exHMNWJQEV.qxd 01/01/01 9:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


5-2-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 4 పేజీలు: 12 వెల: 6.50

ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కేంద్రసహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు: మంత్రి లోకేష్

2లో

# ఆదాయవనరులు పెంచుకోవాలి



### రాష్ట్ర ఆర్థికపరిస్థితిపై సమీక్ష జరిపిన సిఎం చంద్రబాబు

### రెవెన్యూ ఆదాయం అంచనా రూ.1,02,154 కోట్లు

### పన్ను ఎగవేతలు లేకుండా చూడాలి

### అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం

**విజయవాడ.ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రాభ్యున్నతికి ఆదాయ వనరులను గణనీయంగా వృద్ధి చేసుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే ప్రతి వనరును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని పరిపుష్టం చేసుకుందామన్నారు.ఇందుకు నిర్మాణాత్మకంగా ఉత్తమోత్త కార్యచరణతో అడుగులు వేద్దామన్నారు. రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే విషయంలో అధికారయంత్రాంగం అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. ఇందుకు నిరంతరం నూతన విధానాలను గుర్తించే దిశలో ఉండాలన్నారు.ఆదాయం వృద్ధికి ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయం ఎవ్వరిని ఇబ్బంది పెట్టేదిగా ఉండకూడదన్నారు. వనరులు, ఆదాయ వృద్ధిపై ముఖ్యమంత్రి మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా కుదేలైన రాష్ట్రం మళ్లీ కోలుకుని అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వంలోని ఆదాయార్జన శాఖలు ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ఖజానాకు రాబడులు పెంచేందుకు సరికొత్త ఆలోచనలు చేయాలని సీఎం చెప్పారు. రాష్ట్రాన్ని ఆర్థిక కష్టాల్లోంచి బయట పడేసేందుకు సమర్థవంత చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సాధారణ పనితీరుతో, సాధారణ టార్గెట్స్ రొటీన్‌గా పనిచేస్తే ఫలితాలు రావన్నారు.వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సిఎం అన్నారు. టెక్నాలజీ వాడకం ద్వారా రెవెన్యూ ఆర్జనలో లోపాలను సరిదిద్ది ఆదాయం పెంచాలని సిఎం సూచించారు. వాణిజ్య పన్నుల విభాగంలో పన్ను ఎగవేతలపై అధికారులు చెప్పిన అంశాలపై సిఎం మాట్లాడుతూ ఏ ఒక్కరూ పన్ను ఎగవేతకు పాల్పడకుండా చూడాలన్నారు. అలా అని వ్యాపారులను వేధింపులకు గురి చేయవద్దని సిఎం సూచించారు. వేదింపు వలన వారికి మానసిక వత్తిడి పెరుగుతుందన్నారు.వారి నుంచి రావాల్సిన పన్ను వసూలు అవసరతను బట్టి సరళీకృత విధానాలను అవలంభించారు. >>2

# 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

### గరిబీ హటావో ఆచరణలో చూపించాం

### లోక్‌సభలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** వికసిత్‌భారత్ నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని, గడచిన పదేళ్లలో 25 కోట్లమందిని పేదరికంనుంచి విముక్తిచేయగలిగామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం మాలో ఆత్మవిశ్వాసం పెంచిందని మరోసారి మా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నందుకు ధన్యవాదాలని తెలిపారు. రాష్ట్రపతిప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలు విపక్షాల విమర్శలకు పదునైన మాటలతో జవాబిచ్చారు. కాంగ్రెస్, ఆప్ పార్టీలను తన మాటల తూటాలతో ఎద్దేవాచేస్తూ ప్రసంగం కొనసాగించారు. మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలను నెర వేరుస్తామని, గతప్రభుత్వాలు గరీబీ హటావో అని నినాదాలు మాత్రమే చేసాయని కొందరునేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టిసారించారని, మేం మాత్రం ఇంటింటికీ నల్లానీరు ఇవ్వడంపై దృష్టి పెట్టా >>2

### వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే

# జగన్‌పై అనర్హత వేటు

### డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ అయినా మరే ఎమ్మెల్యే అయినా.. సహేతుక కారణంతో సెలవు కోసం దరఖాస్తు చేయకుండా వరుసగా 60 రోజులు అసెంబ్లీకి గైర్హాజరైతే వారు చట్ట ప్రకారం అనర్హతకు గురవుతారని శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు ఈ నెలలో నిర్వహించబోయే శిక్షణ తరగతుల కార్యక్రమానికి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను ఆహ్వానించేందుకు ఢిల్లీకి వచ్చిన ఆయన సోమవారం ఏపీ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సభకు గైర్హాజరవుతున్న వైకాపా అధ్యక్షుడు జగన్ గురించి విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. జగన్ గత అయిదేళ్లలో ముందుగా రికార్డు చేసిన ప్రెస్‌మీట్లు తప్పితే నేరుగా మీడియాను కలిసిన >>2

# తిరుపతి మేయర్ పదవికి గండం?

### కొరవడిన సమన్వయం, పట్టుతప్పిన నాయకత్వం

### పార్టీని ముంచిన వైఎస్సార్సీ కార్పొరేటర్లు

**తిరుపతి, ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో గత ఏడాది సాధారణ ఎన్నికల్లో అనూహ్యంగా వైసిపి అధికారం కోల్పోవడంతో తాజాగా తిరుపతి కార్పొరేషన్‌లో 47మంది బలమున్న కార్పొరేటర్లు ఎదురుదెబ్బతో పట్టుకోల్పోయింది. బలం లేదని గెలవలేరని విశ్వాసంతో ఉన్న వైసిపికి కోలుకోలేని గడ్డుపరిస్థితి. గత ఏడాది కార్పొరేషన్‌లో ఖాళీ అయిన రెండవ డిప్యూటీ మేయర్ పదవికి అనూహ్యరీతిలో సోమవారం జరగాల్సిన ఎన్నికల్లో వ్యూహాత్మకంగా గైర్హాజరైనా, మంగళవారం నాటి పరిణామాలతో జరిగిన ఎన్నికలో డిప్యూటీ మేయర్ పదవిని వదలుకోవాల్సిన చేదు సంఘటన జరిగింది. ఏకంగా 25మంది వైసిపి కార్పొరేటర్లు ఒకేఒక్క టిడిపి కార్పొరేటర్‌కు తమ మద్దతు తెలపడంతో 26మంది ఓటుతో డిప్యూటీ మేయర్‌ను టిడిపి కైవశం చేసుకోవడం వైసిపి నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కార్పొరేటర్లలో తొలినుండి భూమన కరుణాకర్‌రెడ్డికి అత్యంత సన్నిహితులుగా, విశ్వాసపాత్రులుగా వ్యవహరించిన ఎస్‌కె బాబు, పొన్నాలచంద్ర, కుడితి సుబ్రమణ్యం, నారాయణ, అనీష్‌రాయల్, గణేష్, మునిరామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, ప్రవళిక, ప్రతాఫ్‌రెడ్డి, నరేంద్ర, అనిల్ మరికొందరు కార్పొరేటర్లు కూటమివైపు రావడంతో ఊహించని షాక్ తగిలింది. ఈ నేపథ్యంలో మంగళవారం తిరుపతిలో కొన్ని నాటకీయ పరిణామాలతో, అనూహ్యరాజకీయ మలుపులతో కూటమి అభ్యర్థిగా ఆర్‌సి మునికృష్ణ కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ కుర్చీ అందుకున్నారు. దీనివెనుక కుట్రలు, కారణాలు ఉన్నా బలమున్న చోట పట్టుకోల్పోవడంతో కొరవడిన సమన్వయం, పట్టుతప్పిన నాయ >>2

# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 24 నుంచి ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ సమావేశాలు మూడు వారాలకు పైగా నిర్వహించవచ్చని ప్రాథమిక సమాచారం. మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఏ రోజున బడ్జెట్ పెట్టాలనేది ఇంకా ఖరారు కావాల్సి ఉంది. సమావేశాలు ఎన్ని పని దినాలు ఉండాలి? ఏయే బిల్లులను ఈసారి సభ ముందుకు తేవాలి? తదితరాలపై ప్రభుత్వం ఈ వారంలో ప్రాథమిక నిర్ణయం >>2

# పిఎసి ఛైర్మన్‌గా పులవర్తి

### ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్ల నియామకం



పులవర్తి రామాంజనేయులు

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్ లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు ఎన్నికైనట్లు అధికారికంగా నోటిఫికేషన్‌లో స్పష్టం చేసారు.పీఏసీ ఛైర్మన్‌గా ఇప్పటికే పులవర్తి రామాంజనేయులు ఎన్నికయ్యారు. ఆయన భీమవరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా గెలుపొందారు. ఇకపబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ (పీయుసీ) ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ (ఎస్టీమెట్స్ కమిటీ) ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరావు నియామకాన్ని ఆమోదిస్తూ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ఫైనాన్షియల్ కమిటీలకు ఛైర్మన్ లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ఫైనాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఒక్కో కమిటీలో 9 మంది ఎమ్మెల్యేలను, ముగురు ఎమ్మెల్సీల చొప్పున మొత్తం 12 మందిని ఎన్నిక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు.

# కబ్జాలపై ఎవరినీ ఉపేక్షించం..

### త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు అమలు: మంత్రి సవిత

**కడప, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జిల్లాలో జరిగిన భూ కబ్జాలపై విచారణ చేపడుతున్నామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాబోయే వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థికసహాయం పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన డీఆర్సీ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. సమావేశంలో జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి పనులపైనా, పలు సమస్యలపైన చర్చించామన్నారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతిపైన సమీక్షించామన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి దృష్ట్యా కడపలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ సొంత నియోజక వర్గం పులివెందుల పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. ఎన్డీయే పాలనలో పులివెందుల వాసులకు తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాతో పాటు రాష్ట్రంలోనూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక అందజేస్తున్నామని తెలిపారు. జగన్ రెడ్డి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి త్వరలో మెగా డీఎస్సీ నిర్వహించబోతున్నామన్నారు. దీనిలో భాగంగా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ప్రారంభించామన్నారు.



మంగళవారం కడప కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సవిత

**త్వరలో 3 సూపర్ సిక్స్ పథకాలు:** త్వరలో మూడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, రైతులకు ఆర్థిక సహాయం పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కాబోతున్నాయన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆశీర్వాదంతో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఊపిరొచ్చిందన్నారు. రాజధాని అమరావతి, పోలవరం పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయన్నారు.రాష్ట్రమంతా రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఇలా రాష్ట్రమంతటా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి తెలిపారు.

**కబ్జారాయుళ్లను ఉపేక్షించం:** జిల్లాలో వేల ఎకరాల్లో భూములు అన్యాక్రాంతయ్యాయని, కబ్జాలపై విచారణ సాగుతోందని, ఆక్రమణలకు పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని మంత్రి సవిత స్పష్టంచేశారు. గత ప్రభుత్వ హయాం కడపలో కబ్జాలకు అంతేలేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములను కబ్జాలు చేశారన్నారు.తమ ప్రభుత్వం కబ్జాలపై కఠినంగా వ్యవహ రిస్తోందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రమంతంటా రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు.

ఈ సదస్సుల్లో వచ్చిన వినతులకు పరిష్కారాలు సైతం చూపుతున్నామన్నారు. కడప జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు 12,425 వినతులు రాగా,వాటిలో 3,884 దరఖాస్తులకు పరిష్కారాలు చూపామన్నారు.

మిగిలిన అర్జీలకు త్వరలో పరిష్కారాలు చూపుతామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఢిల్లీ పోలింగ్



### హ్యాట్రిక్ కోసం ఆప్, గద్దెనెక్కాలని బిజెపి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** కేంద్రపాలితప్రాంతం, అందులోనూ దేశరాజధాని నగరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు ఫోకస్‌ను పెంచాయి. ముఖ్యంగా ఆమ్ ఆద్మీపార్టీ మూడోసారి గెలిచి హ్యాట్రిక్‌సాధించాలని పట్టుదలగా ఉంటే రెండు దశాబ్దాల తర్వాత మళ్లీ ఢిల్లీ సింహాసనంపై తమదే పట్టు ఉండాలని భారతీయ జనతాపార్టీ భావిస్తోంది. ఈనేపథ్యంలో ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను ఈనెల 5వ తేదీ జరిగే పోలింగ్‌కోసం విస్తృత ఏర్పాట్లుచేసారు. మొత్తం ఒక కోటి 56 లక్షల మంది ఓటర్లకోసం 13,766 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటుచేసారు. తొలిసారిగా క్యూమేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను భారత్‌లో ఎన్నికల సంఘం ప్రవేశపెడుతోంది.పోలింగ్‌కేంద్రాలవద్ద తొలిసారి క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ క్యూఎంఎస్ యాప్‌ద్వారా కూడా తెలుసుకోవచ్చు. ఇప్పటికే సుమారు ఏడువేల మంది సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు ఇంటివద్ద ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి 70స్థానాల్లో 67 చోట్ల గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తే బిజెపి మూడు చోట్లమాత్రమే గెలిచింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 62 చోట్ల ఆప్ గెలిస్తే బిజెపికి ఎనిమిది సీట్లు వచ్చాయి. ఈరెండుసార్లూ కూడా కాంగ్రెస్ ఒక్కసీటుకూడా గెలవలేకపోయింది. ఈసారి ఢిల్లీపీఠం ఎవరిపరం అవుతుందన్నది ఈనెల 8వ తేదీ తేలిపోనున్నది. ఎన్నికలప్రచారంలో మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, ప్రధానిమోడీలు ఇద్దరూ పోటాపోటీ ప్రచారంచేసారు. కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో ఉచితాలకు ఓట్లు భారీగా రావడంతో ఢిల్లీలోకూడా పోటాపోటీగా ఈ పార్టీలు ఉచితాలనుప్రకటించాయి. కాంగ్రెస్‌కూడా తక్కువేమీ కాదన్నట్లు ఉచిత హామీలు ఇచ్చింది. కులగణన చేపడతామని ప్రకటించింది. పోలింగ్ తేదీ సమీపించినవేళ కేంద్రం బడ్జెట్‌లో ఆదాయపు పనున మినహాయింపును 12 లక్షలరూపాయలకు పెంచడం ద్వారా బిజెపి మధ్యతరగతి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నంచేసింది. ఎన్నికలకు ముందుగానే పార్టీలు సంక్షేమపథకాల అర్హులను గుర్తించే దరఖాస్తులు ప్రక్రియ ప్రారంభించాయి. అవినీతి వ్యతిరేకపునాదులపై పుట్టిన ఆప్ అవినీతి ఆరోపణల్లోకూరుకునిపోయింది. ఆపార్టీప్రతిష్ట మసకబారింది. ఢిల్లీలోపదేళ్లుగా విద్యవైద్యంలోచేపట్టిన సంస్కరణలతోపాటు ఉచిత విద్యుత్, తాగునీరు గడచిన రెండు ఎన్నికల్లో మంచి ఫలితాలిచ్చాయి.మహిలలకు ఉచిత బస్సుప్రయాణం ఆపార్టీకి కలిసివచ్చింది.ఈ సారి ఆదే మంత్రం ప్రయోగించింది. సర్వేలను బట్టిచూస్తే ఢిల్లీలో ఓటర్లు కలుషితనీరు, దారుణమైన రోడ్లతో అసంతృప్తిగా ఉన్నారు. యమునానదిలో కాలుష్యం ఈసారి ఎన్నికల ప్రచారంలో హాట్‌హాట్‌గా నడిచింది. అధికారపక్షాన్ని విపక్షాలుసైతం నిలదీసాయి. 2013 వరకూ 15 ఏళ్లపాటు ఢిల్లీలో అదికారంలో ఉన్న కాంగ్రెస్ గడచిన రెండు ఎన్నికల్లో ఒక్కసీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ బిజెపి మధ్యపోరులో కాంగ్రెస్ అసలు ఉనికి లేకుండాపోయినట్లయింది. 1998నుంచి కూడా ఢిల్లీలో అధికారంలో లేకపోవడంతో ఈసారి ఎలాగైనా ఢిల్లీపీఠంసాధించుకోవాలని బిజెపి సర్వశక్తులు వినియోగిస్తోంది. సంఘ్‌పరివార్‌తోపాటు అనుబంధసంఘాలు కూడా ఈప్రచారాన్ని హోరెత్తించాయి. కృత్రిమ మేథ సాంకేతికతతో సృష్టించిన స్ఫూఫ్‌లు, పదునైన రాజకీయ విమర్శలతో ఈసారి ఢిల్లీ ఎన్నికల ప్రచారం వేడిగా సాగింది. అన్ని పార్టీలకు చెందిన ముఖ్యనేతలు హస్తినలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బిజెపినిభారతీయ అబద్ధాలపార్టీ, దూషించేపార్టీ అని ఆమ్ ఆద్మీపార్టీ విశ్లేషించింది. ఆప్‌ను ఒక విపత్తుగాను కేజ్రీవాల్‌ప్రకటనల మంత్రిగాప్రధానిమోడీ విమర్శలు గుప్పించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కేజ్రీవాల్‌ను నకిలీ అంటూ మోడీ ఛోటారీఛార్జ్ అంటూ విమర్శలుచేసింది. ఎఐతో సృష్టించిన మీమ్స్ డిజిటల్‌ప్రచారాలు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్యపాత్రను పోషిస్తున్నాయి.

### ప్రతి పంటకు బీమా

# వర్తింపజేయాలి

### లోక్ సభలో ఎంపి శ్రీకృష్ణ దేవరాయలు

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రతి పంటకూ,ప్రతి ఎకరాకూ బీమా వర్తింపజేయాలని మంగళవారం లోక్ సభలో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను టిడిపి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు.బీమా కంపెనీల సంఖ్యను పెంచాలన్నారు.రైతుకు పూర్తి ప్రయోజనాన్ని కలిగించే దిశలో పంట బీమా ఉండాలన్నారు.తను పల్నాడు ప్రాంతంకు చెందిన వాడినంటూ మంగళవారం లోక్‌సభలో మాట్లాడటం ప్రారంభించిన ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు రైతులు, వ్యవసాయం దేశ ప్రగతికి వెన్నెముఖ ప్రపంచానికే భారతదేశం ఆహార భాండాగారం కావాల బడ్జెట్ లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోరారన్నారు.ఆమె చెప్పిన విషయం అర్థవంతంగా ఉందన్నారు. అయితే రైతులు పండిస్తున్న సుమారు 200 పంటలకు గాను, కేవలం సుమారు 60పంటలకే బీమాను వర్తింపజేస్తున్నారన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలు కూడా పబ్లిక్ రంగంలో5, ప్రైవేట్ రంగంలో 15 మాత్రమే ఉన్నాయి. బీమా కంపెనీల సంఖ్యను పెంచడమే కాకుండా అత్యధిక పంటలకు బీమాను వర్తింపజేయాలి. ఫసల్ బీమా పథకాన్ని బ్లాక్ లెవల్‌నుంచి గ్రామస్థాయికి విస్తరింపజేసినట్లే రైతు పండించే ప్రతి పంటకూ బీమా వర్తింపజేసే విధంగా విధాన నిర్ణయాలను తీసుకోవాలి అని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. అందుకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ సమాధానమిస్తూ ఫసల్ బీమా యోజనలో టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం రిమోట్ సెన్సింగ్ డేటా ద్వారా పంటనష్టాన్ని అంచనా వేస్తు న్నాం తద్వారా బీమా కంపెనీలు బీమా చెల్లింపులు చేయడం సులభతరం చేశాం, మరిన్ని పంటలను ఫసల్ బీమా పరిధిలోకి తెస్తున్నాం. అలాగే బీమా కంపెనీలు కూడా 20కిచేరాయి. ఇంకా పెరుగుతాయని సభకు తెలిపారు.

5-2pg2exHMNWJQE.qxd:5-2pg2exHMNWJQE.qxd 01/01/01 9:37 AM Page 1





గుంతకల్లు రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్‌వ్యాగన్లు

# గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ వ్యాగన్లు

### ప్రధాన రైళ్లకు అంతరాయం.. పలురైళ్ల దారి మళ్లింపు..

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 4, ప్రభాత వార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. బళ్ళారి నుంచి గుత్తి వైపు వెళ్తున్న గూడ్స్ రైలు సుమారు 06-07 గంటల సమయంలో సౌత్ క్యాబిన్ ఎదురుగా పా యింట్ వద్ద క్రాస్ చేస్తున్న సమయంలో గూడ్స్ రైలుకు చెందిన ఫార్మషన్ రెండుగా విడి పోయింది. దీంతో రెండు వ్యాగన్లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదం కారణంగా ముంబైచెన్నై, బెంగళూరు, సికింద్రాబాద్, బెంగళూరువిజయవాడ ప్రధాన రైలు మార్గానికి అప్ అండ్ డౌన్ రైలు మార్గాలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. ప్రమాద వార్త తెలుసుకున్న అధికారులు వెంటనే రైలు మార్గాన్ని పునరుద్ధరించే నిమిత్తం ఎ ఆర్ టి ని సంఘటన స్థలానికి తరలించి రైలు మార్గం పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కారణంగా పలు రైలు సర్వీసులను ప్ర త్యామ్నాయ మార్గాల మీదుగా మళ్లించిన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

>> మని, దేశంలో పేదలకోసం 12 కోట్లకుపైగా మరుగుదొడ్లునిర్మించామన్నారు. కొందరునేతలు పేదల గుడిసెలవద్ద ఫోటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తారని, సభలో పేదలగురించి మాట్లాడితే ఈనేతలు మొహం చిరాగ్గాపెడతారని ఎద్దేవా చేసారు. గతంలో ఢిల్లీనుంచి రూపాయి పంపిస్తే గ్రామాలకు 16 పైసలే చేరుతోందని ఒకప్రధాని వాపోయారని అప్పట్లో అదేపరిస్థితి ఉండేదని, ఇపుడు ఢిల్లీనుంచి ఒకరూపాయి పంపిస్తే ఆగ్రామానికి పూర్తిగా రూపాయి చేరుతోందని, నగదు బదిలీద్వారా నేరుగా వెళుతోందన్నారు. కొందరు వ్యక్తులు వెచ్చటి నీటికొనులు, లగ్జరీ షవర్లపై దృష్టిపెడతారని మేం ఇంటింటికీ నీళ్లివ్వడంపై దృష్టిపెడతామన్నారు. ప్రభుత్వ పథకాలతో ఆదాచేస్తుంటే ప్రజాధనంతో శీష్‌వమల్ కట్టుకోడానికి ఎప్పుడూ వినియోగించలేదన్నారు. ఆదాయపు పన్ను తగ్గించి బిజెపి సారథ్యంలోని ఎన్డీయేమధ్యతరగతికి పొదుపు పెంచిందని, 2014కు ముందు టాక్స్ బాంబులు విసిరేవారని, బుల్లెట్లు పేల్చేవారని, ప్రజాజీవనంపై ఎంతోభారం పడేదని ఆ గాయాలనుంచి తమ ప్రభుత్వం స్వస్థత చేకూర్చి ముందుకుపోతోందన్నారు. ఇకపై 12 లక్షలవరకూ ఎవరూ పన్ను చెల్లించనవసరం లేదన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చి తర్వాతచేతులెత్తేస్తారని ఇలాంటి పార్టీలు యువత భవిష్యత్తుకు విపత్తు ఆప్‌దా వంటివని హర్యానాలో మేం ఎలా పనిచేసామో అందరూ చూసారని, ఉద్యోగాలిస్తామని చెప్పాం ఇచ్చామని, మహారాష్ట్రలో మంచి ఫలితాలుసాధించామని, ప్రజల ఆశీస్సుల తోనే ఈ విజయాలన్నీ చేపట్టామన్నారు. కొందరు అర్బన్ నక్సల్స్ భాషలో మాట్లాడుతూ ఇండియన్‌స్టేట్‌నున బహిరంగంగానే సవాల్‌చేస్తారని ఇలా మాట్లాడేవారికి రాజ్యాంగం గురించికానీ దేశ ఐక్యత గురించి కానీ అవగా హన లేదన్నారు. భారత రాజ్యాంగం ఎలాంటి వివక్షకు తావీయదని, రాజ్యాంగాన్ని జేబుల్లోపెట్టుకుని తిరుగుతున్నవారికి ముస్లిం మహిళలను ఎలాంటి కష్టాల్లోకి నెట్టేసారన్నది తెలియదని ఎద్దేవాచేసారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు చిట్టచివరి వ్యక్తికికూడా ఫలాలు అందాలన్నదే మా లక్ష్యమని, ఎస్సీ ఎస్టీ ఒబిసి కులాలకు గరిష్ట అవకాశాల కల్పనకు మా ప్రభుత్వం పనిచేస్తోందని కొందరికికులం గురించి మాట్లాడటం ఫ్యాషన్‌గా ఉంటుందని గడచిన 39 ఏళ్లుగా ఒబిసి ఎంపిలు ఒబిసి కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తికల్పించాలని డిమాండ్‌చేస్తున్నారని గుర్తుచేసారు. కులాన్ని సొంత ప్రయోజనాలకు వాడు కోవాలని చూసేవారు ఆ డిమాండ్ ఎందుకు పట్టించుకోలేదని విపక్షాల మాటలకు చేతలకు పొంతనే ఉండదన్నారు. అధికారం సేవచేసేందుకే అయితే జాతినిర్మాణం జరుగుతుందని, అధికారం వారసత్వంగా మారితే ప్రజాస్వామ్యం అవుతుందని మేం రాజ్యాంగ స్ఫూర్తితోముందుకువెళ్తామేకానీ విషరాజకీయాలకు తావీయబోమని మోడీ స్పష్టంచేసారు.



మంగళవారం సమగ్ర సమాచార కరదీపికను ఆవిష్కరిస్తున్న చిన జీయర్ స్వామి

# ఆధ్యాత్మిక జ్ఞానమే ప్రాపంచిక విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది: చినజీయర్ స్వామి...

**విజయవాడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త ప్రతినిధి:** మంచిని పెంచే వ్యక్తుల పరిచయాలను పదిగురికి అందించేందుకు ఒక బృహత్తర యత్నం జరగాలని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి అన్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక పీఠాలు, అలౌకి జ్ఞాన సంపదను అందించే వారి వివరాలను నిక్షిప్తం చేసి అందుబాటులో ఉంచడం చక్కని ప్రయోగమన్నారు. మల్లెతీగ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి, నవమల్లెతీగ మాసపత్రిక సంయుక్తంగా ప్రచురించిన 2025 సమగ్ర సమాచార కరదీపిక (డైరీ)ని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జీయర్ స్వామి మాట్లాడుతూ సర్వులకూ ఉపకరించే సమాచారం ఈ డైరీలో ఎంతో వుందన్నారు. సనాతర ధర్మ పరివ్యాప్తిలో భాగంగా విజయకీలాద్రిపై జరిగే బ్రహ్మోత్సవాల సమాచారం భక్తులకు తెలియపరచడంలో మీడియా వారు సహకరించాలన్నారు. ఒక క్షేత్రం అలౌకికామృతం లభిస్తుందంటే సరిపోదని, ఆ వివరాలు పదుగురికి తెలియాలన్నారు. నారాయణ సేవ గురించి తెలియాలి, ధార్మికంశాలు తెలియాలి, లౌకిక ప్రపంచీక విధానాలు తెలియాలి. తెలుసుకోవడం వలన మనస్సు వికసిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ వెంకటాచారి, నవమల్లెతీగ సంపాదకుడు కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టులు యేమినేని వెంకటరమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్ ఆనంద్, కుర్రా సురేష్ బాబు పాల్గొన్నారు.

# వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్‌పై అనర్హత వేటు

>>పాపాన పోలేదు. కానీ, ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు మీడియా ముందు కొంత ఎక్కువగా కనిపిస్తున్నారు. ఒక శాసన సభ్యుడిగా అసెంబ్లీకి వచ్చి తన భావాలను వ్యక్తపరిస్తే ఆయనకు గౌరవంగా ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇవ్వని గౌరవం కోసం మంకుపట్టు పడితే ఫలితంఉండదు. మొత్తం సభ్యుల్లో 10% బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇవ్వాలన్న సంప్రదాయాన్ని 1952 నుంచి అనుసరిస్తున్నారు. ఇది ఆయనకూ తెలుసు. వరుసుగా శాసనసభకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకోవడానికి చట్టంలోని నిబంధనలు అవకాశం కల్పిస్తున్నాయి. 60 రోజుల వ్యవధిలో సెలవుకు దరఖాస్తు చేస్తే పరిశీలిస్తారు. లేకుంటే 60 రోజులు దాటిన తర్వాత ఆయన ఆటోమేటిక్‌గా ఎమ్మెల్యేగా అనర్హుడవుతారు. పులివెందులకు ఉప ఎన్నిక వస్తుంది అని వెల్లడించారు.

సభకు రాకుండా రిజిష్టర్‌లో సంతకం పెట్టి వెళ్లిపోవచ్చు కదా? అన్న ప్రశ్నకు రఘురామ అవునని సమాదానం ఇచ్చారు. అది తన సీటు నిలబెట్టుకోవడానికి పనికొస్తుందే తప్ప, ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభకు రాను అన్న మాటకు విలువ ఉండదని చెప్పారు.

# ఆదాయ వనరులు పెంచుకోవాలి..

>> **ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థగాడిన పడాలి:** సంక్షేమ కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు ఆర్థిక వనరులు ఎంతో కీలకమని...దీన్ని దృష్టిలో పెట్టుకుని రోజువారీ ప్రోగ్రెస్ చూపేలా ఆదాయార్జన శాఖల్లో అధికారులు పనిచేయాలని సిఎం సూచించారు. గత ప్రభుత్వ విధానాలతో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయా యని, ఆదాయం కోసం ప్రజలపై అదనంగా భారం మోపలేమని, ఆదాయార్జనలో మరింత మెరుగైన ఫలితాలు సాధించడం మినహా మరొక మార్గం లేదని సిఎం అన్నారు. కేంద్రం నుంచి నిధుల విషయంలో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియాను కలిసి గంటా 45 నిమిషాల పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరించానని, ఈ తపనంతా రాష్ట్రం కోసమేనని సిఎం అన్నారు. అధికారులు కూడా దీన్ని అర్థం చేసుకుని పనిచేయాలని సిఎం సూచించారు.

**రాష్ట్ర రెవెన్యూ ఆదాయం అంచనా రూ. 1,02,154 కోట్లు:** రాష్ట్రానికి 2023-24 సంవత్సరానికి వాణిజ్య పన్నుల విభాగంలో మొత్తం రూ.41,420 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు..ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.41382 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ విభాగంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో వృద్ధి ఉంటుందని అధికారులు తెలిపారు. అదే విధంగా గతేడాదితో పోల్చితే నూతన ఎక్సైజ్ విధానం కారణంగా ఈ శాఖలో ఆదాయం పెరుగుతుందని అధికారులు వివరించారు. ఇకపోతే మైనింగ్ శాఖలో ఇప్పటి వరకు అనుకున్న స్థాయిలో రెవెన్యూ పెరగలేదని అధికారులు వివరించారు. కోర్టు కేసుల పరిష్కారం, అనుమతుల మంజూరు వంటి చర్యల ద్వారా మైనింగ్ శాఖలో ఆదాయాన్ని పెంచాలని సిఎం అన్నారు. రాష్ట్రానికి ఉన్న మైనింగ్ వనరుల దృష్ట్యా...ఈ విభాగంలో అత్యధిక ఆదాయం రావాలని సిఎం అన్నారు.

202425 ఆర్థిక సంవత్సరానికి వ్యాట్, జీఎస్టీ, ఎక్సైజ్, వృత్తివాణిజ్య పన్నుల ద్వారా వచ్చే ఆదాయం స్వల్పంగా పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. మొత్తంమ్మీద 202425 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రూ.1,02,154 కోట్లు ఉండొచ్చని అధికారులు అంచనా వేశారు. ఆదాయార్జన విషయంలో ఇకపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తానని అధికారులు శాఖలను బలోపేతం చేసుకుని ఫలితాలుచూపాలని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో ఆర్థికశాఖమంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతి మేయర్ పదవికి గండం?

>> కత్వం ప్రధాన కారణాలుగానే విశ్లేషకులు అంచనావేస్తున్నారు. నిజంగా ఇదీ వైసిపికి పెద్ద దెబ్బగానే జనం కూడా భావిస్తున్నారు. కాగా కూటమి తరపున మునికృష్ణకు 26 ఓట్లు మద్దతుపలకగా వైసిపి అభ్యర్థి లడ్డుభాస్కర్‌రెడ్డికి 21 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో వైసిపి కార్పొరేటర్లు చేసేదిలేక అక్కకడ నుండి బయటకు వచ్చారు. ఈ ఎన్నికలకు ముందే దాడులు, విధ్వంసాలు, ప్రతీకారాలు, క్యాంపు రాజకీయాలు చేసినా ఫలితం మాత్రం వైసిపి అందుకో లేక పోవడం ఇప్పుడునేతలు జీర్ణించుకోలేని పరిస్థితి.

**జరిగిన తప్పిదాలకు కార్పొరేటర్లు కన్నీళ్లు:** అందరూ ఊహించినట్లే తిరుపతి కార్పొరేషన్‌లో డిప్యూటీ మేయర్ కుర్చీలో టిడిపి పాగా వేయడంతో అనివార్యపరిస్థితుల్లో, భయపెట్టడంతో టిడిపికి ఓటువేశామని కొందరు వైసిపి కార్పొరేటర్లు తప్పు చేశాం..క్షమించండి అంటూ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, సమన్వయనేత అభినయ్‌రెడ్డి కాళ్ళపై పడి అవినాశ్, అమరనాథ్, అనిల్, మోహన్‌కృష్ణ వేడుకున్నారు. ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తామంటే ఓటువేశామని, వేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని భయపెట్టారని మొరవినించారు. వారిని ఓదార్చారు.

**ఎంఎల్‌సీదీ అదేదారి**

అనివార్యకారణాల వల్ల తాను జరిగిన ఓటింగ్‌కు వెళ్ళలేకపోయానని, అయితే తాను ప్రాణం ఉన్నవరకు జగన్‌తోనే ఉంటానని ఎంఎల్‌సి డాక్టర్ సుబ్రమణ్యం వివరణ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. ఏకంగా సాయంత్రం పద్మావతిపురంలోని భూమన ఇంటికి వెళ్లి భూమనను,. పార్టీ శ్రేణులను క్షమించమని కోరడం వెనుక ఆంతర్యమేమిటో తెలియాల్సి ఉంది. తనకు చావైనా ,బ్రతుకైనా వైసిపితోనేని ఉత్కంఠతతో చెప్పారు.

# ఉక్రెయిన్‌కు సాయం చేస్తే మాకేంటి?

### ట్రంప్ బేరసారాలు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు పూర్తిగా బిజినెస్ టైకూన్‌లా ఇతర దేశాలతో డీల్ చేస్తున్నారు. తాజాగా ఉక్రెయిన్‌కు చేసే సాయంపైనా ఇలాగే ఓ మెలిక పెట్టారు. కీవ్‌కు తమ సైనిక సాయం కావాలంటే అక్కడి అరుదైన ఖనిజాలను వినియోగించుకునే అవకాశం వాషింగ్టన్‌కు ఉండాలనే కండీషన్ పెడతామని వెల్లడించారు. ఇప్పటికే ఐరోపాలోని భాగస్వాముల కంటే అమెరికానే అత్యధిక సైనిక, ఆర్థిక సాయాలను జెలెన్‌స్కీ సర్కారుకు అందించిందని గుర్తు చేశారు. వారికి అవసరమైనప్పుడల్లా నిధులు, పరికరాలు ఇచ్చాము. ఐరోపా వారు ఈ విషయంలో వారి మాట నిలబెట్టుకోలేదు. వారు చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలి. మాతో పోల్చుకుంటే వారు చాలా తక్కువ నిధులు, ఆయుధాలు ఇచ్చారు. కనీసం మాతో సమానంగా అన్నా ఇవ్వాలి. ఉక్రెయిన్ వద్ద చాలా అరుదైన ఖనిజాల భాండాగారం ఉంది. అందుకే మేము ఆ దేశంతో ఓ డీల్ చేసుకోవాలనుకుంటున్నాం. మాకు ఆ ఖనిజాలు లభిస్తే మేము వారికి అవసరమైనవి ఇస్తాము. మాకు అరుదైన ఖనిజాల లభ్యతలో భద్రత అవసరం. దానిని వారు మాకు ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్, రష్యా విషయంలో మేము చాలా పురోగతి సాధించాం. భవిష్యత్తులో ఏం జరగబోతోందో మనం చూస్తాం. ఆ మూర్ఖపు యుద్ధాన్ని ఆపనున్నాం అని పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీ మాట్లాడుతూ వారికి సొంతంగా ఏమైనా సంబంధాలు ఉండొచ్చు. కానీ మేము లేకుండా ఉక్రెయిన్ గురించి మాట్లాడటం ప్రతి ఒక్కరికి చాలా ప్రమాదకరం అని పేర్కొన్నారు. తాము ట్రంప్ బృందంతో టచ్‌లో ఉన్నామని ప్రస్తుతం జనరల్ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. త్వరలో వీటిలో పురోగతి సాధించే అవకాశం ఉందన్నారు.

# సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ మార్గదర్శకాలు విడుదల

**విజయవాడ.ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద రాష్ట్రంలో భవన నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు ఇచ్చింది. సీఆర్డీఏ మినహా అన్ని చోట్లా అనుమతుల జారీ అధికారం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు తెలిపింది. 300 చదరపు మీటర్లు మించకుండా ఉన్న ప్రాంతాల్లో నిర్మాణాలను స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. స్వయంగా యజమానులు లేదా ఆర్కిటెక్ట్, ఇంజనీర్లు, టౌన్‌ప్లానర్లు కూడా దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్‌లు కూడా ఇంటి ప్లాన్ ను ధ్రువీకరించి అప్ లోడ్ చేసే అవకాశం కల్పించింది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా: బహుళ అంతస్తులు కాని నివాస భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పిస్తూ మార్గదర్శకాలు ఇచ్చింది. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో నేరుగా దరఖాస్తుదారు లైసెన్సుడు టెక్నికల్ పర్సన్ జారీ చేసిన ప్లాన్ ను అప్‌లోడ్ చేసేలా నిబంధనల్ని సరళతరం చేసింది. ఈ మేరకు ఏపీ మున్సిపల్, టౌన్ ప్లానింగ్ చట్టాల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు గానూ భవన నిర్మాణ అనుమతులను సరళతరం చేస్తూ ఆదేశాలిచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన నిర్మాణ అనుమతుల కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. అనుమతులున్న లే అవుట్స్ లో నిర్మించే భవనాలకు మాత్రమే ఈ వెసులుబాటు కల్పించాలని నిర్ణయించారు. 2008, 2020 ఎల్ఆర్ఎస్‌లో అనుమతులు పొందిన లేఅవుట్లలో నిర్మించే భవనాలకు వెసులుబాటు కల్పించారు. ప్లింత్ లెవల్ ఇన్‌స్పెక్షన్ నివేదికను ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంకు సమర్పించాలని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోన్ లో నిర్మించే భవనాలకు ఈ స్వయం ధ్రువీకరణ వెసులుబాటు లేదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్లో నిర్మించే భవనాలకు ఈ వెసులుబాటు లేదని వెల్లడించారు. ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.

# కేంద్ర సహకారంతో రాష్ట్రానికి భారీగా నిధులు: మంత్రి లోకేష్

### ఢిల్లీలో బీజీ,బీజీగా లోకేష్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్, స్టీల్ ప్లాంట్‌లకు నిధులు తెచ్చుకోగలిగామని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. సమిష్టి కృషితోనే ఇదంతా సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. మనమంతా కలిసికట్టుగా ఉండడం వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగామన్నారు. మంగళవారం ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేష్.. టీడీపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలతోపాటు బీజేపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని వారికి సూచించారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అభినందించారు. అతి తక్కువ కాలంలో విశాఖ స్టీల్‌తో సహా అనేక సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారితో నారా లోకేష్ పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనకు వచ్చిన నారా లోకేష్‌తో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలతోపాటు బీజేపీ నేతలు కలిసి మాట్లాడారు. ఈ మేరకు నారా లోకేష్ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇక లోకేష్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలుసున్నారు. రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

# 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

>> తీసుకోనుంది. తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా మండలిలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 05-02-2025, బుధవారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**మాఘమాసం, ఉత్తరాయణం,**
**శిశిర ఋతువు, శుక్లపక్షం,**
అష్టమి రా.12.36
భరణి రా.8.32
వర్జ్యం : ఉ.6.39-8.32
దు.మ.12.07-12.53
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆధ్యాత్మిక చింతన. ప్రముఖుల నుండి శుభవార్తలు వింటారు. వస్తులాభం. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**వృషభం :** బంధువుల నుండి ధనలాభం పొందుతారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**మిథునం:** పాత మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. వస్తు కొనుగోలు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కర్కాటకం:** దూరప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటర్వ్యూలు అందుతాయి. పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు.

**సింహం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వస్త్రా కొనుగోలు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కలవరపాటు కలిగిస్తుంది. సోదరుల కలయిక.

**తుల :** చోరభయం. కుటుంబసభ్యులు ఎదురై చికాకులు పెడతాయి. వాహనసౌఖ్యం. జీవిత భాగస్వామి నుండి సాయం అందుతుంది.

**వృశ్చికం:** ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. ధనవ్యయం. ఆరోగ్యసమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వస్తుసేకరణ.

**మకరం:** కొత్త పథకాలకు రూపకల్పన చేస్తారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. సేవకార్యక్రమాలలో పాల్గొంటారు.

**కుంభం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు పెడుతాయి. ఖర్చులు పెరుగుతాయి. బంధువుల కలయిక.

**మీనం :** ఉద్యోగ బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మరణాల సంఖ్యను ఎందుకు దాస్తున్నారు?

### లోక్‌సభలో అఖిలేష్ యాదవ్ ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లోజ రుగుతున్న మహాకుంభ్‌మేళాలో తొక్కిసలాటఘటనపై పార్లమెంట్‌లో దుమారం చెలరేగుతోంది. ఈ దుర్ఘటనలో వాస్తవ మరణాల సంఖ్యను యూపి ప్రభుత్వం దాచిపెడుతున్నందటూ ఎంపి అఖిలేష్‌యాదవ్ బిజెపి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. కుంభ్‌మేళా సందర్భంగా యోగి ప్రభుత్వంచేసిన ఏర్పాట్లపైనా ఆయన మండిపడ్డారు. తొక్కిసలాటలో ఎంతమంది చనిపోయారు. అసలైన లెక్కలు బయటపెట్టండి అంటూ నిలదీసారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేందుకు పార్లమెంటు మంగళవారం కూడా ప్రత్యేకసమావేశం అయింది. ఈ క్రమంలో కుంభ్‌మేళా ఘటనపై అఖిలేష్ స్పందించారు. ఈ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో తొక్కిసలాట జరగడం బాధాకరమని, యుపి ప్రభుత్వం 30 మంది చనిపోయారని 60 మందికి గాయాలయ్యాయని చెపుతోందని కానీ విపక్షాలు ఆసంఖ్య ఇంకా ఎక్కువే ఉన్నాయని అంటున్నాయన్నారు. బడ్జెట్ విషయంలో సరైన లెక్కలుచెప్పే ప్రభుత్వం కుంభమేళా మరణాలసంఖ్యను ఎందుకు దాస్తున్నదని ప్రశ్నించారు. ఈ దుర్ఘటనకు బాధ్యత ఎవరిదని ఇప్పటిదాకా ఎంతమందిపై చర్యలు తీసుకున్నారని అఖిలేష్ ప్రశ్నించారు. ఈఘటనపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, కుంభమేళా ఏర్పాట్లపై చర్చించాలని, మరణాలు, గాయపడినవారు, వారికి అందుతున్న చికిత్స, అక్కడి వైద్యసిబ్బంది, రవాణా సదుపాయాలు వైద్యం ఇలా అన్నింటిపైనా చర్చజరగాలని ఆయన డిమాండ్‌చేసారు. ప్రధాని రాష్ట్రపతి సంతాపం చెప్పేంతవరకూ యోగి సర్కారు సంతాపం కూడా ప్రకటించలేదని అఖిలేష్ తీవ్రస్వరంతోప్రశ్నించారు. పెటుట్బడుల విషయంలో డబుల్ ఇంజిన్‌ప్రభుత్వాల ఇంజిన్లుమాత్రమేకాదని బోగీలు కూడా ఢీకొట్టుకున్నాయని ఎద్దేవాచేసారు.

# త్రివేణి సంగమంలో భూటాన్‌రాజు పుణ్యస్నానం

**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌మేళాలో భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ పవిత్రస్నానం ఆచరించారు. మంగళవారం ఉదయం ఆయన యుపి ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌తో కలిసి ప్రయాగరాజ్‌లోని త్రివేణి సంగమంలో పవిత్రస్నానంచేసారు. ఆ తర్వాత గంగా హారతిలో పాల్గొన్నారు. కుంభ్‌మేళాలో పాల్గొనేందుకు ముందురోజే వాంగ్‌చుక్ లక్నోకు చేరుకున్నారు. ఆయనకు సీఎం యోగి ఆదిత్యనాథ్ సాదర స్వాగతం పలికారు. ఇండియాభూటాన్‌మధ్య ఆధ్యాత్మిక సాంస్కృతిక సంబందాలను బలోపేతంచేస్తూ భూటాన్‌రాజు మహాకుంభ్‌కు హాజరుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇరుదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు భక్తులు గంగా హారతి, పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# అక్రమవలసదారుల రవాణాకు భారీ వ్యయం

### ఒక్కో వ్యక్తికి 4675 డాలర్లు ఖర్చుచేస్తున్న అమెరికా

వాషింగ్టన్, ఫిబ్రవరి 4: అక్రమ వలసదారులపై గుర్రుగా ఉన్న దేశాధ్యక్షుడు డొనాల్డ్‌జాన్‌ట్రంప్ దేశ చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ చేపట్టారు. అక్రమంగా వలసవెళ్లిన విదేశీయులను వెనక్కి పంపిస్తున్నారు. ఇందుకోసం భారీ మొత్తం ఖర్చుచేసేందుకు సైతం వెనకాడటంలేదు. పౌరవిమానాల్లోనే కాకుండాప్రత్యేక సైనిక విమానాల్లో సంబంధిత దేశాలకు తరలిస్తున్నారు. గ్వాటెమాలా, పెరూ, హోండూరాస్ తదితర దేశాలకు అమెరికా వందలమంది అక్రమ వలసదారులను తరలించింది. గ్వాటెమాలాకు వెళ్లాలంటే ఒక్కో వ్యక్తికి 4675 డాలర్లు ఖర్చుచేసింది. సాధారణ టికెట్ 853 డాలర్లతోపోలిస్తే ఐదు రెట్లు ఎక్కువ. యుఎస్ ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నడిపించే ఛార్టర్‌ఫ్లైట్ టికెట్‌దరకంటే ఎక్కువ కావడం విశేషం. సి17 సైనిక విమానంలో మరింత అధికం అవుతోంది. ఈ ఆపరేషన్‌కు అమెరికా రక్షణశాఖ రెండు సి17 రెండు సి130 ఈ మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌లను వినియోగిస్తోంది. సి17 విమానానికి నిర్వహణ ఖర్చు గంటకు 21వేల డాలర్లుగా అంచనా. సీ130 ఈ ఎయిర్‌క్రాఫ్ట్‌కు 68 వేలనుంచి 71 వేల డాలర్లుగా ఖర్చు అవుతోంది. దీనితో సి17 విమానం 12 గంటలప్రయాణానికి 2.52 లక్షల డాలర్లు అవుతుంటే సి130 విమానం అయితే 8.16 లక్షలడాలర్లనుంచి 8.52 లక్షల డాలర్లు వ్యయం అవుతున్నట్లు తేలింది. ఐసిఇ డైరెక్టర్ జాన్సన్ వెల్లడించిన గణాంకాలుచూస్తే డిపోర్టేషన్ విమానాల ఖర్చు గంటకు 17 వేల డాలర్లవుతున్నదన్నారు. 135 మంది సామర్థ్యం ఉన్న ఈవిమానంలో ఒక్కొక్కరిని పంపించేందుకు గంటకు 630 డాలర్లు ఖర్చవుతోందని చెప్పారు. ట్రంప్ బహిష్కరణ అపరేషన్‌చేపట్టాక మొత్తం ఖర్చుపై లెక్కలు వేయలేదన్నారు. ఖర్చుతో నిమిత్తంలేకుండా ప్రాధాన్యతా క్రమంలో అక్రమ వలసదారులను వేగంగా తరలించే లక్ష్యంతోనే అధికారులు పనిచేస్తున్నారు. భారత్‌కు చెందిన అక్రమ వలసదారులను సి17 విమానంలో తరలించగా వచ్చే 24 గంటల్లో భారత్‌కు వస్తారని అంచనా.

# ప్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఇంటర్ విద్యార్థి ప్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం కృష్ణా జిల్లా కానూరులో జరిగింది. కానూరులోని ఎన్ఆర్ఐ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి గుర్రం.వేణునాథ్ (18) తన హాస్టల్ గదిలో ఫ్యాన్‌కి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయాన్ని గమనించిన సహచర విద్యార్థులు సమాచారాన్ని హాస్టల్ నిర్వహణాధికారికి తెలిపారు. వెంటనే ఆయన విషయాన్ని పోలీసులకు తెలియజేసారు. వేణునాథ్ స్వస్థలం తోట్లవల్లూరు మండలం గురువిందపల్లిగా తెలుసుకున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. వేణునాథ్ మానసిక వత్తిడికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

# రైతువేషంలో వెళ్లి అవినీతి కనిపెట్టిన భద్రక్ కలెక్టర్

**భద్రక్(ఒడిశా),ఫిబ్రవరి 4:** అవినీతిపై వస్తున్న ఫిర్యాదులపై విచారణ చేసేందుకు భద్రక్ జిల్లా కలెక్టర్ తానే స్వయంగా రంగంలోకి దిగారు. జిల్లా కలెక్టర్ దిలీప్ రౌత్రాయ్ అవినీతి ఆరోపణలు ఎక్కువ వస్తున్న ఒక ప్రాథమికవ్యవసాయ సహకారసొసైటీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని తనిఖీలుచేసారు. అయితే తాను కలెక్టర్‌గా కాకుండా షార్ట్స్‌వేసుకని టీషర్టు వేసి భుజాలపై ఒక తుండు వేసుకని తలకు టోపీ, ముఖానికి మాస్క్ ధరించి కట్షాహి సేవా సమయబాయా సమితి మండికి వెళ్లారు. ధామ్‌నగర్ బ్లాక్‌లో ఉన్న ఈ కేంద్రాన్ని సందర్శించి అక్కడిపరిస్థితులు నిశితంగా పరిశీలనచేసారు. మిల్లర్లు, సహకార సొసైటీలు క్వింటాలుకు అదనంగా ఎనిమిదినుంచి పది కిలోల ధాన్యం డిమాండ్‌చేస్తున్నట్లు గుర్తించారు. దీనితో సహేతుక నాణ్యత సగటు ప్రమాణాలను అతిక్రమిస్తున్నట్లు గుర్తించారు. మండినుంచి తిరిగి వచ్చిన వెంటనే కలెక్టర్ రౌత్రాయ్ సహకార సొసైటీల అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ను పిలిపించుకని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ సొసైటీ కార్యదర్శికి షోకాజ్‌నోటీస్ జారీచేసారు.

05-02Pg3exHMNWJQEVRSP1111G.qxd:05-02Pg3exHMNWJQEVRSP.qxd 01/01/01 11:10 AM Page 1



# హంద్రీనీవా కాలువ వెడల్పు చెయ్యాల్సిందే!

**అనంతపురం ఫిబ్రవరి 04 ప్రభాతవార్త బ్యూరో** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రాయలసీమ ప్రజల మద్దతు కూడగట్టడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తెరమీదకు తెచ్చి హంద్రీనీవా కాలువను పదివేల క్యూసెక్కుల సామర్థ్యము చేపట్టి చివరి ఆయకట్టుకు నీళ్లు అందిస్తామని నమ్మబలికిన పెద్దలు అధికారం రాగానే మాట మార్చడం భావ్యం కాదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని హంద్రీనీవా సుజల స్రవంతి జిల్లా కార్యాలయం ముందు సిపిఐ ఆద్వర్యంలో అఖిలపక్ష రాజకీయ పార్టీలను, రైతు సంఘాల నాయకులను కలుపుకొని ధర్నా చేపట్టిన కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ కర్నూలు జిల్లా మల్యాల నుండి చిత్తూరు జిల్లా కుప్పం వరకు కృష్ణా జలాలను మళ్లించడానికి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వాలు రైతుల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవా కాలువ సామర్థం పెంచి చివరి ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇప్పుడు మాట మారుస్తున్నారన్నారుని ఆరోపించారు. పదివేల క్యూసెక్కుల సామర్థంతో కాలువ వెడల్పు చేసి 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడంతో పాటు 30లక్షల మందికి త్రాగు నీరు అందించాలనేది ప్రధాన డిమాండు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలని 50 సంవత్సరాలుగా పోరాటం జరుగుతుంది గుర్తు చేశారు. ప్రభుత్వం రైతులకు అనుగుణంగా క్రిష్ణా జనులను తోడి అందించాల్సింది పోయి కాంక్రీటు లైనింగ్ చేపట్టి రైతులను నష్టాలకు గురి చేస్తే ఉద్యమిస్తామన్నారు. మొదటి పేజ్ కింద 14 టీఎంసీల నీటి వాడుకోవాల్సి ఉండగా కాలువ సామర్థం లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రెండోదశ కింద లైనింగ్ పనులు చేపట్టి కుప్పం వరకు నీళ్లు తీసుకెళ్లడానికి చంద్రబాబు చేసిన కుయుక్తులను బయటపెట్టారు. గోదావరి నీళ్లు బనకచర్ల వరకు కాలువ తవ్వి నీళ్లు ఇస్తామంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా కాలువ విషయంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నాడని ప్రశ్నించారు. రాయలసీమలోని చిత్తూరు, కర్నూలు, అనంతపురం జిల్లా రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందించే ప్రాజెక్టులపై శీతకన్ను ఎందుకన్నారు. మదనపల్లిలో ఇప్పటికే రైతులు ఆందోళన మొదలుపెడితే అనంతపురం కర్నూలు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. 30 సంవత్సరాలుగా కృష్ణా జలాలు రాయలసీమకు మళ్లింపు నినాదం కొనసాగుతూనే ఉందని 1995లో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన విషయం గుర్తు చేశారు. ముఖ్యమంత్రులు మారిన రాయలసీమ రైతాంగ సమస్యలు మాత్రం అక్కడే ఉన్నాయన్నారు. మూతి ముందా తోక ముందా అనే చందంగా చంద్రబాబు వ్యవహారం ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రెండో దశ లైనింగ్ పనులు వెంటనే ఆపివేయాలని కాలువ సామర్థం పెంచి చెరువులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కాలువ సామర్థం నానాటికి తీశికట్టు చందంగా మారిందని అన్నారు. అనంతపురం జిల్లాలో శ్రీకృష్ణదేవరాయల కాలంనాటి చెరువులుఉన్నాయన్నారు.

# సిఎం చంద్రబాబు పాలన సుభిక్షంగా సాగుతుంది

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత లేరని ప్రముఖ అవధాని,సరస్వతీ ఉపాసకులు పద్మశ్రీ అవార్డు ప్రకటించబడిన మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో



చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు. ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ. చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని...ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని...ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు. ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. పద్మశ్రీ వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు...ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందన్నారు..ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు ఊహించారని అన్నారు. ఐటీ కంపెనీలతో రూపురేఖలు మారిపోతాయన్నారు.

# రథసప్తమివేళ శ్రీవారిసేవలో న్యాయమూర్తులు

**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఆద్యంతం సూర్యజయంతివేళ తనదైన సంతోషంగా ఊరేగిన మలయప్పస్వామి ఉత్సవమూర్తులను సామాన్యభక్తులేగాక న్యాయ మూర్తు లు కూడా దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విఆర్‌కె కృపాసాగర్, చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెఆర్ శ్రీరామ్, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి వేణుగోపాల్ కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబసమేతంగా ఆలయంవద్దకు విచ్చేసిన వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లుచేశారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కుకున్న న్యాయమూర్తులు ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వం స్వామివారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు. రథసప్తమిన స్వామివారిని దర్శించుకోవడం ఆనందం వ్యక్తం చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **మెస్సర్స్ ఓం సాయి రామ్ ఎంటర్‌ప్రైజెస్**, ప్రొప్రయిటర్: శ్రీ ఎస్. చంద్ర శేఖర బాబు, ప్లాట్ నెం. 557, తాలుకా: శ్రీ వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్లు, యూనిట్-1, ఏటుకూరు రోడ్, గుంటూరు-522003.
2. **నాగభైరు శివ నాగమ్మ @ శివ నాగేంద్రం**, భర్త: పాపా రావు, 8/6 నాగభైరువారిపాలెం, పెదనందిపాడు, గుంటూరు-522616.
3. **నాగభైరు చంద్ర శేఖర బాబు**, తండ్రి: పాపా రావు, డి.నెం. 4-15-39/10/1బి, 6/12, అమరావతి రోడ్డు, భారత్ పేట, గుంటూరు-522007.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ **మెస్సర్స్ ఓం సాయి రామ్ ఎంటర్‌ప్రైజెస్**, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 2,26,19,024.83 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఆరు లక్షల పంతొమ్మిది వేల ఇరవై నాలుగు రూపాయలు మరియు ఎనభై మూడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 23.11.2022 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 07.02.2023**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన **తేది 30.01.2025 నాటికి** బకాయి **రూ.2,30,89,747.67 (అక్షరాల రెండు కోట్ల ముప్పై లక్షల ఎనభై తొమ్మిది వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

గుంటూరు, అంకిరెడ్డి పాలెం, శ్రీ ధనలక్ష్మి కోల్డ్ స్టోరేజీ దగ్గర, డి.నెం: 252/ఎ నందు సేల్‌డీడ్ 10180/2006 తేది. 5.12.2006 ప్రకారం శ్రీ నాగభైరు చంద్రశేఖర్ బాబు పేరుగనల 413 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. **హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **మెస్సర్స్ అఖిల కాటన్ ట్రేడర్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న యాజమాన్య సంస్థ, శ్రీ జంపని సత్యనారాయణ డోర్ నెం. 6-6-37, సాయిలోక్ కాంప్లెక్స్, IV ఫ్లోర్, 6/1, అరండల్ పేట, గుంటూరు జిల్లా-522002.
2. **శ్రీ జంపని సత్యనారాయణ**, తండ్రి: జె. తాతయ్య, డోర్ నెం. 15-13-230, ఎ/2, 2వ లైన్, ఆర్‌టిసి కాలనీ, గుంటూరు జిల్లా, పిన్ కోడ్ - 522001.
3. **శ్రీ జంపని కృష్ణ బాబు**, తండ్రి: జె. తాతయ్య, ఫ్లాట్ నెం. 501, బృందావన్ రెసిడెన్సీ, 8వ లైన్, చంద్రమౌళి నగర్, గుంటూరు జిల్లా, పిన్ కోడ్ - 522007.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ **మెస్సర్స్ అఖిల కాటన్ ట్రేడర్స్** తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.3,19,41,996.15 (అక్షరాల మూడు కోట్ల పంతొమ్మిది లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై ఆరు రూపాయలు మరియు పదిహేను పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 09.02.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 14-11-2018**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన **తేది 30.01.2025 నాటికి** బకాయి **రూ. 7,94,31,840.26 (అక్షరాల ఏడు కోట్ల తొంభై నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మరియు ఇరవై ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం మరియు గ్రామపంచాయతీ, సేల్ డీడ్ నెం. 2818/1988 కలిగిన ఎ. 0.73 సెంట్లు మరియు సేల్ డీడ్ నెం. 2766/1988 కలిగిన ఎ. 0.87 సెంట్లు కలిపి మొత్తం **ఎ. 1.60 సెంట్లు ఖాళీ స్థలం** శ్రీ జంపని సత్యనారాయణ, తండ్రి: శ్రీ తాతయ్య పేరున గలదు. హద్దులు డీడ్ ప్రకారం.

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
(1) **మెస్సర్స్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జనరల్ ట్రేడర్స్** ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు, డి.నెం.416 & 417, షాపు నెం. FF-33, ఫ్యాన్సీ డిస్ట్రిబ్యూటర్స్ ప్లాజా, సంగడిగుంట, ఏటుకూరు రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. (2). **శ్రీ ఆర్ వెంకటేశ్వర్లు, తండ్రి: ఆర్ సుబ్బారావు**, డోర్ నెం. 7-89ఎ, వెంకటేశ్వర స్వామి మందిరం దగ్గర, లాలపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522017. (3). **శ్రీమతి. ఆర్ అనురాధ, భర్త: ఆర్ వెంకటేశ్వర్లు**, డోర్ నెం. 7-89ఎ, వెంకటేశ్వర స్వామి మందిరం దగ్గర, లాలపురం, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522017.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

**ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర జనరల్ ట్రేడర్స్, తనఖాదారు మరియు హామీదారులు** (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 63,92,693.96 (అక్షరాల అరవై మూడు లక్షల తొంభై రెండు వేల ఆరు వందల తొంభై మూడు రూపాయలు మరియు తొంభై ఆరు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 12.10.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 07-06-2019**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **30.01.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.1,27,64,214.48/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఏడు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డివిజన్, లాల్‌పురం గ్రామపంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం. 333, డాక్యుమెంట్ నెం. 10827/2011 ప్రకారం శ్రీ రావూరి వెంకటేశ్వర్లు, తండ్రి: లేటు ఆర్ సుబ్బారావు గారి పేరుసగల **145 చ॥గ॥లు స్థలంతో అందలి జి+1 అంతస్తులు కలిగిన ఆర్‌సిసి బిల్డింగ్ యావత్తు.** హద్దులు డీడ్ ప్రకారం.

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
(1) **మెస్సర్స్ రాకేష్ ట్రేడర్స్**, ప్రొప్రయిటర్: జి. తిరుపతి రావు, డి.నెం. 8-10-5/1, 1వ లేను, నెహ్రూ నగర్, గుంటూరు. (2). **శ్రీ గుజ్జర్లపూడి తిరుపతి రావు, తండ్రి: మాధవ రావు**, ఫ్లాట్ నెం.జి-2, ఫ్రెండ్స్ ఎన్‌క్లేవ్, మల్లికార్జునపురం సొసైటి, అమరావతి గుడి దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522007.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

**ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ రాకేష్ ట్రేడర్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు)** వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 1,70,50,633.37 (అక్షరాల ఒక కోటి డెబ్బై లక్షల యాభై వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయలు మరియు ముప్పై ఏడు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 02.11.2017 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 03.02.2018**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **30.01.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.3,85,64,663.06/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై ఐదు లక్షల అరవై నాలుగు వేల ఆరు వందల అరవై మూడు రూపాయలు మరియు ఆరు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం-1:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం శివారు, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం. 41,34, డి.నెం. 1206/బి2, సేల్ డీడ్ నెం. 10429/2015 ప్రకారం శ్రీ గుజ్జర్లపూడి తిరుపతి రావు గారి పేరుసగల **322 చ॥గ॥లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం-2:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం శివారు, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం. 7, డి.నెం. 1206/బి2, సేల్ డీడ్ నెం. 10502/2015 ప్రకారం శ్రీ గుజ్జర్లపూడి తిరుపతి రావు గారి పేరుసగల **226 చ॥గ॥లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
(1) **మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్**, ప్రొప్రయిటర్: యాతం రాఘవేంద్ర రెడ్డి, డి.నెం. 8 /215/ 9 /2, అనంతవరప్పాడు రోడ్డు, ఏటుకూరు బైపాస్ రోడ్డు దగ్గర, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003. (2). **శ్రీ యాతం రాఘవేంద్ర రెడ్డి, తండ్రి: వెంకట రెడ్డి**, డి.నెం.3-63, మేడికొండూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (3). **యాతం తిరుమల శ్రీనివాస రెడ్డి, తండ్రి: వెంకట రెడ్డి**, డి.నెం.3-63, మేడికొండూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. (4). **శ్రీమతి. యాతం నాగమ్మ, భర్త: వెంకట రెడ్డి**, డి.నెం.3-63, మేడికొండూరు గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

**ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ రాఘవేంద్ర కాటన్ ట్రేడర్స్, తనఖాదారు మరియు హామీదారులు** (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 1,04,31,343.90 (అక్షరాల ఒక కోటి నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల నలభై మూడు రూపాయలు మరియు తొంభై పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 20.04.2017 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 01-04-2017**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **30.01.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.3,84,07,285.06/- (అక్షరాల మూడు కోట్ల ఎనభై నాలుగు లక్షల ఏడు వేల రెండు వందల ఎనభై ఐదు రూపాయలు మరియు ఆరు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, మార్టూరు సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ & మండలం, జొన్నతాళి గ్రామ పంచాయితీ మరియు గ్రామం, సర్వే నెం. 144/3, 8/2బి, 8/1బి, 8/3, 8/4, 144/6 మరియు దర్శి గ్రామ పంచాయితీ, సర్వే నెం. 280/3సి, ఫ్లాట్ నెం.104, సమీప డోర్ నెం. 4-77, సేల్‌డీడ్ నెం. 2306/2013, తేది 01-11-2013 ప్రకారం శ్రీ యాతం తిరుమల శ్రీనివాసరెడ్డి పేరుసగల **263.33 చ॥గ॥ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **మెస్సర్ పారామౌంట్ ఫుట్ వేర్**, 4-4-27/5, కొమ్మినేని కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్, రమణపేట, Vవ లైన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522007.
2. **శ్రీ యలమంచిలి సాంబశివరావు**, టి2, ఫ్రెండ్స్ ఎన్‌క్లేవ్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల పంచాయితీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522003.
3. **శ్రీమతి వై. సుధా రాణి**, భర్త: శ్రీ యలమంచిలి, సాంబశివ రావు, టి2, ఫ్రెండ్స్ ఎన్‌క్లేవ్, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల పంచాయితీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్-522003.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ **మెస్సర్ పారామౌంట్ ఫుట్ వేర్**, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.1,90,02,810.57 (అక్షరాల కోటి తొంభై లక్షల రెండు వేల ఎనిమిది వందల పది రూపాయలు మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 16.08.2018 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 06.12.2018**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన **తేది 30.01.2025 నాటికి** బకాయి **రూ.4,91,85,679.44 (అక్షరాల నాలుగు కోట్లు తొంభై ఒక్క లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు నలభై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, హామ్లెట్, సేల్ డీడ్ నెం. 10430/2015 ప్రకారం వై సాంబశివరావు గారి పేరుసగల ప్లాటు నెంలు: 27,19 నందు **393 చ॥గ॥లు** మరియు ప్లాట్ నెం.15 నందు **220 చ॥గ॥లు రెసిడెన్షియల్ ఖాళీ స్థలం హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం.2:** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, అంకిరెడ్డిపాలెం, అంకిరెడ్డిపాలెం హామ్లెట్, వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ, అంకిరెడ్డిపాలెం గ్రామం, ప్లాట్ నెం.9, డి.నెం.1206/బి2, డాక్యుమెంట్ నెం. 32/2016 ప్రకారం వై సాంబశివరావు పేరుసగల **183 చ॥గ॥ల రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

# శ్రీమన్నారాయణుడుగా సూర్యప్రభపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాససప్తమితిధిన సూర్యజయంతి పురస్కరించుకుని మంగళవారం ఉదయం సప్తగిరీశుడు సూర్యప్రభవాహనంపై శ్రీమన్నారాయణుడిగా భక్తులను కటాక్షించాడు. ఏడాదిలో తొమ్మిది రోజులు బ్రహ్మోత్సవాలు జరిగితే సూర్యజయంతిన ఒకేరోజు ఏడు వాహనాలపై శ్రీనివాసుడు దర్శన మివ్వడం ప్రత్యేకత. మంగళవారం ఉదయం 5.30గంటలకు మలయప్ప స్వామిని ఆనంద నిలయంలో కొలువు దీరిన శ్రీమన్నారాయణుడిగా అలంక రించిన అర్చకులు వాహనమండపం వద్ద సూర్యప్రభవాహనంపై కొలువుదీర్చారు. అర్చ కులు కర్పూర హారతులిచ్చి అనంతరం వాహనం కదిలింది. సూర్యనారాయణుడు సూర్యప్రభామధ్యస్తుడై దివ్యకిరణకాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులను ఆరోగ్యవంతుల్నిచేస్తూ దర్శనమిచ్చాడు. ముందురోజురాత్రి నుండి దేవుని దర్శనం కోసం నిరీక్షించిన భక్తులకు ఒక్కసారిగా దర్శనం కలగడంతో గోవింద నామస్మరణలతో మాఢవీధులు మారు మోగాయి. సప్తఅశ్వవాహనంతో రూపొం దించిన సూర్యప్రభవాహనంపై శ్రీమలయప్ప స్వామి కన్నులవిందుగా భక్తులకు అభయ మిచ్చాడు. మాఢవీధుల్లో స్వామివారికి భక్తులు కర్పూరహారతులిచ్చి గోవిందా... వేంకటరమణ గోవిందా అంటూ నామ స్మరణలతో తన్మయత్వం పొందారు.సూర్యుడు సకలరోగ నివారకుడు. ఆరోగ్యకారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత, ఔషధీపతిఅయిన చంద్రుడుకూడా సూర్యతేజంవల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ వాహనంలో స్వామివారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ.సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారయణుడే. తొలివాహనసేవలో పెద్దజీయర్‌స్వామి ,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు. టిటిడి ఇఒ శ్యామల రావు దంపతులు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం. ఆలయ పేష్కార్ రామకృష్ణ, బోర్డు సభ్యులు జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి, సదాశివరావు, నరేశ్, తిరు పతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ మణికంఠచందోలు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **మెస్సర్స్ లిఖిత్ సాయి కృష్ణ ఏజెన్సీస్**, ప్రొప్రయిటర్: శ్రీ ఎం సంజీవ రెడ్డి, డి.నెం. 18, ఇందిరా ఆటో నగర్, గుంటూరు మండలం, గుంటూరు-522001.
2. **శ్రీ మండల సంజీవ రెడ్డి**, తండ్రి: మోహన రెడ్డి, హెచ్.నెం. 4-305, నూతక్కి గ్రామం, గుంటూరు-522303.
3. **శ్రీమతి మండల సునీత**, భర్త: సంజీవ రెడ్డి, హెచ్.నెం. 4-305, నూతక్కి గ్రామం, గుంటూరు-522303.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ **మెస్సర్స్ లిఖిత్ సాయి కృష్ణ ఏజెన్సీస్** తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 2,22,45,033 (అక్షరాల రెండు కోట్ల ఇరవై రెండు లక్షల నలభై ఐదు వేల ముప్పై మూడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 28.04.2021 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 31.07.2021**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **సాక్షి (తెలుగు) & ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు)** వార్తాపత్రికలలో తేది.06.08.2021న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన **తేది 30.01.2025 నాటికి** బకాయి **రూ.4,49,60,507.11 (అక్షరాల నాలుగు కోట్ల నలభై తొమ్మిది లక్షల అరవై వేల ఐదు వందల ఏడు రూపాయలు మరియు పదకొండు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1:** గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-డిస్ట్రిక్ట్, నూతక్కి గ్రామం & గ్రామపంచాయితీ, 4వ బ్లాక్, డి నెం. 446/1, డాక్యుమెంట్ నెం. 1664/2011 తేది 05.03.2011 ప్రకారం 434 చ॥గ॥లు మరియు డాక్యుమెంట్ నెం.1690/2011 తేది 07.03.2011 ప్రకారం 441.25 చ॥గ॥లు కలిపి మొత్తం **875.25 చ॥గ॥ల (ఐటెం 1: 434 చ॥గ॥ + ఐటెం 2: 441.25 చ॥గ॥)** విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ ఎసిసి షీట్ రూఫ్ బిల్డింగ్ మండల సంజీవ రెడ్డి, తండ్రి: మోహన రెడ్డి పేరున గలదు. **హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం.2:** గుంటూరు జిల్లా, కొల్లిపార తాలుకా, మున్నంగి గ్రామం, ప్రైమ్ రెసిడెన్షియల్ లొకాలిటీ, డి నెం.365/2, 365/3, 366, డోర్ నెం.1-105, డాక్యుమెంట్ నెం.1238/2011 తేది 27.10.2011 ప్రకారం శ్రీమతి మండల సునీత, భర్త: మండల సంజీవ రెడ్డి పేరున గల **2045 చ॥గ॥ల విస్తీర్ణం భూమి (ప్రహరీ గోడతో విస్తీర్ణం 1665 చ॥గ॥), అందులోని గ్రౌండ్ & ఎసిసి షీట్ రూఫ్ బిల్డింగ్** అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో. **హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) | సిండికేట్ Syndicate
**ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.**

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద**
**REDEMPTION NOTICE**

టు:
1. **మెస్సర్స్ లక్ష్మీ నారాయణి కాటన్ మిల్స్**, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ జి సుధారాణి, డోర్ నెం. 4-5-19, 1వ అంతస్తు, 1/2 విద్యా నగర్, గుంటూరు, ఎ.పి., పిన్ కోడ్ - 522007.
2. **శ్రీ జి. పూర్ణచంద్రరావు**, తండ్రి: జి.వి. గాలేశ్వరరావు, డోర్ నెం. 4-5-29/38/4బి, 3/7, విద్యా నగర్, గుంటూరు, ఎ.పి., పిన్ కోడ్ - 522007.
3. **శ్రీమతి జి సుధారాణి**, భర్త: జి. పూర్ణచంద్రరావు, డోర్ నెం. 4-5-29/38/4బి, 3/7, విద్యా నగర్, గుంటూరు, ఎ.పి., పిన్ కోడ్ - 522007.
4. **శ్రీ ఎం. పాముల రెడ్డి**, తండ్రి: ఎం. వెంకట సుబ్బారెడ్డి, ఫ్లాట్ నెం. 3ఎ, లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర, 3వ అంతస్తు, సప్తగిరి స్టైల్ అపార్ట్‌మెంట్స్, 1వ లైన్, విద్యా నగర్, గుంటూరు, ఎ.పి.-522007.

డియర్ సర్/మేడమ్,

**విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).**

**కెనరా బ్యాంక్, ఎఆర్‌ఎమ్ బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ **మెస్సర్స్ లక్ష్మీ నారాయణి కాటన్ మిల్స్** తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 2,41,75,417.75 (అక్షరాల రెండు కోట్ల నలభై ఒక్క లక్షల డెబ్బై ఐదు వేల నాలుగు వందల పదిహేడు రూపాయలు మరియు డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 26.11.2017 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 19.02.2018**న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన **తేది 30.01.2025 నాటికి** బకాయి **రూ.4,58,10,813.18 (అక్షరాల నాలుగు కోట్ల యాభై ఎనిమిది లక్షల పది వేల ఎనిమిది వందల పదమూడు రూపాయలు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం-1:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం & పంచాయితీ, సుప్రియ ఎన్‌క్లేవ్, డి.నెంలు. 2/సి1, 2/సి2, 11/ఎ2, 11/ఎ3, 11/ఎ4, 11/బి3 & 11/బి4, డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి పేరుసగల **320 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ఒపెన్ ప్లాట్ నెం.23. హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం-2:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం & పంచాయితీ, సుప్రియ ఎన్‌క్లేవ్, డి.నెంలు. 2/సి1, 2/సి2, 11/ఎ2, 11/ఎ3, 11/ఎ4, 11/బి3 & 11/బి4, డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి పేరుసగల **220 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ఒపెన్ ప్లాట్ నెం. 24. హద్దులు డీడ్ ప్రకారం.**

**ఆస్తి నెం-3:** గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం & పంచాయితీ, సుప్రియ ఎన్‌క్లేవ్, డి.నెంలు. 2/సి1, 2/సి2, 11/ఎ2, 11/ఎ3, 11/ఎ4, 11/బి3 & 11/బి4, డాక్యుమెంట్ నెం. 99/2014 ప్రకారం శ్రీమతి జి. సుధారాణి పేరుసగల **220 చ॥గ॥లు విస్తీర్ణం కలిగిన ఒపెన్ ప్లాట్ నెం. 32. హద్దులు డీడ్ ప్రకారం.**

**తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ** **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

వార్త

పరిపూర్ణమైన మనసుతో కలిసి పని చేయాలన్నదే జీవితం సూచించే అంశం. మనస్సు ఏకాగ్రతతో పని చేసినప్పుడే ఏకైక లక్ష్యం సిద్ధిస్తుంది.

న-విలియం జేమ్స్

# విద్య ఎవరి పరం?


నిధులు, విధుల కోసం కొట్లాడిన తెలంగాణకు ఇప్పుడు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విసి నియామకాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలను వ్యతిరేకించే పరిస్థితి ఎదురైంది. కొత్తమార్గదర్శకాలను బట్టి నిధులు ఇవ్వడంలో మీనమేషాలు లెక్కించే యుజిసి ఉన్నత విద్య నియామకాలపై ఆంక్షలు పెట్టడం సమంజసంగా లేదనే అభిప్రాయాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తంలు వ్యక్తం చేస్తున్నారు. యుజిసి ముసాయిదా ప్రకారం వర్సిటీల స్వతంత్రత దెబ్బతింటుందని విద్యావేత్తలు భావిస్తున్నారు. సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించడం యుజిసికి తగదని చెప్పారు. ఈ మార్గదర్శకాల ముసాయిదాపై కేరళ, తమిళనాడు రాష్ట్రాలు కూడా వ్యతిరేకిస్తున్నాయి. యుజిసి ప్రతిపాదిత ముసాయిదాను అమల్లోకి వస్తే వర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకాల్లో రాష్ట్రాలకు ఫ్లాంటి నియంత్రణ అధికారం ఉండదు. కేంద్రం ఎవరినైనా నియమించవచ్చు. గ్రాడ్యుయేషన్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, నేష నల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన సబ్జెక్టుతో ప్రొఫెసర్ పోస్టులకు అర్హత పొందే అవకాశం ఇస్తే వారి బోధన సరైన స్థాయికి ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. యుజిసి తీరు ఇతర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నందున అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాసేందుకు సమాయత్తమవుతున్నారు. యుజిసి కొత్త విద్యా విధానం 2020 కొత్త మార్గదర్శకాలను అమలు ఆధారంగా ఉన్నత విద్యాసంస్థలకు గ్రేడింగ్‌ని అందజేస్తాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి పూర్తి వ్యతిరేకం కాబట్టి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. విద్యపై రాష్ట్ర ప్రభుత్వమే 85 శాతం వ్యయపరుస్తోంది. అలాంటప్పుడు రాష్ట్ర విశ్వ విద్యాలయాలను కేంద్ర ప్రభుత్వం నియంత్రణలో ఉంచాలనుకోవడం సరైన పద్ధతి కాదు. ఈ మార్గదర్శకాలు రాష్ట్ర విద్యావ్యవస్థకు విరుద్ధంగా ఉన్నాయన్న విషయం ఈపాటికేవన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష గ్రామీణ, ఆంగ్లేతర మాధ్యమ విద్యార్థులకు సీట్లనివ్వ నిరాకరిస్తే అది పెద్ద సంక్షోభానికి దారితీస్తుంది. విద్యార్థుల పాలిట నాలుగు సంవత్సరాల డిగ్రీ ఒక భారం మాత్రమే. బహుళ ప్రవేశ, నిష్క్రమణ వ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తును నష్టం చేయగలవు. ఉపాధ్యాయులకు లెక్కకు మించిన క్రమశిక్షణా చర్యలు వారిలో నైపుణ్యాన్ని తగ్గించగలవు. వైస్ ఛాన్సలర్లుగా బయట నిపుణులను నియామకం చేస్తే వ్యవస్థ వినాశనానికి దారితీస్తుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు విశ్వవిద్యాలయ క్యాంపస్‌లలో ప్రవేశించి వారి ధోరణిలో వారు ప్రసంగించడం, రాజకీయ ప్రస్తావనలు వలనవిద్యా సంస్థలను కలుషితం చేయవచ్చు. ఇలాంటి ప్రతిపాదనలు విశ్వవిద్యాలయాల విద్యా నైపుణ్యాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు బోధనేతర సంఘాలు కొత్త మార్గదర్శకాలతో నష్టపోతాయి. యుజిసి కొత్త మార్గదర్శకాలలో చెప్పుకోదగిన ప్రతికూలతలున్నాయి. ఇంతవరకు నడచిన విద్య విధానాలలో కేవలం అకడమిక్ అర్హతలున్న వారినే వైస్ ఛాన్సలర్‌గా ఎంపిక చేసేవారు. కొత్త ప్రతిపాదనలను బట్టి చూస్తే ఎంతో అత్యంత ప్రధానమైన ఈ పదవికి విద్యావేత్తలు కానక్కర్లేదు. విద్యార్హతలు లేనివారిని కూడా నియమించుకోగల అవకాశంఉంది. యూనివర్సిటీల ఛాన్సలర్‌లుగా గవర్నర్లను నియమించరాదని జస్టిస్ మదన్ మోహన్ పూంచి కమిటీ నిర్దేశించింది. కానీ దానికి భిన్నంగా విసిల నియామక కమిటీ ఛైర్పర్సన్ నియామకానికి గవర్నర్‌కు అధికారమిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాధినేతకు గవర్నర్‌కు సఖ్యత లేక తమిళనాడులో చాలా యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చివరికి వారి వివాదం సుప్రీం కోర్టు వరకు వెళ్లింది. ఇలాంటి పరిస్థితే గతంలో తెలంగాణలో కూడా ఉండేది. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది. కేంద్ర ప్రభుత్వజోక్యం ఎక్కువయ్యే పరిస్థితి ఉంటుంది. ఇక కాంట్రాక్టు టీచర్ల విషయానికొస్తే ఇంతవరకు ఉన్న పది శాతం నియామక నిబంధనకు నీళ్ళొదిలేశారు. ఇలాంటి నిబంధనలతో యుజిసి ముసాయిదాను యూనివర్సిటీ, కాలేజీ టీచర్ల సంఘాల సమాఖ్య పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఎన్నో నిబంధనలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నందున యుజిసి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవడం మేలు. కాలేజీ టీచర్ల నియామకాలు, ప్రమోషన్‌లకు నిర్దేశించిన విధానాలు, విద్యా ప్రమాణాలు నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై ఫిబ్రవరి 5 లోగా అభిప్రాయాలు తెలపాలని కోరుతున్న యుజిసి ప్రతిపాద నలపై ఉన్నత విద్యావేత్తలు పెదవి విరుస్తున్నారు. ఆ నిర్ణయాలు ఏవీ ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేవి కావని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ముసాయి దాను బట్టి ఉన్నత విద్యా నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం నుంచి తప్పించా లన్నదే యుజిసి ఆలోచనగా కనపడు తోంది. అకడమిక్ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా టీచర్లు పనితీరు లెక్కించే విధానం ఉండేది. అలాగే ప్రమోషన్లు కూడా. తాజా నిబంధనల్లో ప్రతిభ ఆధారిత ప్రమోషన్ల విధానం ఆహ్వానించదగినదే! కాగా అందు కోసం రూపొందించిన సంక్లిష్టమైన విషయాలపై విద్యా వేత్తలు, మేధావుల సంఘాలతో చర్చించి నిర్ణయించడం మేలు! ఈ నిబంధనలు కొత్తగా ఉద్యోగాల్లోకి చేరే వారికి సమంజసం కాదని టీచర్ల సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

అభిప్రాయాలు మార్చుకోలేని వ్యక్తి తన తప్పుల్ని సరిదిద్దుకోలేడు. నేటి కంటే రేపు ఎక్కువ వివేకం ప్రదర్శించాలనుకుంటే మనిషిలో మార్పు అవసరం.



ఎడ్వర్డ్

ఇతరుల పట్ల మీకున్న విశ్వాసం, అవిశ్వాసం అన్నవి మీ పట్ల మీకున్న ఆత్మవిశ్వాసం అపనమ్మకం అనే అంశాలకు సంబంధించి ఉంటాయి.



ఖలీల్ జిబ్రాన్

## ప్రజావాక్కు



### ఈసారి కూడా నిరాశే!

కేంద్ర ప్రభుత్వం గత శనివారం పార్లమెంటులో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ప్రైవేటు రంగం పి.యస్.యుసంస్థల్లో దశాబ్దాలుగాపనిచేసి పదవీ విరమణపొందిన ఉద్యోగులకు వర్తించేఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్1995 (ఇ.పి.యస్95) పథకం కింద వచ్చే పెన్షన్ 7500కు పెంచేప్రకటన ఆర్థికశాఖమంత్రి నిర్మలా సీతారామన్‌ప్రకటిస్తారని దేశవ్యాప్తంగా పెన్షన్ దారులు అంతా ఎంతో ఆశతో ఎదురుచూసారు. వేతనజీవులకు మాత్రమే కొంతఊరట కల్పించి పెన్షన్ దారుల విషయంలో ఏ విధమైన ప్రకటన లేకుండా చేతులు దులుపుకుంది. ఈసారి కూడా బడ్జెట్‌లో మినిమమ్ పెన్షన్ పెంపు ప్రకటన రాకపోవటంతో పెన్షన్‌దారులు అంతా చాలా నిరాశ చెందుతున్నారు. ఈ మధ్యకాలంలో కొన్ని రాష్ట్రాల్లో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఏ చదువు, ఉద్యోగం చేయని వారికి నెలకు నాలుగు వేల రూపాయలు వృద్ధాప్య పింఛన్లు ఇస్తున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### చేతివృత్తులకు ఆర్థిక సహాయం

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రధాన పథకాలలో పీఎంవి స్వనిధి కూడాఒకటి. చిరువ్యాపారులకు ఇది కల్పవృక్షం లాగా ఉంటుంది. ఈబడ్జెట్‌లో కూడా దీనికి అధిక నిధులు కేటాయించడం చిన్నవ్యాపారులకుబాసటగా ఉంటున్నది. దేశంలో ఈ పథకంకింద ఇప్పటికే 6.8మిలియన్ల మంది విధి వ్యాపారులు ఈపథకం కింద లబ్ధిపొందుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న ఇన్ ఫార్మల్ రంగం వారు చేతి వృత్తులు చేపట్టే వారికి ఆర్థిక సహాయం చేయ డం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇక అంత మాత్రమే కాదు వీరికి జీవిత బీమా కూడా వర్తింప చేస్తే ఈ పథకం ఒక గేమ్ చేంజర్ అవుతుంది.

- భారత అవినాష్, జనగామ

### భారత రత్నగోల

బ్యాంకుల్లో కానీ పేరున్న మంచిసంస్థల్లోకానీ పెద్ద హోదాలో పనిచేస్తున్న వారు తమ పలుకుబడిని, పరపతిని ఉపయోగించి తమ వారుసులకి ఉద్యోగం ఇప్పించుకోవటమనేది గతంలోబాగా జరుగుతుండేది. అవార్డుల విషయంలోనూ ఇప్పుడు అలానేజరుగుతోంది. దేశానికి ఎంతగొప్ప సేవ చేసినవారికి ఇచ్చే భారతరత్న అవార్డును ఇవ్వాలంటూ కొందరు చాలా ప్రయత్నం చేస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

### పరిష్కారం కాని కేసుల పరిస్థితి ఏమిటి?

తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన న్యాయ విచారణ కమిషన్‌విచారణ వలన ఏమైనా ప్రయోజనం ఆశించవచ్చా? ఇప్పటికే కల్తీ నెయ్యిపై జరిగిన దర్యాప్తు పరిస్థితి తెలియదు. అలాగే గతంలో పింక్‌డైమండ్ పోయిందని, దానిపై పలుఆరోపణలు చోటుచేసుకోవడం, పరువునష్టం దావా న్యాయస్థానం విచారణలో కొనసాగుతోంది? ఇవేకాకుండా టిటిడి నమోదు చేయించిన పలు కేసులు సంవత్సరాల తరబడి పరిష్కారానికి నోచుకోవడం లేదు! మరి ఇలాంటి విచారణలు ఎవరిని మభ్య పెట్టడానికి? తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తులు, విచారణల స్థితి గతులతో ఓ శ్వేత పత్రం విడుదల చేయాలి. అలాగే వాటిని ఎప్పటిలోగా పరిష్కరిస్తారో కూడా ప్రజలకు చెప్పాలి! భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా పాలక మండలి పూర్తి పారదర్శకంగా పని చేస్తేనే విలువ, గౌరవం పెరుగుతుంది!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రభుత్వ బడులను మెరుగుపరచాలి

ఇటీవల జరిగిన సర్వేలో పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ బడుల్లో కన్నాచాలా తక్కువ కనిపించింది. ప్రభుత్వపాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశాలు తక్కువగాఉన్నాయి. కారణాలెన్నో అయినా ప్రభుత్వం ప్రభుత్వ బడులను ఇంకా మెరుగు పరచాలి. ఇచ్చట రాయితీలున్న, బోధన, నాణ్యత, అజమాయిషీ ఇంకా పెరగాలి. బిడ్డల వయస్సు ప్రకారం అందరూ ప్రవేశానికి ప్రభుత్వ యంత్రాంగం, సామాజిక కార్యకర్తలకు పిలుపు నివ్వాలి. ఉత్తమ ప్రభుత్వ పాఠశాల్లో ఫలితాలను చెప్పాలి. మెరుగైన ఫలితాలు ఏ తరగతి గదిలో వారైనా కృషి ప్రధానం. మనం ఎన్నుకున్న ప్రభుత్వ ప్రయత్నాలకు మనసారా కృషి చేయాలి. వీలయితే ఖాళీ సీట్లు ఉన్నాయని పత్రిక ప్రకటన ఇవ్వొచ్చు.

-బొల్లోజు మెఘానాథం విశాఖపట్నం

### పేరు, ఫొటోలతో పనేంటి!

మాజీ ప్రధాన మంత్రి పేరుమీద పేదవారికి ఇండ్లు ఇవ్వకూడదట. బియ్యం, పప్పుదినుసులు చౌకగా లభించే రేషన్ దుకాణాల్లో ప్రస్తుత ప్రధాని ఫొటో ఉండి తీరాల్సిందేనట. లేదంటే మేం ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదని అంటున్నారు. ఇలా అంటున్న వారికి కావలసింది మోడీకి మంచి పేరు రావడం బిజెపికి ప్రచారం లభించడం అంతేకాని ప్రజలకు మంచి జరగటం వీరికి అవసరం లేదు. ఎవరి ఫొటోలు ఉంటే ఏంటటా!

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# క్లీన్ ఎనర్జీ దిశగా భారత్ అడుగులు

*శిలాజఇంధనాల కంటేచాలా సురక్షితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యంగల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతిని కాంక్షించే దేశంగా వసుధైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి.*

**యేచన్ చంద్ర శేఖర్**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థల పారిశ్రామికీకరణ ప్రధానంగా బొగ్గు, సహజ వాయువు, పెట్రోలియం వంటి శిలాజ ఇంధనాల ద్వారా సాధ్యమైంది. ఇటీవలి సంవత్సరాలలో మాత్రమే ప్రపంచ దేశాలు సౌర పవన శక్తి వంటి ప్రత్యామ్నాయ, పునరుత్పాదక వనరులకు తెరలేపాయి. 1950లలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన అణు విద్యుత్ కేంద్రాలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలకు శిలాజ ఇంధనాల కంటే చాలా తక్కువ కాలుష్య కారకాలను వెదజల్లే ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తి అవకాశాన్ని అందించాయి. 1970లలో తలెత్తిన ఇంధన సంక్షోభం ఆకాశాన్నంటిన చమురు ధరల నేపథ్యంలో మరిన్నిదేశాలు అణువిద్యుత్ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా 1970 నుండి 1985 మధ్యకాలంలో చాలా రియాక్టర్లు నిర్మించబడ్డాయి. నేడు, అణుశక్తి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో దాదాపు 10 శాతం తీరుస్తోంది. 32 దేశాలలో ప్రస్తుతం 439 అణువిద్యుత్ కేంద్రాలు పనిచేస్తుండగా దాదాపు 55 కొత్త రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయి. 2020లో, 13దేశాలు తమ మొత్తం విద్యుదుత్పత్తిలో కనీసం 25 శాతం అణుశక్తి ద్వారా సాధించాయి. అణుశక్తి ఉత్పాదనలో ఇప్పటివరకు అమెరికా, చైనా, ఫ్రాన్స్ మార్కెట్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెరికా60శాతంశిలాజ ఇంధనాల ద్వారా 40 శాతం పునరుత్పాదక అణుశక్తిద్వారా విద్యుదుత్పత్తి చేస్తోంది. చమురు దిగుమతులను విచ్ఛిన్నం చేయాలనే అంతిమ లక్ష్యంతో ఫ్రాన్స్1970లలో తన అణు విద్యుత్ పరిశ్రమను విస్తరించనారంభించింది. ఈ చర్యభారీ పరిమాణంలో ఉద్గారాలను తగ్గించడంతో పాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసింది. ప్రస్తుతం ఫ్రాన్స్ 56 ఆపరేటింగ్ రియాక్టర్లతో మొత్తం విద్యుదుత్పత్తిలో 70శాతం అణుశక్తిపై ఆధారపడుతోంది. భారత ప్రభుత్వం కూడా 2030 నాటికి మొత్తం దేశీయ విద్యుదుత్పత్తిలో 50 శాతం అణుశక్తి వంటి కార్బన్‌ఉద్గారాలను విడుదల చేయనివనరుల నుండి ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగడంతో పాటు 2040నాటికి 11,000 మెగావాట్ల కొత్త అణు విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని కూడా జోడించాలని ఆశిస్తోంది. అణుశక్తి తక్కువ గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తిచేస్తుంది కాబట్టి దీనిని స్వచ్ఛమైన శక్తి (క్లీన్ ఎనర్జీ) వనరుగా పరిగణిస్తారు. 2024-25 ఆర్థికసర్వేలో, భారత ప్రభుత్వ ప్రధాన ఆర్థికసలహాదారు భారతదేశం తక్కువ కార్బన్ ఆర్థిక వ్యవస్థకు మారడంలో అణుశక్తి ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించడం, ఇది ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద తక్కువ కార్బన్ విద్యుత్ వనరు కావడంతో 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణుశక్తిని అభివృద్ధిచేయాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ రూ.20,000 కోట్లతో అణుశక్తి మిషన్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఈ మిషన్ 2033 నాటికి కనీసం ఐదు స్వదేశీ చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారిస్తోంది. చిన్న అణు విచ్ఛిత్తి రియాక్టర్లను కర్మాగారాల్లో అభివృద్ధి చేసి, తరువాత ఇతర ప్రదేశాల్లో స్థాపించవచ్చు. ఇవి సాధారణంగా సాంప్రదాయ అణు రియాక్టర్ల కంటే తక్కువ సామర్థ్యం కలిగి ఉంటాయి. ప్రస్తుతం, భారతదేశంలో శిలాజేతర ఇంధన వనరులనుండి చేపడుతున్న మొత్తం శక్తి ఉత్పత్తిలో అణుశక్తి వాటా కేవలం 2.49శాతం మాత్రమే. దేశంలో అణుశక్తి ఉత్పాదన నెమ్మదిగా ఉన్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుతో, వేగం పుంజుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు. భారతదేశంలో అణు విద్యుత్ కేంద్రాలను నిర్వహిస్తున్న న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐఎల్), మొదటిసారిగా భారత్ చిన్న రియాక్టర్లను



ఏర్పాటు చేయడానికి ప్రైవేట్ కంపెనీల నుండి పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా దేశ అణువిద్యుత్ రంగాన్ని వికేంద్రీకరించడానికి అధికారిక చర్యలు చేపట్టింది. ఆరు సంవత్సరాల తర్వాత, గత సంవత్సరం, గుజరాత్‌లోని ఒక అణు విద్యుత్ కేంద్రంలో 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లను ప్రారంభించిన ఎన్పీసిఐఎల్ ఇప్పుడు సంవత్సరానికి ఒక అణు రియాక్టర్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. టాటా పవర్ ఈ రంగంలోకి ప్రవేశించాలని యోచిస్తున్న ప్రైవేట్ కంపెనీలలో మొదటిది కాగారిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్ టి, అదానీ గ్రూప్, వేదాంత కూడా అణుశక్తిలో పెట్టుబడులకు యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం వలన సాంకేతికపురోగతి, కార్యాచరణ సామర్థ్యం పెంపు, ఉత్పాదక ఖర్చుల తగ్గింపు, భద్రతా ప్రమాణాలను మెరుగు, అధిక మూలధన అవకాశం, భారీ అణుప్రాజెక్టుల ఆర్థిక సవాళ్ల పరిష్కారం, పోటీతత్వం, ఉత్తమ పద్ధతుల అమలు, అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞాన లభ్యత, ఉపాధి అవకాశాలు లాంటివి సానుకూల అంశాలు. కాగా, ఖర్చులను తగ్గించే విధానాల కారణంగా భద్రతా ప్రమాణాల రాజీవలన ప్రమాదాలకు ఆస్కారం, సున్నితమైన అణు సాంకేతిక పరిజ్ఞానాల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించడం, ప్రైవేట్ భాగస్వామ్యం వలన కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాలపై విదేశీ యాజమాన్యం, నియంత్రణ, పరిమితనియంత్రణ, లాభదాయకతపై దృష్టి కారణంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల భద్రత అణుశక్తి దీర్ఘకాలిక స్థిరత్వంపై రాజీ పడే అవకాశం లాంటివి ప్రతికూలాంశాలు. దాదాపు సున్నా కార్బన్ డయాక్సైడ్ లేదా ఇతర గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను ఉత్పత్తి చేయని కారణంగా అణుశక్తిని తరచుగా క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ అని పిలుస్తారు. ఇతర పద్ధతుల ద్వారా శక్తి ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను కాల్చడం ద్వారా వెలువడే కాలుష్య కారకాలను అణుశక్తి ఉత్పత్తితో నిరోధించవచ్చు. ఇది యురేనియం అణువులను విభజించి విచ్ఛిత్తి ప్రక్రియ ద్వారా శక్తిని ఉత్పత్తి చేస్తుంది. విచ్ఛిత్తి ద్వారా విడుదలయ్యే వేడిని ఆవిరిని సృష్టించడానికి ఉపయోగిస్తారు. ఇది శిలాజ ఇంధనాల ద్వారా విడుదలయ్యే హానికారకమైన ఉప ఉత్పత్తులు లేకుండా విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి టర్బైన్‌ను తిరిగేలా చేస్తుంది. బొగ్గు, చమురు లేదా గ్యాస్ విద్యుత్ ప్లాంట్ల మాదిరిగా అణు విద్యుత్ ప్లాంట్లు విద్యుత్ ఉత్పాదన సమయంలో కార్బన్ డై ఆక్సైడ్ ను ఉత్పత్తి చేయవు. ప్రపంచంలోని కార్బన్ రహిత విద్యుత్తులో మూడింట ఒక వంతు విద్యుత్తు అణు రియాక్టర్ల ద్వారా ఉత్పత్తి కావడమే కాకుండా వాతావరణ మార్పు లక్ష్యాలను చేరుకోవడంలో కూడా కీలక భూమికనిర్వహిస్తాయి. ఉద్గారాలను తగ్గించడంలో ఫ్రాన్స్ సాధించిన విజయాన్ని అణుశక్తి ప్రధాన అనుకూలాంశానికి స్పష్టమైన ఉదాహరణగా పేర్కొనవచ్చు. అణుశక్తి శుభ్రంగా ఉండి గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను విడుదల చేయకుండా కాలుష్యరహిత శక్తిని అందిస్తుంది. చాలామంది భావిస్తున్నట్లుగా కాకుండా, అణు కర్మాగారాలలోని శీతలీకరణ టవర్లు నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడంతో వాతావరణంలోకి ఎటువంటి కాలుష్యకారక లేదా రేడియోధార్మిక పదార్థాలు విడుదల కావు. ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అన్ని శక్తి ప్రత్యామ్నాయాలతో పోలిస్తే, అణుశక్తి నిజానికి అత్యంత పరిశుభ్రమైన వనరులలో ఒకటి. అణుశక్తిని గ్రీన్‌సోర్స్ ఆఫ్ ఎనర్జీగా వర్గీకరించడం ద్వారా యూరోపియన్ కమిషన్ ఇటీవల అణుశక్తిపై స్పష్టమైన వైఖరిని తీసుకుంది. అణు రియాక్టర్ల నుండి వచ్చే అత్యంత రేడియోధార్మిక విషపూరిత ఉప ఉత్పత్తులు పదివేల సంవత్సరాల పాటు రేడియోధార్మికతను కలిగి ఉంటాయి. అయినప్పటికీ, వాతావరణ మార్పు కంటే కూడా దీనిని చాలా సులభంగా పరిష్కరించగల పర్యావరణ సమస్యగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం ఏమిటంటే, అణుశక్తిఉత్పత్తి ద్వారా ఉత్పత్తి అయ్యే అణువ్యర్థాలలో 90శాతం వరకు పునర్వినియోగించవచ్చు. శిలాజఇంధనాల కంటేచాలా సురక్షితమైనది కావడం అణుశక్తి మరో ముఖ్యమైన ప్రయోజనం. ప్రపంచవ్యాప్తంగా సంభవించే ప్రతి ఐదుమరణాలలో ఒకటి వీటిఉద్గారాల కారణంగా సంభావిస్తాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఒక్క 2018లోనే, శిలాజ ఇంధనాలు ప్రపంచవ్యాప్తంగా 8.7మిలియన్ల మంది ప్రాణాలను హరించాయి. 70 సంవత్సరాలలో, కేవలం 1979 నాటి త్రీమైల్ ఐలాండ్ ప్రమాదం, 1986 చెర్నోబిల్ విపత్తు 2011లో సంభవించిన ఫుకుషిమా అణు విపత్తు మాత్రమే ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. ఏదేమైనప్పటికీ అణుశక్తి సామర్థ్యం గల తొమ్మిది దేశాలలో ఒకటైన భారత్, విశ్వశాంతినికాంక్షి ంచే దేశంగా వసుధైక కుటుంబం అన్న భావనకు నిదర్శనంగా నిలవాలి. ●

# రూపాయి పతనాన్ని ఆపలేరా..!

**మేకిరి దామోదర్**

అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత్ రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయి విలువ ఆల్‌టైం కనిష్టానికి పడిపోయి, రూ.87.29 క్షీణించి పాతాళానికి పడిపోయింది. ఇంతేకాదు రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతుంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తుంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు ఖర్చులు నిమిత్తం గతంలో కంటే అధికమొత్తంలో చెల్లించాల్సి వస్తుంది, తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. స్టాక్ మార్కెట్లు కుదేలవుతూ లక్షల కోట్లమేర మదుపర్ల సంపద ఆవిరి అయిపోతుంది. దిగుమతులు ఖరీదైపోతున్నాయి. ఈపరిస్థితి ఎంత కాలం ఉంటుందనే విషయాన్ని ఆర్థిక నిపుణులు అంచనా వేయలేకపోతున్నారు. అమెరికా అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ట్రంప్ ప్రకటిస్తున్న నిర్ణయాలు, విధానాల వల్ల డాలర్ ఇంకా బలపడి వర్ధమాన దేశాల కరెన్సీలు బలహీనపడే పరిస్థితి ఉందని చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధర పెరుగుతుంది. దీనివల్ల దిగుమతులు భారం అధికమై దేశానికి ఆర్థికలోటు తీవ్రమోతుంది. రూపాయి విలువ క్షీణించడానికి మరో కారణం ఆర్థిక పరిస్థితుల్లో ద్రవ్యోల్బణం పెరగడంతో కార్పొరేట్ సంస్థల ఆదాయాలు లాభాలు తగ్గుతున్నాయి. ఆర్థిక కార్యకలాపాలు మందగించి ఉద్యోగాల్లో కోత, సరుకుల సరఫరా తగ్గడం వంటి సవాళ్లు ఎదురు అవుతున్నాయి. ఇవన్నీ రూపాయి విలువపడిపోవడానికి దోహదపడుతున్నాయి. అమెరికా డాలర్ విలువ రూపాయితో పోల్చితే ఈ సంవత్సరానికి90కి వరకు చేరిన ఆశ్చర్యపడాల్సింది లేదని నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే దీనికి పరిష్కారం అని నిపుణులు సూచిస్తున్నారు. రూపాయి బలపడినప్పుడేఇబ్బందులు తగ్గుతాయని, ధరల్లో స్థిరత్వం సాధించవచ్చని వివరిస్తున్నారు. అంతర్జాతీయ ద్రవ్యమార్కెట్లో రూపాయివిలువ భారత కరెన్సీ చరిత్రలోనే అత్యంత కనిష్ఠ దశకు పతనమవుతోంది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే 87.29 కనిష్ఠ స్థాయికి దిగజారింది. 2015 66.15/ 2016,67.93/ 2017 63.87/2018,69.77/ 2019,71.38/2020,73.07/ 2021,74.34/ 2022,82.74/ 2023,83.21/2024, 84.70/ డిసెంబర్ 3 దాక. ఆధారం లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు. తాజాగా 3,జనవరి, 2025న, రూ. 87.29పాతాళానికి దిగజారింది. ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువగా ఉండడం, కరెంటు ఖాతా లోటు, ముడి చమురు ధరలు పెరుగుదల తదితర అంతర్జాతీయ, దేశీయంగా ఆర్థిక క్రమశిక్షణ లేమి. దుబారా పెరిగిపోవడం ఎగుమతులు పెంచి దిగుమతులు తగ్గించుకోవడంలో పాలన విధానంలో చిత్తశుద్ధి లేకపోవడం లాంటి తదితర విధానాల మూలంగా రూపాయి పతనానికి దారితీస్తుంది. మన దేశ జనాభాలో 60శాతం,35ఏళ్ల లోపువారే. ఈ యువశక్తిని జనాభాలో సగభాగమైన మహిళా శక్తిని నిపుణ వనరులుగా తీర్చిదిద్ది ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడాలి. అలా దేశ ఉత్పాదక శక్తి పెంచుకోవడం వల్ల ప్రగతికిదారులు పడతాయి. ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారబోతుందన్న సర్కారీ ప్రచారంతోడు జీడీపీ మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నింపాలి. అంటే ఉపాధి సహిత అభివృద్ధి జరగాలి. మన దేశం వ్యవసాయ ఆధారిత జనాభా 60శాతంకు పైగా ఉంటారు. అందువల్ల వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో సంపన్న దేశాలతో పోటీపడి అభివృద్ధిని సాధించాలి. అతిప్రధానంగా దిగుమతులపై దృష్టిసారించి, ఆయా దిగుమతుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించి ఎగుమతులు చేసే స్థాయికి చేరుకునే విధానాలు రూపొందించాలి. మన దేశంలో అవినీతి, నిర్లక్ష్యం సమూలంగా నిర్మూలించబడాలి. దేశ సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చేస్తూ, సమంగా పంచబడినప్పుడే సమ్మిళిత ప్రగతి సాధ్యపడుతుంది. అలాంటి చిత్తశుద్ధితో కూడిన విధానాలు అమలు చేయాలి. ప్రజాస్వామ్య దేశంలో బహుళ పార్టీల పాలన విధానంలో అధికార దాహంతో దేశ ఆర్థిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా ఓటు బ్యాంకు పథకాలకు చరమగీతం పాడాలి. ●

# డొనాల్డ్ ట్రంప్ అనాలోచిత చర్య!

**కనుమ ఎల్లారెడ్డి**

ఇటీవల 47 వ అధ్యక్షుడిగా అమెరికా పగ్గాలు చేపట్టిన ట్రంప్ పలుచర్యలు తీసుకుంటున్నారు. అందులో చాలా వరకు వివాదాస్పదమైనవిగా ఉన్నాయి. దేశాలపై సుంకాలు విధించటం ప్రక్కన పెడితే, జన్మతః పౌరసత్వం కలకలం సృష్టించింది. ఫిబ్రవరి 20,2025 లోపు పిల్లలకే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ఓ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. దీనిపై దుమారం చెలరేగడంతో డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాలు కోర్టుకు ఎక్కాయి. ట్రంప్ ఉత్తర్వు తాత్కాలికంగా నిలుపు చేస్తున్నాం అని ప్రకటించాయి. అమెరికా రాజ్యాంగంలో ఉన్న 14వ అధికరణం అమెరికాలో పుట్టిన పిల్లలకు పౌరసత్వం కల్పిస్తోంది. ట్రంప్‌కు విశేషమైన అధికారాలు ఉండొచ్చు. అయితే అమెరికా రాజ్యాంగం మార్చటం అంత సులభమైన పనికాదు. అయినా ట్రంప్ మొండిగా ముందుకు వెళుతున్నారు. అమెరికా, అమెరికా వాసులకే అని స్పష్టమైన ఆర్డర్ జారీ చేశారు. బాగానే ఉంది. పూర్వం నుంచి విదేశాల నుంచి వచ్చి అమెరికాలో స్థిరపడిన విదేశీయులు ఎందరో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. ఉదాహరణకు భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ అమెరికా పతాకాన్ని రెపరెప లాడించారు. అంతేందుకు ఉపాధ్యక్షుడు భార్య ఉష, ట్రంప్ భార్య, అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన డెమోక్రటిక్ నేత కమల హ్యారీస్ విదేశీయులే వారికి అమెరికా పౌరసత్వం ఉంది. అలా ఎంతో మంది అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారు. వీరి పౌరసత్వం మాటేమిటి? దూకుడు నిర్ణయాలలో ఇవి కూడా ఉండాలి. అలా ఏమి ఉండదు. అందరికీ ఒకే నిర్ణయం ఉండాలి. అమెరికా గడ్డ మీద అమెరికా వాసులే ఉండాలి అనే నిర్ణయం ఎందుకు తీసుకోకూడదు. వాళ్లు ఎప్పటి నుంచో అమెరికా పౌరసత్వం కలిగి ఉన్నారనే కదా! మీకు ఉన్న అధికారంతో వారి పౌరసత్వం కూడా రద్దు చేయవచ్చుకదా! దీనికి నిబంధనలు అడ్డువస్తాయి. విమర్శలు చెలరేగుతాయి. అందుకే వారి జోలికి వెళ్లకుండా తన అధికారంతో ఇప్పటి నుంచి విదేశీయులు ఎవరికీ అమెరికాలో జన్మించినా పౌరసత్వం ఇవ్వకూడదు అనే ఆర్డర్ జారీ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధం అని పలువురు అభిప్రాయపడ్డారు. ట్రంప్ కన్నా ముందు ఉద్దండులైన వారు అమెరికా పీఠం ఎక్కారు. వారు కదపని పౌరసత్వాన్ని ట్రంప్ కదపటంతో మేధావులు పెదవి విరుస్తున్నారు. ఇది అమలులోకి రావటం కష్టంగా ఉంటుంది.



అంతలోపు మరో అధ్యక్షుడు వచ్చి యధాతథం అంటారు. అప్పుడు మళ్ళీ విదేశీయుల పిల్లలు అమెరికాలో పుడితే అమెరికా పౌరసత్వం వస్తుంది అని ప్రకటన చేస్తే, ట్రంప్ నిర్ణయం అభాసు పాలుఅవుతుంది. ట్రంప్ ఇటువంటి నిర్ణయాలు కాదు తీసుకోవాల్సింది అమెరికా అగ్రభాగంగా ఉండాలి. పౌరులు ఎవరైనా భద్రత కలిగి ఉండాలి. సుస్థిర ప్రగతి, దేశాలతో చక్కని దౌత్యవిధానాలు, అందరికీ అంగీకారమైన చర్యలు తీసుకోవాలి. విశ్వం శాంతిగా ఉండాలి అంటే అమెరికా విదేశీ విధానం అందరూ హర్షించే విధంగా ఉండాలి. పలు సంస్కరణలు తీసుకురావాలి కానిపౌరసత్వం వంటివి కాదు. ముందు ఐక్యరాజ్య సమితి, భద్రతా మండలిని శాశ్వత సభ్యుల సంఖ్య పెంచాలి. యుద్ధం అనే మాట ఎక్కడా వినపడకూడదు. శాంతికి బాటలు వేయాలి. దుర్భేధ్యంగా అమెరికా రక్షణ వ్యవస్థ ఉండాలి. విదేశీ, స్వదేశీ ఉద్యోగులకు స్వర్గధామంగా ఉండాలి. నేరం చేసింది ఎవరైనా శిక్షలు కఠినంగా ఉండాలి. అమెరికాలో ఎక్కడా అవాంఛనీయ చర్యలు జరగకుండా చూడాలి. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో విషయాలు వస్తాయి. వీటన్నీటి మీద పాలన దృష్టి పెట్టి, పారదర్శక పరిపాలన అందించాలి. అనాలోచిత విషయాలు విడనాడాలి. స్వదేశీ, విదేశీ పౌరులనుఒక్కటిగానే చూడాలి. వివక్ష ఎక్కడా ఉండకూడదు. అమెరికా అంటే దేశాలన్నీ తలతిప్పే విధంగా ఉండాలి. కనుక ఎటువంటి అనాలోచిత, వివాదస్పద నిర్ణయాలు తీసుకోకుండా పరిపాలన మెరుగ్గా సాగించాలి. ప్రస్తుతం అమెరికాలోఉద్యోగాలు కొంత తగ్గినా, ప్రతిభ ఉన్నవారికి వెతుక్కుంటూ వస్తున్నాయి. కొందరికి రావడం లేదు. ఉద్యోగాలు రాని వారి పరిస్థితి ఆందోళనగా ఉంది. వారు ఎక్కడా అంటే వివిధ మాల్స్, రెస్టారెంట్‌లలో పని చేయకూడదు అని ట్రంప్ ఓ కండిషన్ పెట్టారు. ఇది వరకు ఏ అధ్యక్షుడు ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఏ దేశం వారైనా ఎక్కడైనా చట్టబద్ధంగా పని చేసుకునే వెసులుబాటు కల్పించాలి. ఇప్పటికే అనేక వినతులు భారత ప్రధానికి వెళ్లాయి. ఆ పరిస్థితి చర్చించటానికి మరికొన్ని దౌత్య విషయాలలో రెండు దేశాల పటిష్ట సంబంధాల కోసం భారత ప్రధాని అమెరికా రాబోతున్నారు అనే అంచనా ఉంది. మోడీ పర్యటనలోనైనా అమెరికాలో విద్యనభ్యసిస్తున్న పౌరులకు మేలుకలుగవచ్చు. తద్వారా పరిస్థితులలో మార్పులు రావొచ్చు. ఒకింత భారత్‌కు మేలుజరగవచ్చు అనే ఆశాభావం కనిపిస్తోంది. మోడీ కూడా ట్రంప్‌ను భారత్‌కు ఆహ్వానించవచ్చు. రెండు దేశాలు కలిసి ముందడుగు వేస్తే ఇక తిరుగు ఉండదు. ప్రపంచచిత్రపటంలోనే కొత్త శకానికి నాంది అవుతుంది. ప్రగతి పథంలో రెండు దేశాలు పయనిస్తాయని ఆశిద్దాం. ●

# గుంటూరు వార్త

## ఏపి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన పనులకు నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు నందించాలని మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంగళవారం ఉండవల్లిలోని ఆయన



నివాసంలో కలసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అభివృద్ధి పనులను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా మీతోనే నేను – మీ వెంటే నేను అంటూ నిత్యం ప్రజలకు పార్టీ శ్రేణులకు అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషిని, ఆమె పనితీరును నారా లోకేష్ ప్రశంసించారు. ప్రధానంగా రాజధాని అమరావతిలో భాగమైన గుంటూరులో డ్రైనేజీ వ్యవస్థ లోపం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వర్షాకాలం వస్తే ప్రజల కష్టాలు వర్ణనాతీతం అని గతంలో టిడిపి హయాంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ కు శ్రీకారం చుట్టామని, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని నిర్లక్ష్యం చేసి మిగిలిన పనులను వదిలి వేసిందని, కాబట్టి మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా 2018లో గుంటూరు మిర్చియార్డు ఎదురు బిసి భవన్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం స్థలం కేటాయించిందని, వైకాపా ఆయా పనులను ప్రారంభించకుండా కక్షపూరితంగా వ్యవహరించింది అని వెంటనే పనులు ప్రారంభించడానికి అవసరమైన నిధులు కేటాయించాలని అదేవిధంగా బృందావన్ గార్డెన్స్‌లోని నార్ల వెంకటేశ్వర ఆడిటోరియం మరియు ఆంధ్రక్రైస్తవ కళాశాల ఎదురున్న అంబేద్కర్ భవన్ పనులను గత వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలివేయడం వలన పనులు నిలిచిపోయాయని, కాబట్టి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చూడాలని మంత్రి లోకేష్‌ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అండగా ఉంటానని నారా లోకేష్ ఎమ్మెల్యే మాధవికి హామీ ఇచ్చారు. అనంతరం సోమవారం గుంటూరునగరపాలక సంస్థలో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంలో కేంద్రమంత్రి పెమ్మసాని నేతృత్వంలో ఎమ్మెల్యేలు, ఎన్డీయే కూటమి నేతలు చేసిన కృషిని లోకేష్ అభినందించారు. ఇదే స్పూర్తితో త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా ఘన విజయం సాధించేలా, ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే గళ్ళా మాధవికి సూచించారు.

## రాష్ట్రపతి,ప్రధానిల నుండి ప్రశంసలు పొందిన ఏఎన్‌యు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** ఏఎన్‌యు విద్యార్థులు ప్రతిష్ఠాత్మక గణతంత్ర దినోత్సవ పెరేడ్‌లో పాల్గొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్,ప్రధానమంత్రి నరేంద్రమోడీ ల ప్రశంసలు పొందడం పట్ల ఎంతో గర్వకారణమని



వైస్ చాన్సలర్ ఆచార్య గంగాధరరావు అన్నారు. ఏఎన్‌యు నుంచి గణతంత్ర పెరేడ్‌కు వెళ్ళిన ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల విద్యార్థి ఎం.శిరీష,హిందూ కళాశాల విద్యార్థి సిహెచ్ రిత్విక్ బాబులను మంగళవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గొప్ప విజయాన్ని సాధించినందుకు అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.దేశ రాజధానిలో విశ్వవిద్యాలయ కీర్తిని రెపరెప లాడించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆచార్య వి.దివ్యతేజో మూర్తి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులు వర్సిటీకి వన్నె తెచ్చేలా ప్రదర్శన చేయడం గర్వకారణం ఉందన్నారు. ఇలాంటి అవకాశం జాతీయస్థాయిలో పొందడం విద్యార్థులతో పాటు విద్యాసంస్థలకు కూడా గొప్ప విజయంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో 30రోజుల శిక్షణ ద్వారా దేశభక్తి,నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం, పరేడ్,క్రమశిక్షణ వంటి అంశాల్లో వారు పొందిన అనుభవాన్ని వివరించారు. శిక్షణ పొందడం వల్ల మానసిక స్థైర్యం పెరిగిందని, దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల విద్యార్థులతో కలిసి పనిచేయడం జాతీయ సమైక్యతను బలపరిచేలా చేసిందన్నారు. ఈ సందర్భంలో రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వి.నిరుపమ,విభాగం సీనియర్ అసిస్టెంట్ కె.కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, ఎన్.గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన సదస్సు

**తాడేపల్లి, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ విజయప్రకాశ్,ఆయుష్మాన్ భారత్ పథకం మరియు డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం గురించి ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పి.శాంతకుమారి, డాక్టర్ ఎం.అనుషా,సిహెచ్ఓ,శెట్టి గురుకుమార్,శెట్టి బాలస్వామి,కె.శ్రీనివాసరావు, రమాదేవి,వైద్యమిత్ర కందుల సూర్యనారాయణ మరియు ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్సీ వ్యాయామ ఉపాధ్యాయ అభ్యర్థులకు మోడల్ పేపర్,పుస్తకాలు పంపిణీ

**గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** వేణు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ గుంటూరు వారి ఆధ్వర్యంలో తారక రామనగర్‌లోని వేణు బ్యాడ్మింటన అకాడమీలో రాబోయే డిఎస్సీకి ప్రిపేర్ అవుతున్న పీఈటీ అభ్యర్థులకు ధృవన్ పబ్లికేషన్స్ వారు ప్రచురించిన డిఎస్సీ మోడల్ టెస్ట్ పుస్తకాలను ఆడిటర్,జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు దామచర్ల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాల వలన డిఎస్సీకి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాబోయే డిఎస్సీలో ఉద్యోగాన్ని సంపాదించి ఉన్నతస్థాయి క్రీడాకారులను తయారుచేయాలని కోరారు. తమ వెల్ఫేర్ సొసైటీ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను త్వరలో చేయబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి వేణు మాట్లాడుతూ క్రీడాకారులకు తమ సొసైటీ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి సిహెచ్ రతా న్కర్, సంయుక్త కార్యదర్శి రామకోటి, ఎన్టీఆర్ స్టేడియం హెచ్‌బిఓ అథ్లెటిక్స్ కోచ్ భాష్యం రామకృష్ణ, గ్లోబల్ స్పోర్ట్ ఫౌండేషన్ కార్యదర్శి జివిఎస్ ప్రసాద్, అంకాల సుబ్బారావు, బి.కిరణ్‌కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ ప్రభకు కమిషనర్ పూజలు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ ప్రభకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కోటప్పకొండ వద్ద జరిగే త్రికోటేశ్వరస్వామి జాతరకు మున్సిపల్ కార్యాలయం నుండి ప్రభను తరలించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఇటువంటి ఆచారాన్ని కొనసాగిస్తూ ప్రభను ఈ ఏడాది కూడా కొండకు తరలిస్తామన్నారు. త్రికోటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కమిషనర్ జశ్వంత్‌రావుతో పాటు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.




## పూరిల్లు దగ్ధమైన కుటుంబానికి టిడిపి నాయకులు ఆర్థిక సహాయం

**అమృతలూరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ఇటీవల ఇంటూరు గ్రామంలో పూరిల్లు దగ్ధమైన తాళ్లపల్లి సీతారామయ్య కుటుంబానికి తెలుగు దేశం పార్టీ తరపున ఇంటూరు సాగునీటి సంఘం అధ్యక్షులు బోరుగడ్డ శామ్యూల్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాములపాటి వెంకట సుబ్బారావు, టిఎన్ఎస్ఎఫ్ వేమూరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు బోరుగడ్డ ఆనంద్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.శ్రీనివాసరావు, ఘంటా రామకృష్ణ, కాట్రగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్

**గుంటూరు కలక్టరేట్,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఎన్నికల ప్రక్రియ నిర్వహణపై న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ నిర్వహించారు. శిక్షణలో బాగంగా అధికారులు మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలు పారదర్శకంగా,ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం నిర్ధేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ,పరిశీలన,ఉప సంహరణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎన్నికలకు సంబందించిన అన్ని ప్రక్రియలు ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకొని పటిష్టంగా





చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ,ఉమ్మడి కృష్ణా–గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సహాయక రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి అధికారులు పాలొ ్గన్నారు.

## శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపట్ల అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి : కమిషనరు

**గుంటూరు, కార్పోరేషన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నగర శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనపట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సచివాలయ కార్యదర్శులు ప్రజల నుండి అందే ఫిర్యాదులు, అర్జీల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కమిషనర్ శ్రీనివాసులుకు నల్లపాడు శ్రీనివాసకాలనీ నివాసితులు మౌలిక వసతులు కోరుతూ అందించిన అర్జీ మేరకు సదరు కాలనీ, నల్లపాడు చెరువు, ఏటుకూరు రోడ్డు, కంపోస్ట్ యార్డ్, బ్రాడీపేట మస్టర్ పాయింట్ తనిఖీ చేసి తీసుకోవాల్సిన చర్యలపై ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. తొలుత కమిషనర్ కాలనీలో పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలు తెలుసుకొని మాట్లాడుతూ డ్రైయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వలన మురుగు పారుదల లేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు తగిన విధంగా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఈఈని ఆదేశించారు. కాలనీ మెయిన్ రోడ్డుని ఆర్‌అండ్‌బి అధికారులతో సమన్వయం చేసుకొని సర్వే చేసి, డ్రైన్, రోడ్డు ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు తమ సచివాలయం పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి సంయుక్తంగా కృషి



చేయాలన్నారు. నల్లపాడు చెరువును పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకొని అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఏటుకూరురోడ్డులోని జిఎంసి కంపోస్ట్ యార్డు ను పరిశీలించి యార్డ్‌కి ప్రతి రోజు చెత్తని తెస్తున్న వాహనాల ట్రిప్ ల వివరాలను నివేదికలో అందించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, డిసిపి సూరజ్‌కుమార్, ఈఈ సుందర్‌రామిరెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఏసిపి వెంకటేశ్వర్లు, ఆర్ఓ రెహ్మాన్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి

**బాపట్ల,ఫిబ్రవరి04,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మంగళవారం తాడేపల్లి లో మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి కలిశారు. తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర వైసిపి పార్టీ కీలక నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాపట్ల వైసిపి సమన్వయకర్త మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొని మర్యాద పూర్వకంగా కలిశారు.



## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ

**గుంటూరు తూర్పు, (కార్పోరేషన్) ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల నందలి నాట్కో క్యాన్సర్ సెంటర్




సెమినార్ హాల్ నందు క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాట్కో వైద్యులు నర్సింగ్ సిబ్బందితో పాటు గుంటూరు వైద్య కళాశాల, ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో వివిధ విభాగాలలో పని చేస్తున్న వైద్య కళాశాల, ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో వివిధ విభాగాలలో పని చేస్తున్న పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు, హౌస్ సర్జన్‌లు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ ఆధునిక జీవితంలో మానవుడు ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా, ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలలో పాల్గొనాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. నాట్కో వైద్యులు డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ వెంకారెడ్డి, డాక్టర్ మాధురి, డాక్టర్ అనిల్‌కుమార్ లు క్యాన్సర్ రావడానికి కారణాలు, నిర్ధారణ, నివారణ, చికిత్స పద్ధతులు గురించి వివరించారు. కార్యక్రమంలో లైజనింగ్ ఆఫీసర్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళీ, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయకుమారి పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంట పొలాలకు నీరు అందించడానికి పనులు ప్రారంభం

**పెదకాకాని,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనుమర్లపూడి,తంగెళ్లమూడి గ్రామాలరైతులు పండించే పంటకు సరైన సమయంలో నీరు అందట్లేదని పండించే పంట ఎండిపోతుందని ఎన్నికలప్రచారంలో ఉన్నప్పుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దృష్టికి రెండు గ్రామాల రైతులు తీసుకురాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఇచ్చిన మాటకోసం మంగళవారం నీటి పారుదల అధికారులను కొమ్మూరుకాలువ, కోపల్లె, గుడివాడ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రెండు గ్రామాలకు నీరు అందించటం కోసం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రతిపాదనలు తయారు చేయుటకు పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధికారులకు సూచించారు. లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా పంటకు నీరు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్న ఎమ్మెల్యేకి రెండు గ్రామాల రైతులు హర్షధ్వానాల ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వలివేటి మురళి,నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



## స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం
### -ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** వినుకొండలో స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కార్యాలయం నందు స్థిరాస్తి వ్యాపారులు, బిల్డర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వివాదాలు లేని భూములు మాత్రమే కొని లేఅవుట్లు వేయాలని, నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలని బిల్డర్లకు సూచించారు. అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ అధికారులు లంచాలు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వివాదాల్లో ఉన్న భూములు కొనుగోలు చేసి ప్రజలకు విక్రయిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




## అన్న క్యాంటీన్లకు వచ్చినవారికి ఆహారం అందలేదని ఫిర్యాదులు రాకూడదు : కమిషనరు

**గుంటూరు, (కార్పోరేషన్) ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** అన్న క్యాంటీన్లకు వచ్చినవారికి ఆహారం అందలేదని ఫిర్యాదులు రాకుండా, డిమాండ్‌కు తగిన విధంగా సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మిర్చియార్డు దగ్గరలోని అన్న క్యాంటీన్ ని జిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అన్న క్యాంటీన్లకు పేద ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందన్నారు. నగరంలోని 7 కా ంటీన్ల ద్వారా ప్రతి రోజు పూటకు రూ.5 కే ఆహారం తింటున్నారన్నారు. క్యాంటీన్లకు వస్తున్న పేదవారికి ఎవ్వరికీ ఆహారం అందలేదని ఫిర్యాదు రాకూడదని, అందుకు తగిన విధంగా



ఆహారం సరఫరా జరిగేలా అక్షయపాత్ర సిబ్బంది అందించాలన్నారు. క్యాంటీన్‌లో అందించే త్రాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి క్యాంటీన్‌లో నిర్దేశిత సమయంలో ఆహారం అందించాలని, అక్షయపాత్ర సిబ్బంది, జిఎంసి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. క్యాంటీన్‌లో క్యూఆర్‌కోడ్ బోర్డులు కనిపించేలా ఏర్పాటు చేయాలని, ప్రజలు తమ అభిప్రాయాలను క్యూఆర్‌కోడ్ స్కాన్ చేయడం ద్వారా తెలియజేయవచ్చన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మంగళవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసారు. నియోజకవర్గంలో ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ వద్ద శివరాత్రి సందర్భంగా నిర్వహించే త్రికోటేశ్వరుని తిరునాళ్లకు జరుగుతున్న ఏర్పాట్లను సియం దృష్టికి తీసుకుని వెళ్లారు. అదే విధంగా 20లక్షల మంది జాతరకు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, స్వామి వారి దర్శనం, ప్రసాదాలు, క్యూలైన్లుగురించి వివరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కొండ జాతరకు రాష్ట్ర పండుగ హోదా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి తమ విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రి యాదవ్, డా.రవీంద్ర, కనుమూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బైబిల్ మిషన్ స్త్రీల కన్వీనర్ ప్రమీలా సెల్వరాజ్ మృతి మిషన్‌కు తీరని లోటు

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** బైబిల్ మిషన్ స్త్రీల కన్వీనర్ జె.ప్రమీలా సెల్వరాజ్ అకాల మరణం బైబిల్‌మిషన్ కు తీరని లోటని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. ఆమె మరణం పట్ల ఆయన మానసికంగా ఎంతో కలత చెందారు. దేవుని వాఖ్యం వైపుగా లక్షలాది మంది మహిలల ను ఆమె నడిపించారని దేవుని సేవలో ఆమె జీవితాన్ని పూర్తిగా అంకితం చేసుకొని దేవుని మార్గాన్ని ఆమె అనుసరించారన్నారు. కాకాని స వ్వస్థత శాలకు వచ్చే ప్రతి ఒక్కరి చేత అమ్మగారుగా పిలువబడే ప్రమీల సెల్వరాజ్ మరణాన్ని ఎవరూ కూడా జీర్ణించుకోలేక పోతున్నారని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని దేవుడ్ని ప్రారిస్తున న్నట్లు ఏసుబాబు మాదిగ వెల్లడించారు. క్రైస్తవ లోకానికి జె.ప్రమీల సెల్వరాజ్ నిత్యం వెలిగే మణిదీపమని, ఆమెను సర్వదా స్మరించుకుంటామని పేర్కొన్నారు.

## యూత్ ఫర్ మై భారత్ శిబిరంలో పాల్గొన్న వివిఐటి విద్యార్థులు

**పెదకాకాని,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** నేషనల్ స్వయం సేవక్(ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అస్సాంలోని అస్సాం అగ్రికల్చరలయూనివర్శిటి నందు జనవరి 21నుండి 27 వరకూ నిర్వహించిన జాతి సమగ్రతాశిబిరం యూత్ ఫర్ మై భారత్ నకు వివిఐటి కళాశాలకు చెందినబి.వి.అజయ్ కుమార్ సీహెచ్ జీవన ఇద్దరు విద్యార్థులు హజరయ్యారని వివిఐటి కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. యువతను శక్తివంతం చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరానికి దేశవ్యాప్తంగా 16రాష్ట్రాల నుండి 200 మంది ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులను ఎంపికకాగా కేవలం వివిఐటి కళాశాల నుండి ఈసి ఈ



విభాగానికి చెందిన బి.వి.అజయ్‌కుమార్ సి.ఎస్.ఈ విభాగానికి చెందిన సిహెచ్,జీవన ఎంపిక కావడం విశేషం అని వివరించారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్ బృందం ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు,సార్వతిక ఎన్నికల సమయంలో ఓటరు అవగాహనా సదసులు.పలు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్న తీరును పరిగణలోనికితీసుకుని ఈ విద్యార్థులు ఎంపిక చేయబడ్డారని తెలిపారు. శిబిరంలోని విద్యార్థులు సమైక్యతా,నాయకత్వ లక్షణాలు,దేశభక్తి అంశాలపై చర్చలు,సామూహిక కార్యక్రమాలలో పాల్గొన్నారని తెలిపారు. ఆంధ్రతెలగాణ రాష్ట్రాలనుండి పాల్గొన్నా 10మంది విద్యార్థులతో కలిసి తెలుగు సంస్కతిని ప్రతిభింబించేలా కొలాటం, కూచిపూడి నృత్యం,రంగవల్లులను ఈశిబిరంలో ప్రదర్శించారని తెలిపారు. అనంతరం అజయకుమార్,జీవనలను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,వైస్‌ఛైర్మన్ వాసిరెడ్డి మహదేవ్ ,ప్రిన్సిపాల్ డా॥వై.మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డా॥కె.గిరిబాబు,ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ డా॥ ఐ.ఎల్.కె భక్తసింగ్ అభినందించారు.

## ఆర్ట్స్ విభాగాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్


**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** ఏఎన్‌యులోని ఫైన్ ఆర్ట్ స విభాగాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ చైర్‌పర్సన్ తేజస్విని పొడపాటి మంగళవారం సందర్శించారు. విభాగంలోని అధ్యాపకులు,విద్యార్థులను కలసి ముఖాముఖి



చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిత్రీకరించిన చిత్రాలను తిలకించి వారిలోఉన్న సృజనాత్మకతను అభినందించారు. జాతీయస్థాయి చిత్రకళ సంత మన రాష్ట్రంలోఏర్పాటుచేస్తామని అందులో యూనివర్సిటీ విద్యారు ్థలు,అధ్యాపకులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వైస్ చాన్సలర్ ఆచార్య గంగాధర రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనివరి ్సటీలో కళల అభివృద్ధిని ప్రోత్సహించాలని దానికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార య్ వి.వెంకటేశ్వర్లు,డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు,దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్,ఆర్ట్ స కళాశాల ప్రిన ్సపాల్ ఆచార్య ఎం.సురేష్ కుమార్,అసిస్టెంట్ కోఆర్డినేటర పి.దేవకాంత్, అధ్యాపకులు బి.జాన్ రత్నబాబు, శేఖర్‌బాబు, సిఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి. రమణ,వై.రాధాకృష్ణ,టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బత్తుల హేమంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భద్రావతి సమేత భావనారుషి స్వామివారి కళ్యాణ మహోత్సవం

**మంగళగిరి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత చిల్లపల్లి శ్రీనివాసరావుకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం,స్వామివారి తీర ్థప్రసాదాలు అందించారు. కళ్యాణ మహోత్సవంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు,పద్మశాలీయ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్,శ్రీపద్మశాలీయ సేవా సంఘం సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కోటప్పకొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ వద్ద ఈ నెల 26న జరిగే కొండ జాతర ఏర్పాట్లను శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ వద్ద భక్తులకొరకు చేస్తున్న ఏర్పాట్లును పరిశీలించడం జరిగిందన్నారు. శివరాత్రి తిరునాళ్ళకు ఇరవై లక్షల మంది భక్తులు హాజరౌతారని, లక్షల సంఖ్యలో స్వామివారి దర్శనం చేసుకుంటారని తెలిపారు. వారికి అవసరమైనటువంటి మంచినీరు, క్యూలైన్లు, స్వామివారి లడ్డూ, అరిసె ప్రసాదాలను అందుబాటులో ఉంచామన్నారు. భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలియజేశారు. సాగర్ కెనాల్ వద్ద నిర్మాణంలో ఉన్న శివ కుటుంబం పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చామన్నారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ట్రాఫిక్‌కు సంబంధించి ముందస్తు చర్యలు అవసరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

**రొంపిచర్లలో ఎమ్మెల్యే పర్యటన...**

మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. కొనకంచివారిపాలెం గ్రామంలో పార్టీ నాయకులు పొనుగోటి వెంకటేశ్వర్లు మాతృమూర్తి సామ్రాజ్యం అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. వారిని ఎమ్మెల్యే అరవింద్‌బాబు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలను అందించాలని వైద్యులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు కోరారు.

# వైభవంగా భావనఋషి కళ్యాణం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పట్టణంలోని 20,24 వార్డుల పరిధిలో ఉన్న దేవాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. భావనఋషి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.



స్వామివారిని దర్శించుకొని పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న జిల్లా, రాష్ట్ర, నియోజకవర్గ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయ జాతీయ స్థాయి అహ్వాన నాటికల కరపత్రాల ఆవిష్కరణ

**యడ్లపాడు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం జాతీయస్థాయి అహ్వాన నాటికల పోటీలు ఏప్రిల్ 4,5,6 తేదీలలో నిర్వహించుతున్నట్లు కళానిలయం వ్యవస్థాపకులు, తెలుగు నాటక



రంగం పరిషత్తుల సమ్మేళన వేదిక అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు తెలిపారు. యడ్లపాడు పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రంలో మంగళవారం పోటీ నాటికల ఎంపికల కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పరిషత్ నందు వినూత్న తరహాలో నాటికల పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారక నాటక ఉత్సవాల కమిటీగా ఉన్న సంస్థను పుచ్చలపల్లి సుందరయ్య కళానిళయంగా మార్పు చేయడం జరిగిందన్నారు. నాటిక ప్రదర్శన పారితోషికాలతో పాటు అయా విభాగాలలో ఉత్తమ ప్రతిభా పాటవాళ్లను ప్రదర్శించిన వారిని గుర్తించి రచన, దర్శకులు, నటీనటులకు వేరువేరుగా నగదు పారితోషికాలను అందించనున్నట్లు వెల్లడించారు. పోటీల నిర్వహణకు విభిన్న తరహాలో పలు రంగాలకు చెందిన 12మంది న్యాయ నిర్ణేతలుగా ఉండేవారు న్యావాది,జర్నలిస్టు, ఉపాధ్యాయులు, గృహిణి, రైతు, వ్యాపారవేత్త వివిధ వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరు గత మూడేళ్లుగా ఉప న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. వీరు ఇచ్చిన మార్కుల అధారంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగాల్లో బహుమతులు అందజేయటం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాలకు గ్రామంలో ఇంటింటికి తిరిగి అహ్వాన పత్రాలు ద్వారా అహ్వానించడం జరుగుతుందన్నారు. ఈ అహ్వానాలతో పాటు ప్రత్యేక కూపన్లు అందజేసి అకూపన్ల ద్వారా ప్రతిరోజు డ్రా తీయటం జరుగుతుందని, ఈ కూపన్ల ద్వారా పోటీలకు హాజరయ్యే రోజుకు 30మంది చొప్పున ఎంపిక చేసి 90మందికి ప్రత్యక్ష ప్రోత్సాహక బహుమతులు అందిస్తామన్నారు. ఈ మూడు రోజులపాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొలనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రదరశన పోటీ నాటికలు వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో పుచ్చలపల్లి సుందరయ్య కళా నిలయం నిర్వాహకులు ముత్తవరపు రామారావు, నూతలపాటి మాధవరావు, జరుగుల శంకరరావు, పోపూరి నాగేశ్వరరావు, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

..ప్రదర్శించే నాటికల వివరాలు : ఎప్రిల్ 4వ తేది శుక్రవారం అమరావతి అర్ట్స్ గుంటూరువారి చిగురుమేఘం, రచన కావూరి సత్యనారాయణ, దర్శకత్వం ఏపూరి హరిబాబు, ఉషోదయ కళానికేతన్ కట్రపాడు వారి కిడ్నాప్, రచన, దర్శకత్వం చెరుకూరి సాంబశివరావు, అరవింద్ అర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి, మూలకథ పొత్తూరి విజయలక్ష్మీ, నాటకీకరణ వల్లూరు శివప్రసాద్, దర్శకత్వం గంగోత్రి సాయి, 5వ తేది శనివారం శ్రీసాయి అర్ట్స్ కొలకలూరు వారి జనరల్ బోగీలు, రచన పిటి మాధవ్, దర్శకత్వం గోపరాజు విజయ్, యువభేరి థియేటర్స్ హైదరాబాద్ వారి నా శత్రువు, రచన అక్కల తామేశ్వరయ్య, దర్శకత్వం వడ్డాన సత్యనారాయణ, కళానికేతన్ వీరన్నపాలెం వారి ఋతువు లేని కాలం, రచన అగస్త్య, దర్శకత్వం వైబి చౌదరి, రసఝరి పోన్నూరు వారి గురితప్పిన వేట, మూలకథ శ్రీసుధ మోదుగ, నాకీకరణ పిన్నమనుని మృత్యుంజయ రావు, దర్శకత్వం వైయస్ కృష్ణేశ్వరరావు, 6వ తేది అదివారం అమృత లహరి గుంటూరు వారి నాన్న నేనొచ్చేస్తా, రచన తాళాబత్తుల వెంకటేశ్వరరావు, దర్శకత్వం అమృతలహరి, మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మ స్వరూపం, మూలకథ, నాటకీకరణ స్నిగ్ధ, దర్శకత్వం టివి పురుషోత్తం, ప్రత్యేక ప్రదర్శన మానవత యడ్లపాడు వారి బావా ఎప్పుడు వచ్చితీవు రచన కీశే వివి భవాని ప్రసాద్, దర్శకత్వం జరుగుల శంకరరావు ప్రదర్శించటం జరుగుతుంది.

# క్రమశిక్షణ, దేశభక్తిని ఎన్‌సిసి అందిస్తుంది : జేసి

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తిని ఎన్‌సిసి పెంచుతుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే అన్నారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల జూబిలేషన్ 2కె25లో ఎన్‌సిసి క్యాడెట్స్‌కు ఇంటర్ కళాశాల పోటీలను నిర్వహించారు. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కార్యదర్శి మిట్టపల్లి రమేష్‌లు మాట్లాడారు. అన్ని కళాశాలల నుండి పెద్ద సంఖ్యలో ఎన్‌సిసి క్యాడెట్స్ హాజరు కావడం పట్ల వారు



హర్షం వ్యక్తం చేశారు. ఓడినా, గెలిచినా క్రీడా స్ఫూర్తిని పెంపొందించే విధంగా విద్యార్థులు గొప్ప ప్రయత్నం చేయాలన్నారు. స్క్వాడ్ డ్రిల్‌లో ఎన్ఇసి కళాశాల, బాపట్ల ఉమెన్స్ కళాశాల ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచాయి. అదే విధంగా గార్డ్‌ఆఫ్‌హానర్‌లో ఎన్ఇసి, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ, ద్వితీయ, టగ్‌ఆఫ్‌వార్‌లో ఎన్ఇసి ప్రథమ, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచాయి. గ్రూప్ డ్యాన్స్‌లో ఎన్ఇసి కళాశాల, జెడ్పీ హైస్కూల్, కె.ఎల్.యూనివర్శిటీలు 1,2,3 స్థానాలలో నిలిచాయి. ఎన్‌సిసి అధికారి ఎం.రాజేష్‌బాబు, హవల్దార్ రమేష్ పోటీలను పర్యవేక్షించారు.

# విజ్ఞాన్స్ విద్యార్థినికి తైక్వాండోలో బంగారు పతకం

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థినికి తైక్వాండోలో జాతీయస్థాయి బంగారు పతకం సాధించిందని వర్సిటీ వైస్



చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో రెండో సంవత్సరం సీఎస్ఈ చదువుతున్న ఆర్ కళాజ్యోత్స్న అనే విద్యార్థిని ఇటీవల తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 40వ జీతీయ సీనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్- 2024-2025లో బంగారు పతకం సాధించిందని తెలిపారు. తమ విద్యార్థిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున అండర్ 67కిలోల సీనియర్ ఉమెన్ కేటగిరిలో పాల్గొని బంగారు పతకం కైవసం చేసుకొందని తెలిపారు. ఫైనల్లో కర్ణాటక రాష్ట్రం తరపున పాల్గొన్న విద్యార్థిని మీద మొదటి రౌండ్‌లో 5-0, రెండో రౌండ్‌లో 8-3తేడాతో ఘన విజయం సాధించిందని చెప్పారు. బంగారు పతకం సాధించిన ఆర్ కళా జ్యోత్స్నను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి(ఎమ్మెస్, ఎఫ్‌పీటీఎస్), రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు, విద్యార్థులు అభినందించారు.

# మూడు చక్రాల రిక్షాలు పంపిణీ చేసిన కలెక్టర్, ఎస్పీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు మంగళవారం మూడు చక్రాల రిక్షాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ, పరిసర ప్రాంతాల్లో చెత్తను సేకరించి జీవనం సాగిస్తున్న వారు అటువంటి పనులు మానుకోవాలన్నారు. మరో పనులకు మారి ఆదాయ మార్గాలను చూసుకోవాలన్నారు. చంద్రబాబునాయుడు కాలనీకి చెందిన ఇరువురికి మూడు చక్రాల రిక్షాలను అందజేశారు. పేద కుటుంబాలలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. ప్రభుత్వం కేజీ నుండి పిజీ వరకు ఉచిత విద్యను అందిస్తుందన్నారు. చదువుతోనే పేదరికం నుండి ఏ కుటుంబం అయినా బయటకు వస్తుందన్నారు. చిన్నారుల కోసం ఏర్పాట చేసిన అంగన్‌వాడీ సెంటర్‌లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మురళీ, ఆర్డీవో మధులత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గ్రూప్‌మోడ్‌లో కౌలుదారులకు రుణాలు

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** కౌలు రైతులకు గ్రూప్ మోడ్‌లో రుణాలు తీసుకొనే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య తెలిపారు. మండల పరిధిలోని ములుకుదురు, మాచవరం గ్రామాల్లో మంగళవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. అసలు భూమిలేని కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన కౌలుదారు పత్రాలతో ఒక గ్రూపుగా ఏర్పడినట్లయితే రుణ సౌకర్యం పొందవచ్చన్నారు. వివరాలతో దగ్గర్లోని రైతు సేవా కేంద్రానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. క్షేత్ర పర్యటనలో



భాగంగా మొక్కజొన్న, మినుము, పెసర పంటలను పరిశీలించారు. పూత పిందె పెరగడానికి అవసమైన ఫార్మేషన్ నెంబర్ 4ను 400గ్రాములు ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అదేవిధంగా నీటి ఎద్దడిని తట్టుకునేందుకు పొటాషియం నైట్రేట్ ఒక కిలో ఒక ఎకరానికి 200లీటర్ల నీటిలో పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న పంట కూడా జుట్టు బయటకు వచ్చే దశలో ఉందన్నారు. పీసు ఏర్పడే సమయం కనుక నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# సిఅర్పిఎఫ్ కానిస్టేబుల్ మూర్తయ్యకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి

**యడ్లపాడు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సోలస గ్రామానికి చెందిన సిఅర్పిఎఫ్(2006వ బ్యాచ్)కానిస్టేబుల్ చిన మూర్తయ్య చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. అయనతోపాటు జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తోట రాజా రమేష్, మండల టిడీపి పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు. సిఅర్‌పిఎఫ్ కానిస్టేబుల్ చిన మూర్తయ్య పార్థివదేహాన్ని పలువురు సందర్శించారు. ఇందులో ప్రధానంగా విధులలో ఉండి శలవులో ఇంటికి వచ్చి గుండెపోటుకు గురై మరణించటంతో మంగళవారం అయన పార్థివదేహాన్ని అధికార పోలీసు లాచనాలతో అంత్యక్రియలను స్థానికంగానే నిర్వహించారు.



# 10వ విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ పంపిణీ

**దుర్గి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** అడిగొప్పల, ఓబులేశునిపల్లె పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం స్టడీ మెటిరీయల్‌ను అందచేశారు. శ్రీతులసి ఎడ్యుకేషన్ ట్రస్ట్ పంపిణీ సహకారంతో ఎస్‌టియు రూపొందించిన స్టడీ మెటిరియల్‌ను 128 మంది విద్యార్థిని, విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా



ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ యస్‌టియు వారిచే రూపొందించబడిన తమ సంస్థ సహకారంతో అందించిన స్టడీ మెటిరియల్‌ను ఉపయోగించుకొని మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదవటానికి స్కాలర్‌షిప్, పరీక్షల సమయంలో పౌష్టికాహారం కూడా అందిస్తామనా న్నరు. పరీక్షా సామాగ్రిని కూడా అందచేశారు. కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు జి.హెచ్ అనంతరామయ్య, టి.శ్రీనివాసరావు, వీరేశ్వరరావు, భీమా అప్పారావు, బూసాని శివకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటిని గెలిపించాలి

## -మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన టిడిపి తరపున మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటి చేస్తున్నారని, ఆయనకు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తొలుత కార్యాలయంలోని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి స్వర్గీయ



ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శాసనమండలిలో మన పార్టీ తరపున సంఖ్యా బలాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆలపాటి గెలుపుకు ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, యరసాని శ్రీరామమూర్తి, అలపర్తి చంద్రమోహన్, మగ్బుల్‌బేగ్, లక్ష్మీనారాయణచౌదరి, చలమశెట్టి సీతారామయ్య, పిన్నమనేని కోటేశ్వరరావు, తాడికొండ సుధీర్ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల హక్కులను కాపాడిన కామ్రేడ్ ముఖ్ధుం మొహియుద్దీన్

**చిలకలూరిపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఉపాధ్యాయ హక్కులను కాపాడేందుకు కామ్రేడ్ ముఖ్ధుం మొహియుద్దిన్ ఎంతగానో కృషిచేశారని యస్.టి.యు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని యస్.టి.యు ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన



ముఖ్ధుం మొహియుద్దిన్ 118వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా కె కోటేశ్వరరావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో విద్య,ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు ముఖ్ధుం మొహియుద్దిన్ నివాసంలో సమావేశమైన కొద్దిమంది ఉపాధ్యాయులతో స్వతంత్ర ఉపాధ్యాయ సంఘాన్ని ముఖ్ధుం మొహియుద్దిన్ నాంది పలికారు. 1947 జూన్9వ తేదిన నాటి ప్రభుత్వం 1890 ఉత్తర్వుల ప్రకారం సంఘానికి గుర్తింపు లభించిందని తెలిపారు. హైదరాబాద్ టీచర్స్ యూనియన్‌గా వెలిసిన ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ అనంతరం సంఘాన్ని స్థాపించిన వ్యక్తి కామ్రేడ్ ముఖ్ధుం మొహియుద్దిన్ అని తెలిపారు. నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ శాసనసభనుండి ఎన్నికై సమసమాజ స్థాపనకోసం, నమ్మిన సిద్దాంతానికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ముఖ్ధుం మొహియుద్దిన్ గుర్తుగా 1972 ఆగష్టు17న హైదరాబాద్‌లో ముఖ్ధుం భవన్ ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ముందు ముఖ్ధుం మొహియుద్దిన్ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు పోటు శ్రీనివాసరావు, నియోజకవర్గ సంఘ నాయకులు వినుకొండ అక్కయ్య, మేకల కోటేశ్వరరావు, ఇనకొల్లు అంకమ్మరావు, మురికిపూడి చిన వెంకటస్వామి, కుంభా ఎడుకొండలు, సోమ్లానాయక్, హనుమంతానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్షడప్పులు వేలగొంతులు ర్యాలీని జయద్రపం చేయండి

**దుర్గి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో ఈనెల 7న జరిగే లక్షడప్పులు....వేలగొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మార్పీయస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ మాదిగ కోరారు. ర్యాలీ వాల్‌పోస్టర్‌ను స్థానిక ఎమా ర్పీయస్ నాయకులతో కలసి ఆవిష్కరించారు. మాన్యశ్రీ మందా కృష్ణామాదిగ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ సదస్సులో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యంఈఎఫ్ దుర్గి మండల అధ్యక్షులు రాయపాటి కిశోర్‌మాదిగ, చాట్ల దీనయ్య, రాయపాటి మాణిక్యరావు, బొల్లెదుల బుల్లి, రాయపాటి కోటేశ్వరరావు, హరిబాబు, గోపిగాడు చిన్నోడు, కోటి, ఏసయ్య, బాబురావు, నాగరాజు, కందుల సాగర్, మంచు సుబ్బయ్య, అందుగుల సాగర్, మాచర్ల దావీదు, ప్రవీణ్, చాట్ల కిశోర్, శ్రీపతి కాశయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# జంతుహింసను మానండి జంతు ప్రేమికులు కాండి

**దుర్గి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** జంతుహింసను మాని, జంతు ప్రేమికులు అవ్వాలని పిరమిడ్ సభ్యులు రాజ్యలక్ష్మీ అన్నారు. మంగళవారం ధ్యానం చేసే పద్ధతి వలన కలిగే ప్రయోజనాలపై దుర్గిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానం చేసే పద్ధతి దాని వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ధ్యానం వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. ధ్యానం అంటే శ్వాసమీద జాస, ధ్యానం సర్వరోగ నివారిణి, జ్ఞానం సత్యజ్ఞాన ప్రసాదిని, ధ్యానం సకల భోగ కారిని అని ప్రచారం నిర్వహించారు. అడిగొప్పలలో లూబిని పిరమిడ్ ధ్యాన మందిర నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు.



# ఘనంగా ముఖ్ధుం మొహిద్దీన్ జయంతి వేడుకలు

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** స్థానిక ఎస్టీయు కార్యాలయంలో ప్రముఖ వృద్ధ కవి తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట నాయకుడు ముఖ్ధుం మొహిద్దీన్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాజరిగిన సమావేశానికి పి.నరేష్‌కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎస్టీయు ప్రాంతీయ కార్యదర్శి ముజాఫర్ జానీ మాట్లాడుతూ తెలంగాణా నైజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకముగా ప్రజలను తన కవితల ద్వారా, పాటల ద్వారా చైతన్య పరిచి రైతాంగ



సాయుధ పోరాటం నిర్వహించిన నాయకులలో ప్రముఖుడని చెప్పారు. అయ్యా నీ బాంచెన్ దొర, నీ కాళ్ళ మొక్కుతా ద్వారా అన్న ప్రజలచేత గన్(తుపాకి) పట్టించిన వీరుడని అన్నారు. మొహిద్దీన్ ప్రముఖ ఉర్దూ కవి అని నేటి యువకులు ఉపాధ్యాయులు ఆయన ఆశయ సాధన కోసం నడుంబిగించి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తొలుత ముఖ్ధుం మొహిద్దీన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చలపతిరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, అబ్దుల్ హమీద్, నూరుద్దీన్, కె.రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫానీని పరామర్శించిన గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల రమణ

**చిలకలూరిపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోవడం జరిగింది. విషయం తెలుసుకున్న గౌడ కార్పోరేషన్ డైరెక్టర్ కందుల రమణ, మున్సిపల్ కౌన్సిలర్ గంగా శ్రీనివాసరావుతో కలిసి మంగళవారం ఛైర్మన్ రఫానీ ఇంటికి వెళ్ళి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, లీలా కృష్ణ వెంకట్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

## -లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు అనసూయాదేవి

**పొన్నూరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** ప్రస్తుతం ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధ్యుల్లో క్యాన్సర్ ఒకటని, ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళ అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ మహిళలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా అనసూయాదేవి మాట్లాడుతూ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని, పేపర్ కప్పులు, పేపర్ ప్లేట్లు వాడడం కూడా సరియైన విధానం కాదన్నారు. పేపర్ కప్పులు, పేపర్ ప్లేట్స్ వల్ల



కూడా క్యాన్సర్ సంక్రమించే అవకాశాలున్నాయని వైద్యులు సూచిస్తున్నారన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు ఎక్కువగా కనిపిస్తున్నారన్నారు. క్యాన్సర్‌లలో కూడా వివిధ రకాలు ఉన్నాయన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరాశరం శేషుకుమారి, బి.శబలాదేవి, జి.కృష్ణకుమారి, ఎం.అమరేశ్వరి, కె.శోభ, పి.మోహనలక్ష్మి, పి.లక్ష్మీకుమారి తదితరులున్నారు.

# పెనుగొండ శ్రీవాసవీ పీఠం పీఠాధిపత్యం స్వీకరించనున్న శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ క్షేత్రమునకు పీఠాధిపతిగా, తెనాలి శ్రీ విద్యాపీఠం నిర్వాహకులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి పీఠాధిపత్య స్వీకరించుటకు ముహుర్థము నిర్ణయమైనది. పెనుగొండ శ్రీవాసవీమాత క్షేత్రములో ఈనెల 6,7,8తేదీలలో ఎంతో వైభవంగా నిర్వహించే కార్యక్రమాలలో శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి పెనుగొండ పీఠాధిపత్యం స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా స్థానిక



గంగానమ్మపేటలోని శ్రీ విద్యాపీఠంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి ఉత్సవ కార్యాచరణను వివరించారు. శ్రీసాలిగ్రామ మఠం ప్రధాన కార్యదర్శి రావూరి సుబ్బారావు మాట్లాడుతూ అత్యంత వైభవముగా నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి తెనాలి, పరిసర ప్రాంత భక్తులు విచ్చేసి పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, శ్రీ వాసవి అమ్మవారి అనుగ్రహం పొందవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ అధ్యక్షులు నంబూరు వెంకట కృష్ణమూర్తి, కోశాధికారి గోపు రామకృష్ణ, ముద్దాబత్తుని రమణయ్య, రఘునాథ్ గుప్తా, పెనుగొండ వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సురేష్, అద్దంకి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత పాలథిన్ కవర్ల విక్రయాలపై నిఘా,దాడులు

## -మునిసిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు



**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** పర్యావరణానికి, పట్టణ పారిశుధ్యానికి, ప్రజల ఆరోగ్యానికి హని కలిగిస్తున్న పాలథిన్ కవర్లను ప్రజలు వినియోగించరాదని మున్సిపల్ కమీషనర్ హరిబాబు తెలిపారు. మంగళవారం కమీషనర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలథిన్‌కవర్లు వినియోగిస్తే చర్యలు తీసుకుంటా మని అన్నారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మైక్రాన్ల్ కలిగిన పాలథిన్ కవర్లు వినియోగించాని, విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహర పదార్ధాలను, వేడిటీ తదితర వాటికి ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వలన ప్లాస్టిక్ కరిగి శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ తదితర అనర్ధాలకు కారణం అవుతుందని వివరించారు. వ్యాపారుల తమ లాభాల కొరకు తక్కువ మందం ఉన్న కవర్లు నలుపు, ఇతర రంగులలో ఉన్న కవర్లను సైతం యదేచ్ఛగా విక్రయిస్తున్నారని, కూరగాయలు, నిత్యావసర సరుకులను వాటిలో పెట్టి సరఫరా చేయడం జరుగుతుందని చెప్పారు. వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఇంటినుండి వచ్చే సమయంలోనే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా సంచులు తెచ్చుకోవాలని కమీషనర్ సూచించారు.

# బొప్పూడి కొండమీద ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేటరూరల్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామంలో కొండపై వేంచేసియున్న వీరాంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి తమలపాకు పూజ, వడమాల సేవ నిర్వహించారు. వందలాదిమంది భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# అన్నప్రసాద వితరణ

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం నిర్వహించారు. 110 మంది నిరుపేదలకు జనసేన నాయకులు అప్పాపురపు నరేంద్ర ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ నరేంద్ర చేస్తున్న సేవలను కొనియాడారు. కమిటీ సభ్యులు కట్టా శంకరరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు, నరసింహారావు, చేపూరి నాగేశ్వరరావు, కట్టమూరి అప్పారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు సేవా కార్యక్రమాలు చేస్తున్నవారిని అభినందించారు.



## ప్రియురాలుతో సహజీవనం చేస్తున్న భర్తకు దేహశుద్ధి చేసిన భార్య

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రియురాలుతో సహజీవనం చేస్తున్న భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని భార్య, ఆమె తరపు బంధువులు దేహశుద్ధి చేసి పోలీసులకు మంగళవారం అప్పగించారు. ఈ సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగించే ఆకుల వాసుకు నవ్యశ్రీని ఇచ్చి వివాహం చేశారు. అయితే గత కొద్దికాలంగా భార్యకు కనిపించకుండా వాసు తప్పించుకుతిరుగుతున్నాడు. దీంతో వారు పట్టణంలోని ఓ ఇంట్లో ప్రియురాలితో కలిసి వాసు జీవిస్తున్నాడనే సమాచారంతో భార్య నవ్యశ్రీ, వారి బంధువులు ఇంటి వద్దకు వెళ్ళారు. వాసు తప్పించుకునే ప్రయత్నం చేయగా వారు పట్టుకున్నారు. ప్రియురాలికి, భర్తకు దేహశుద్ధి చేసి వారిని పోలీసులకు అప్పగించారు. కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పల్లెకు రహదారుల శోభ

**పెదకూరపాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పల్లె పండుగ పేరుతో గ్రామీణ రోడ్లకు మంచి రోజులు వచ్చాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవతో ఎప్పుడూ లేని విధంగా కొత్తగా సిమెంట్ రహదారులు నిర్మిస్తున్నామని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్ అన్నారు. రామాపురం గ్రామంలో రూ.8 లక్షలతో నిర్మించిన ఐదు సి.సి.రహదారులను ఏఈ రమేష్‌తో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. కూటమి ప్రభుత్వం రాకతో కేవలం మూడు మాసాల వ్యవధిలో దాదాపు రూ.37 కోట్లతో సి.సి., బిటి రహదారులు, గోకులం షెడ్లు రూపుదిద్దుకున్నాయన్నారు. ఒక పెదకూరపాడు మండలంలో ఆరు పనులకు సంబంధించి రూ.4 కోట్లతో పనులు 90 శాతం పూర్తి చేసుకున్నాయన్నారు. పంచాయితీ నిధులతో పెద్ద ఎత్తున సి.సి. రహదారులు, సైడ్ కాలువల పనులు జరుగుతున్నాయన్నారు. త్వరలో మండల పరిషత్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో రామాపురం నేతలు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా భద్రావతి సమేత భావనా ఋషి కళ్యాణం

**పెదకూరపాడు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** రథసప్తమిని పురస్కరించుకొని పెదకూరపాడు భద్రావతి సమేత భావనాఋషి దేవాలయంలో స్వామివార్లకు కళ్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ఆలయ అర్చకులు నుదురుపాటి హనుమంతరావు శర్మ, హరినాథ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు, కళ్యాణం జరిపించారు. ముందుగా కలిసే స్థాపనతో గౌరీ పూజ, పంచామృతాలతో అభిషేకములు, భద్రావతి సమేత భావన ఋషి స్వామివార్లకు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పూజారి హనుమంతరావుశర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఆశ్రమంలో సేవా కార్యక్రమం

**రాజుపాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు పరిధిలో ఉన్న దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాథ ఆశ్రమంలో మంగళవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గోగినేని కళ్యాణ్ - వాణిల కుమారుడు విరాజ్‌సాయి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. సబ్బులు, పేస్ట్‌లు, కొబ్బరినూనె, షాంపులను అందించారు. కార్యక్రమంలో గోగినేని భువిక్‌సాయి, నూతక్కి సాంబశివరావు పాల్గొన్నారు.




## శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి విశేష పూజలు

**అమరావతి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా అమరావతి సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి దేవస్థానంలో ఉపాలయమైన సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ చేసి ఆలయ అర్చకులు శంకరమంచి రాజేష్ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి సునీల్‌కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



## మూడు పూరిళ్ళు దగ్ధం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** మండలంలోని కొమరవోలు ఎస్‌సి కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మూడు పూరిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే కొమరవోలు ఎస్‌సి కాలనీలో నివశిస్తున్న గుమ్మడి పరిశుద్ధరావు, కుమారులు రాజేంద్రప్రసాద్, భాస్కరరావులకు చెందిన పూరిళ్ళు మంగళవారం ఉదయం విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణంగా దగ్ధమయ్యాయని బాధితులు తెలిపారు. అగ్నిప్రమాదంలో పూరిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. సకాలంలో ఫైర్‌సిబ్బంది, గ్రామస్థులు స్పందించి మంటలను అదుపుచేశారు. పెనుప్రమాదం తప్పింది. ఇళ్ళలోని గృహోపకరణాలు, సామానులు పూర్తిగా కాలిపోవటంతో గృహాల యజమానులు నిరాశ్రయులయ్యారు.



## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవటం కనీసధర్మమని జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య అనాన్నరు. మంగళవారం మండలంలోని కొమరవోలు ఎస్‌సి కాలనీలో జరిగిన అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన 3 కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం త్వరగా వచ్చేలా చూస్తానన్నారు. పక్కా గృహాలు నిర్మించుకోవాలని, ప్రభుత్వం నుంచి పక్కా గృహాలు మంజూరయ్యేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



## చనిపోయిన కోళ్లను తినరాదు

**రేపల్లె(నిజాంపట్నం), ఫిబ్రవరి 4, ప్రభాతవార్తః** చనిపోయిన కోళ్ళను తినరాదని పశుసంవర్ధకశాఖ ఎడి నాంచారయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చనిపోయిన కోళ్లను కాల్చివేయటం, లేదంటే మూడు అడుగుల గోయి తీసి పాతిపెట్టాలని సూచించారు. చనిపోయిన కోళ్ళను కాలవలలో, రోడ్డుమార్జిన్‌లలో పడవేయరాదన్నారు. ఆరోగ్యంగా ఉన్న కోళ్లను మాత్రమే తినాలని సూచించారు. ఫౌల్ట్రి యజమానులు బయోసెక్యూరిటీ మెజర్స్ తీసుకోవాలని షెడ్డులలో బ్లీచింగ్ పౌడర్ ఒకరోజు, మరుసటి రోజు ఫినాయిల్‌తో షెడ్డులను శుభ్రం చేయాలని కోరారు. వైరస్ కారణంగా కోళ్ళు, బ్రాయిలర్స్, లేయర్స్ పెద్దఎత్తున ఉమ్మడి గోదావరి జిల్లాల్లో చనిపోయాయని, వైరస్ నిర్ధారణ కోసం శాంపిల్స్ సేకరించి వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పూణేకు పంపారని రిజల్ట్ కోస ం చూస్తున్నారని తెలిపారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీగా గెలిపించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు,కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27వతేదిన జరగనున్నాయి. ఆ ఎన్నికలలో పట్టభద్రుల నియోజక వర్గ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీమంత్రి నియోజక వర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. మంగళవారం పట్టణ టిడిపి కార్యాలయంలో జరిగిన ఎన్నికల ఆత్మీయ సమావేశానికి ప్రత్తిపాటి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ యువజన నాయకుడిగా శాసనసభ్యుడిగా, మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అఖండ



విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందునే రాష్ట్ర ప్రజలు నిర్భయంగా ప్రశాంతంగా జీవిస్తున్నారన్నది కాదనలేని వాస్తవం అని ప్రత్తిపాటి తెలిపారు.వైసిపి ప్రభుత్వంలా దుర్మార్గ రాజకీయం కూటమి ప్రభుత్వం చేయదన్నారు. జగన్ దుర్మార్గం, విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన ఎన్నికలలో ప్రజలు చారిత్రకమైన తీర్పును ఇచ్చారని, వారి విశ్వాసం నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలోనే అపార అనుభవం ఉన్న నాయకుడు పరిపాలనాదక్షుడుగా చంద్రబాబునాయుడుకు మంచి పేరు ఉందనీ, కీలక సంస్కరణలను అమలు చేస్తున్నారని ఆలపాటి కొనియాడారు. ప్రత్తిపాటి పుల్లారావు ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దమ్ము, ధైర్యం ఉన్న వారందరిని చేర్చుకొని పార్టీకి నూతన ఉత్తేజం ఇచ్చారని ఆలపాటి తెలిపారు. జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రతి ఒక్క ఓటు అవసరం అని భావించి పార్టీ నాయకులు కార్యకర్తలు గెలుపుకు కృషి చేయాలని ఆలపాటి కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దాసరి ఉషారాణి,ఎన్నికల ఇన్‌ఛార్జ్ దినేష్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ తోట రాజారమేష్, బి.జె.పి. నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, జవ్వాజి మదనమోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, అమరా రమాదేవి, నియోజక వర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురుషోత్తమపట్నం అంకమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** పట్టణంలోని పురుషోత్తమపట్నం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం 29వ తిరుణాళ్ళ మహోత్సవంలో మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం పాల్గొ న్నారు. సిరిమాను ఊరేగింపు సందర్భంగా ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియోజక వర్గ పరిశీలకులు దినేష్ రెడ్డి, జనసేన పార్టీ నియోజక వర్గ కన్వీనర్ తోట రాజారమేష్, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కాపునాడు పోస్టరును ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**చిలకలూరిపేట, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల కూటమి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు నాడు మద్దతు తెలియజేస్తున్నట్టు ముద్రించిన పోస్టర్లను మంగళవారం టిడిపి కార్యాలయంలలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి, నియోజక వర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఎమ్మెల్సీ అభ్యర్ధి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ దినేష్ రెడ్డి, జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ తోట రాజారమేష్, భారతీయ జనతా పార్టీ నియోజక వర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు అధ్యక్షుడు మల్లెల శివనాగేశ్వరరావు,రాష్ట్ర కాపునాడు వర్కింగ్ ప్రెసిడెంట్ అంకిరెడ్డి రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పెదవడ్లపూడి సాయిబాబా దేవస్థానంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ప్రత్యేక పూజలు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి గ్రామంలో వేంచేసియున్న సాయిబాబా దేవస్థానం 19వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా పరిషత్ మాజీచైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు, ఆలయకమిటి చైర్మన్ పాతూరి నాగభూషణం ప్రత్తిపాటిని, రామినేని ఫౌండేషన్ చైర్మన్ రామినేని ధర్మతేజను సత్కరించారు. అనంతరం ప్రత్తిపాటి దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలను సందర్శించి గోసేవలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## అప్పలస్వామి గుడిలో అరుణ హోమం

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** స్థానిక మారీసుపేటలోని అప్పలస్వామి గుడిగా విరాజిల్లుతున్న శ్రీకోదండ రామస్వామి వారి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా లక్ష్మీ గణపతి నవగ్రహ, రుద్ర సహిత, అరుణ హోమం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ధర్మకర్త లంక శివానంద్‌కుమార్, ఆలయ సమన్వయకర్త విష్ణుభట్ల ఆంజనేయశాస్త్రి పర్యవేక్షణలో నిర్వహించిన యజ్ఞపూలలో ధర్మకర్తలు కునపల్లి నారాయణస్వామి, లంక శివానంద్‌కుమార్, లంక శివాంజనేయప్రసాద్, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో ఉండాలని లోకా సమస్త సుఖినోభవంతు అనే నినాదంతో అరుణ హోమం నిర్వహించామని ఆలయ ధర్మకర్త లంక శివానందకుమార్ తెలిపారు.



## రథసప్తమి వేళ సూర్యప్రభ వాహనంపై వైకుంఠపుర వాసుడు

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** శ్రీలక్ష్మీ పద్మావతి సమేతుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారు సప్తాశ్వముల వాహనంపై పట్టణ ప్రజలకు దర్శనమిచ్చారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో విశిష్ట పూజలు నిర్వహించిన అర్చక స్వాములు, స్వామి వారిని అమ్మవారు సప్తస్వముల వాహనంపై అసీనులను చేసి, పట్టణములు నగరోత్సవం నిర్వహించారు. ఆలయ సహాయ కమీషనర్ వి.అనుపమ, ధర్మకర్తల మండలి చైర్మన్ కుంభం సాయిబాబు, మండలి సభ్యులు ఆధ్వర్యంలో నగరోత్సవ శోభాయాత్ర విశేషంగా నిర్వహించారు.



## ఎపి అసెంబ్లీలో కూడా ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి -బిజెఆర్ కమిటీ

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** తెలంగాణా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీరుగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణ బిల్లు విషయంలో మాదిగ సామాజిక వర్గం ఆశలను ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఆమోదం తెలపాలని బిజెఆర్ కమిటీ నాయకులు మేకల సురేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక మారీసుపేటలోని బీజేఆర్ కమిటీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సురేష్‌బాబు మాట్లాడుతూ హైదరాబాదులో ఈనెల 7వ తేదిన నిర్వహించనున్న లక్ష డబ్బులు, వేయి గొంతుకలు కార్యక్రమంలో మాదిగ సామాజిక వర్గంలోని యావన్మంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు కొండముది బోసుబాబు మాట్లాడుతూ మాదిగల ఆత్మ గౌరవాన్ని చాటుతూ నిర్వహించే లక్ష డబ్బులు వేయి గొంతుకలు కార్యక్రమంలో సంఘీయులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఎపి ప్రభుత్వం వర్గీకరణ బిల్లును ఏకగ్రీవ మద్దతు తెలపాలన్నారు. ఈ సందర్భంగా ప్రచార పోస్టర్లను ఆవిష్కరించి, హలో మాదగ చలో హైదరాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో బిజెఆర్ కమిటీ కార్యదర్శి నలుకుర్తి సద్గుణరావు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు అలపర్తి చిన్ని, పినపాటి వందనరాజు, బడుగు సురేష్, కె.శరత్, తెనాలి రాజేష్, కొత్తపల్లి చిరంజీవి, పి.ఆదం, వివిధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్‌ఎస్‌ఎన్ కళాశాలలో 6న నేషనల్ వర్క్‌షాప్

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో ఈ నెల 6వతేదీ గురువారం నేషనల్ వర్క్‌షాప్ జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్.సుధీర్ మంగళవారం తెలియజేశారు. వర్క్‌షాప్‌కు సంబంధించిన బ్రోచర్లను కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా లు ఆవిష్కరించారు. రీసోర్స్ పర్సన్‌గా డాక్టర్ డి.శ్రీనివాస్ హాజరౌతారని తెలియజేశారు. నాగార్జున యూనివర్శిటీ నుండి వారు పాల్గొంటారని, జెఎన్‌టియు



కళాశాలకు చెందిన చంద్రశేఖర్ హాజరౌతారన్నారు. డిఎన్‌ఏ, హెచ్‌పిఎల్‌సి ప్రయోగాలలో ఇటీవల వచ్చిన సాంకేతిక టెక్నిక్స్‌ను ప్రయోగపూర్వకంగా వివరించడం జరుగుతుందన్నారు. వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఐ.సదాశివారెడ్డి, కో కన్వీనర్ పి.శ్రీనివాసరావు, ఆర్.వేణుమాధవ్‌లు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌ను విజయవంతం చేయాలని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు సూచించారు.

## కిషోర బాలికలు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహనతో మెలగాలి : డాక్టర్ శారద

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** ఆరోగ్య భాగ్యంతోనే అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామని క్యాన్సర్ వ్యాది పట్ల పరిపూర్ణ అవగాహన అవసరమని డాక్టర్ శారద సర్వీస్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ శారద పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కొత్తపేటలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో డి3 శారద సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలికలకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ హెచ్‌ఎంఎస్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో డాక్టర్ శారద మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా క్యాన్సర్ ఎన్ని విధాలుగా వస్తుంది, రాకుండా ఎలా నివారించుకోవాలో వివరించారు. బ్రస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ లక్షణాలను తెలియజేశారు. గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గురించి వివరించారు. లోపలి పొరలో, క్యాన్సర్ వస్తే నివారణ చర్యలు అరుదుగా ఉన్నాయన్నారు. క్యాన్సర్ లక్షణాలు దరిచేరకుండా 9నుండి 15సంవత్సరాల లోపు బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ రెండు డోసులు తీసుకోవాలన్నారు. 40 సంవత్సరాల లోపు మహిళలు మూడు డోసులు తీసుకోవాలన్నారు. గర్భసంచి ఎలా ఉంటుందో, డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కనపర్తి బెన్హర్, అలపర్తి వెంకటేశ్వరరావు, బిటివిఎస్ నారాయణ, ఏవి ప్రసాద్, ఉపాధ్యాయునీలు, విద్యార్ధులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్యపురంలో కొలువు తీరనున్న శ్రీ సర్వహితేశ్వర స్వామి

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** ఆధ్యాత్మిక చింతనకు ఆలవాలమైన తెనాలి ప్రాంతంలో భక్తులే స్వయముగా అభిషేకములు నిర్వహించుకునేందుకు వీలుగా శ్రీ బాలాంబికా సమేత శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సమాయత్తమవుతున్నట్లు మహా విద్యాపీఠం కార్యవర్గం పేర్కొన్నారు. మండలంలోని పెదరావూరు శివారు సుబ్రహ్మణేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ప్రక్కనే, నూతనంగా శ్రీశంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి వారి దివ్య అనుగ్రహంతో ఈనెల 10వ తేదిన నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు మహా విద్యాపీఠం ముఖ్యులు చింతపల్లి సుబ్రహ్మణ్యేశ్వర శర్మ పేర్కొన్నారు. మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి సన్నిధానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ఐదు సంవత్సరముల క్రితం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా స్వామి అనుగ్రహంతో ఈనెల 10వ తేదిన ఉదయం 11గంటల32నిమిషాలకు, శ్రీలక్ష్మీ గణపతి శ్రీబాలాంబికా సమేత శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆస్తికులు అందరూ దేవాలయ నిర్మాణంలో తమకు తోచిన విధంగా భాగస్వాములు కావాలని కోరారు. శ్రీ సర్వహితేశ్వర స్వామి ఆలయ విశిష్టతను వివరిస్తూ శివాలయాల్లో అర్చకులు మాత్రమే అభిషేకములు నిర్వహిస్తారని, నూతనముగా నిర్మించనున్న శ్రీ సర్వహితేశ్వర స్వామి సన్నిధానంలో భక్తులే స్వయముగా స్వామికి అభిషేకములు నిర్వహించుకునే సదవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో శుభలగ్న పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాలడుగు లక్ష్మణరావు, సిహెచ్ లక్ష్మీ నరసింహామూర్తి, శుభంశర్మ తదితర భక్తులు పాల్గొన్నారు. కాగా రథసప్తమి ప్రాధాన్యతను చాటుతూ మహా విద్యాపీఠం ప్రాంగణంలో అరుణ హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదములు పంపిణీ చేశారు.



## సప్తవర్ణ సూర్య యంత్రానికి ప్రత్యేక పూజలు

**తెనాలి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :** ఆరోగ్య భాస్కర అనుగ్రహ సిద్దికి సప్తవర్ణ సూర్య యంత్ర పూజలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రధాన అయ్యప్ప దేవాలయం గురుస్వామి సూర్యోపాసకులు దుర్భ హరిబాబు స్వామి పేర్కొన్నారు. రదసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక బాలాజీరావుపేట అయ్యప్పపురంలో వేంచేసియున్న ప్రధాన అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో, సూర్యోపాషకులు దుర్భా హరిబాబు స్వామి స్వయంగా సప్తవర్ణములతో సూర్య యంత్రాన్ని తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్య యంత్ర పితామహులు సద్గురు రాందాస్ మహారాజ్, తాతయ్య స్వామి శిష్యరికంలో సూర్యారాధన ప్రాధాన్యతను చాటుతూ ప్రతి సంవత్సరం రథసప్తమికి సూర్య యంత్ర పూజలు నిర్విఘ్నముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హ్రుం ఖం ఖ:కోల్కాయ నమ: అనే మంత్రం మననం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, ఐశ్వర్యం సిద్ధిస్థాయని చెబుతూ భక్తులకు మంత్ర మననం చేయు తీరును వివరించారు. భక్తులు విశేషంగా సూర్య యంత్ర పూజలలో పాల్గొన్నారు. అనంతరం యావన్మంది భక్తులకు తీర్ధ ప్రసాదములు, తోరములు పంపిణీ చేశారు.



## ఎన్‌సిసి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల శంకరభారతీపురం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎన్ఈసి కళాశాలలో జరిగిన జుబ్లియేషన్ 2కె25లో నిర్వహించిన పోటీలలో పాల్గొని బహుమతులు సాధించారు. మంగళవారం ఏపి, తెలంగాణ రాష్ట్రాల పరిధిలోని ఐదు జిల్లాల నుండి ఎన్‌సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు. స్క్వాడ్ డ్రిల్‌లో మొదటిస్థానం, టగ్‌ఆఫ్‌వార్‌లో ద్వితీయ స్థానం, గ్రూప్ డ్యాన్స్‌లో ద్వితీయస్థానం సాధించారు. ఆయా విభాగాలకు బండి రవికుమార్ కమాండర్‌గా వ్యవహరించారు. ఐక్యత, క్రమశిక్షణ ఆశయంగా ఎన్‌సిసి విద్యార్థులు వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం ఎం.పార్వతీ అభినందించారు. ట్రైనర్ పమ్మి వెంకటరెడ్డి, ఫాతిమాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సంపద తయారీ కేంద్రాల పరిశీలన

**నకరికల్లు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలలో ఉన్న సంపద తయారీ కేంద్రాలను ఈవోపిఆర్‌డి కె.వి.ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. పంచాయితీ అధికారి విజయభాస్కరరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిడిఓ కాశయ్య సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. మండలంలోని దేచవరం, రూపెనగుంట్ల, తురకపాలెం గ్రామాలలో సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. పంచాయితీ కార్యదర్శులు ఈ నెల 15వతేదీ లోపు మండలంలోని అన్ని షెడ్డుల నుండి వర్మీకంపోస్ట్ ఎరువును తయారు చేయాలని ఆదేశాలిచ్చారు.

# విద్యార్థులకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు




**బాపట్ల,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** దుర్వ్యసనాలకు దూరంగా ఉండి క్యాన్సర్ ముప్పును నిరోధిద్దామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా చేపట్టిన ర్యాలీని జిల్లా కలెక్టర్ వెంకట మురళి జెండా ఊపి ప్రారంభించారు. నర్సింగ్ విద్యార్థులు, మున్సిపల్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధికారులతో కలిసి కలెక్టర్ ర్యాలీలో పాల్గొన్నారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉండి, క్యాన్సర్ ముప్పును నిరోధిద్దాం అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని నినదించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ప్రజలు తప్పించుకోవాలంటే జీవన శైలిలో మార్పు రావాలని ఆయన తెలిపారు.క్యాన్సర్ ను ఎదుర్కోవడానికి ప్రజల ఆహార అలవాట్లలో మార్పు అవసరమని కలెక్టర్ చెప్పారు. చెడు వ్యసనాలు మానాలని కోరారు. ప్రాథమిక స్థాయిలో ఉన్నప్పుడే క్యాన్సర్ వ్యాధిని అరికట్టగలమన్నారు. దశలు దాటితే ప్రాణాంతకమన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై క్యాన్సర్ కు గురి కావద్దని కలెక్టర్ చెప్పారు. నిండు నూరేళ్ల జీవించాలంటే మీ ఆరోగ్యం మీ చేతిలోనే ఉందన్నారు. మీ అలవాట్లు, జీవనశైలిలో మార్పు ద్వారానే వ్యాధి వ్యాప్తిని పూర్తిస్థాయిలో అరికట్టగలమన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని, శారీరక శ్రమ ఎంతో ఉపయుక్తమన్నారు. ప్రజలు చైతన్యవంతులై క్యాన్సర్ మహమ్మారిని సమాజం నుంచి పారదోలాలన్నారు. ఎన్నో ప్రమాదకరమైన రోగాలు, వ్యాధులు, వైరస్ లతో మానవజాతి ఇబ్బందులు పడినప్పటికీ సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. దుర్వ్యసనాలు, మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లు, నిర్లిప్తత, అవగాహన లోపంతో ప్రజలు క్యాన్సర్ కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాధి నివారణకు పూర్తిస్థాయిలో మందులు లేనందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జీవనయానంలో మార్పుల కొరకు ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. వ్యాయామం చేస్తూ, సమతుల్యమైన ఆహారం తీసుకుంటే మానవ మనుగడలో వ్యాధులను అధిగమించవచ్చన్నారు. సర్వసాధారణంగా ప్రజలలో అధిక సంఖ్యలో నమోదయ్యే బిపి, షుగర్ వ్యాధులనుంచి బయటపడవచ్చన్నారు. నేటి యువత దేశం, సమాజానికి ఉపయోగపడేలా క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. క్యాన్సర్ రాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి, మంచి ఆహారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, మహిళా, శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమా, డి ఆర్ డి ఎ పీడీ పద్మ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ నారాయణ భట్టు, ఎన్ సి డి సి.డి. డాక్టర్ సౌజన్య, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**రెంటచింతల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** తిరునాళ్ల వేడుకకు స్వగ్రామం రెంటచింతలకు వచ్చిన యువకుడు కుటుంబీకులు, బంధుమిత్రులతో సరదాగా గడిపి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గుంటూరులో నివాసం ఉంటున్న బాపనపల్లి నాగసురేంద్ర (32) తిరునాళ్ల వేడుకలో పాల్గొనేందుకు స్వగ్రామమైన రెంటచింతలకు ఫిబ్రవరి 1న వచ్చి తల్లిదండ్రులు, బంధుమిత్రులతో సరదాగా గడిపాడు. వేడుకల అనంతరం కుటుంబీకులకు వీడ్కోలు చెప్పి స్నేహితుడిని ఎక్కించుకుని మోటారుబైక్‌పై తిరుగు ప్రయాణం చేయగా దాచేపల్లి వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై ఉన్న స్నేహితుడు మాదాను సాగర్‌బాబు రక్తసిక్తమై తీవ్రగాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడిని నరసరావుపేట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గుంటూరులో ఓ షిపింగ్‌మాల్‌లో పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంపై దాచేపల్లి ఎస్సై పాపారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## రాష్ట్రస్థాయి పోటీల్లో కారంపూడి బ్రహ్మనాయుడు విద్యార్థుల హవా

**కారంపూడి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో కారంపూడి బ్రహ్మనాయుడు ఉన్నత పాఠశాల విద్యార్థులు హవా చాటారు. బాలమహోత్సవం సందర్భంగా జనవరి 31 నుంచి ఫిబ్రవరి 1 వరకు వడ్డమూడి విజ్ఞాన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-14, అండర్-17 ఖోఖో బాలుర విభాగాల్లో రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, కప్స్ హెచ్ఎం అనంత శివ అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జె.శ్రీనివాసరావు, స్వర్ణరాజు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గురజాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** స్టైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మంగళవారం పట్టణంలోని శ్రీపాపాబేశ్వర అమ్మవారి ఆలయంలో అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి మంగళవారం అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రమణశుక్లా అన్నదానం సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాథం, బండి రవి, కనకం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## 9న ఉచిత కంటి వైద్య శిబిరం

**గురజాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో ఈనెల 9వ తేదీన ఉచిత కంటి శుక్లముల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ చల్లగుండ్ల శ్రీనివాస్ తెలిపారు. పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యాన ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మాచర్లలో బీసీలకు అన్యాయం

### - బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రష కార్యదర్శి గుండాల సైదులు



**మాచర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మాచర్లలో బీసీలకు అన్యాయం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు అన్నారు. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవిని బీసీలకు కేటాయించగా ఓసీ సామాజిక వర్గాలు అనుభవిస్తూ, బీసీలను అవహేళన చేస్తున్నార న్నారు. 16 మంది బీసీ కౌన్సిలర్లు ఉండగా ఐడబ్ల్యూ నెపంతో ఇన్‌చార్జిలమంటూ ఛైర్మన్ పదవిని అనుభవిస్తున్నారన్నారు. పట్టణ అభివృద్ధికి వచ్చిన డబ్బులను దుర్వినియోగం చేశారన్నారు. రాజకీయ నేతలకు కొమ్ము కాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీలకు కేటాయించిన ఛైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 10న రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు సైదులు తెలిపారు. ఈ మేరకు పురపాలక సంఘ కమిషనర్ వేణుబాబుకు ఫిర్యాదును అందజేశారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## ఏజీపీ ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావుకు ఘన సన్మానం



**వినుకొండ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ఏపీజీగా నియమితులైన న్యాయవాది ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావును ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ 1104 నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఎస్ఎంవి నాయుడు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, న్యాయవాది నక్కా రమణారావు, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి: పట్టణ సీఐ ప్రభాకరరావు



**మాచర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మాచర్ల పట్టణ సీఐ పచ్చిపాల ప్రభాకరరావు అన్నారు. డ్రైవర్లు రహదారి భద్రతా నియమాలు పాటించాలన్నారు. వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నో హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. సోమవారం రాత్రి పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పలు వాహనాలను పట్టణ ఎస్సై సంధ్యారాణి ఆధ్వరనయంలో తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా రథసప్తమి వేడుకలు



**వినుకొండ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు గల శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రధాన అర్చకులు శ్రావణకుమార్, పట్టణ పురోహితులు యడవల్లి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఊరేగింపు కార్యక్రమ ం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బంగారయ్య, సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బయ్య, ట్రెజరర్ కాళ్ళ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్లాస్టిక్ కవర్లను విడనాడాలి: మున్సిపల్ చైర్మన్

**మాచర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లను విడనాడి బయో ప్రొడక్ట్ క్యారీ బ్యాగులకు వినియోగించాలని మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జరిగిన కార్యక్రయంలో ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడటంతో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. 120 మైక్రాన్లకంటే తక్కువ మందమైన ప్లాస్టిక్ కవర్లు భూమిలో కలిసిపోవన్నారు. తద్వారా పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. భూమి వేడెక్కి పర్యావరణ అసమతుల్యం ఏర్పడుందన్నారు. కావున పట్టణ ప్రజలు ప్లాస్టిక్ కవర్లను విడనాడి, పర్యావరణ హితమైన సంచులను వినియోగించాలని పిలుపునిచ్చారు. దుకాణదారులు, వ్యాపారుల వద్ద ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినులపై కర్రతో విచక్షణారహితంగా ప్రిన్సిపల్ దాడి

### -విచారణ చేపట్టిన అధికారులు

**రెంటచింతల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** క్రమశిక్షణ పేరుతో విద్యార్థినులపై కర్రతో విచక్షణా రహితంగా దాడి చేసి వాతలు పడేలా కొట్టిన కేజీబీవీ ప్రిన్సిపల్ చర్యను నిరసిస్తూ బాలికల తల్లిదండ్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గోలి గ్రామానికి చెందిన విద్యార్థినుల అక్కబావ మిట్టగుడిపాడు గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలకు సాయంత్రం వెళ్లగా, వారికి ఫోన్ రావడంతో పాఠశాలలోని టెర్రస్ పైకి వెళ్లి ఫోన్లో మాట్లాడటం పాఠశాల ప్రిన్సిపల్ రాజకుమారికి ఆగ్రహం కలిగించింది. వారు పాఠశాల వదిలి వెళ్లిన తర్వాత ఆ బాలికలను క్రమశిక్షణ పేరుతో ప్రిన్సిపల్ విచక్షణారహితంగా కొట్టింది. సదరు బాలికల తల్లిదండ్రులు ఆనందబాబు, యేసుమణిలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా జీసీడీఓ రేవతి, సత్తెనపల్లి డిప్యూటీ ఈఓ యేసుబాబు, ఎంఈఓ శివనాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పాఠశాలకు వెళ్లి బాలికలను పరామర్శించి విచారణ చేపట్టారు.



## గుండ్లకమ్మ వాగులో పడి మహిళ మృతి



**నూజెండ్ల,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు మహిళ గుండ్లకమ్మవాగులో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. సంఘటన వివరాల మేరకు పాతనాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మరియమ్మ అనే మహిళ గేదెలు తోలుకొని వాగు వద్దకు వెళ్లింది. గేదెలు అవతలి ఒడ్డుకు వెళ్లడంతో వాటని తోలుకొని రావడానికి మరియమ్మ వాగులోకి దిగగా గుంతల్లో పడి మృతి చెందింది.

## గ్రామ రెవెన్యూ మండల కమిటీ ఎంపిక



**వెల్దుర్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ మండల కమిటీ ఎన్నిక వెల్దుర్తిలో మంగళవారం జరిగింది. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికలో వెల్దుర్తి మండల వీఆర్వోలు మూకుమ్మడిగా బూసి మల్లికార్జునరెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఎ స్.కొండలరావు, సంయుక్త కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు, కోశాధికారిగా దుర్గాభవానిలు ఎన్నికయ్యారు. మండల కమిటీ సభ్యుల ఎంపికను వీఆర్వోలు ఏకగ్రీవంగా ఎన్నుకుని తీర్మానం చేశారు. ఎన్నికల అధికారిగా గురజాల రెవెన్యూ డివవిజన్ అధ్యక్షుడు వ్యవహరించారు. కార్యక్రమంలో వెల్దుర్తి మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## కందిచేను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



**విజయపురిసౌత్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** చేతికందివచ్చిన రెండెకరాల కంది పంటను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన ఘటన మాచర్ల మండలం హస్నాబాద్‌తండాలో మంగళవారం జరిగింది. బాధితుడు కేతావత్ రతన్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. రెండు ఎకరాలు కంది సాగు చేసినట్లు చెప్పారు. కంది చేను చేతికి రావడంతో కోత కోసి కట్టలు వేశాడు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు కంది చేనుకు నిప్పు పెట్టడంతో గమనించిన బాధితుడు మాచర్ల ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేసి ఆర్పే ప్రయత్నం చేశాడు. విజయపురిసౌత్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై షేక్ మహమ్మద్ షఫీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు కేతావత్ రతన్‌నాయక్ తెలిపారు.

## ప్యాపర్రు, మోపర్రు సచివాలయాలను పరిశీలించిన ఎంపిడిఓ



**అమృతలూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పంచాయతీ, సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఇన్‌టైమ్‌లో అటిండెన్స్ వేయాలని ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ సిబ్బందికి తెలిపారు. మండలంలోని ప్యావర్రు, మోపర్రు గ్రామ సచివాలయాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మారుతీ శేషమాంబ సర్వే, అటిండెన్స్, పిఎసిఎస్, హౌస్‌హోల్డ్ సర్వే రిజిస్టర్లను పరిశీలించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రజాలకు సిబ్బంది అందుబాటులో ఉంటూ గ్రామాల్లో ఎమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. పరిశీలనలో పంచాయతీ కార్యదర్శులు భాగ్యరాజు, ప్రసాద్ ఉన్నారు.

## క్యాన్సర్‌పై విద్యార్థినుల అవగాహనా ర్యాలీ

విజయపురిసౌత్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని స్థానిక బాలయోగి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ మేరీ మంజుల అన్నారు. మంగళవారం క్యాన్సర్‌డే సందర్భంగా పాఠశాల విద్యార్థినులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేరీ మంజుల మీట్లాడుతూ క్యాన్సర్‌ను నయం చేసే వైద్యం అందుబాటులో ఉందన్నారు. ప్రతిఒక్కరూ ధైర్యంతో క్యాన్సర్‌ను జయించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను వ్యతిరేకించాలి

### -హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణకుమారి

**పిడుగురాళ్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** సమాజంలో బాల్య వివాహాలను వ్యతిరేకించాల్సిన



బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కానూరి కృష్ణకుమారి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యాన బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కృష్ణకుమారి బాల్య వివాహాల వలన కలిగే దుష్పరిణామాలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టే సమయంలో ఎదురయ్యే సమస్యలను స్థానిక పోలీసు, రెవెన్యూ, ఐసీడీఎస్, ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి వారి సహాయం పొందాలన్నారు. ఈ సమావేశంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షురాలు షేక్ నూర్జహాన్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ప్రిన్సిపాల్ వనజ, ఏఎన్ఎం ఉష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న జొన్న పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### - జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు



**కొల్లిపర,పిబ్రవరి 4 ప్రభాతవార్త:** మొక్కజొన్న..జొన్న పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి నున్నా వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని శిరిపురం.కొల్లిపర పంట పొలాలలో వ్యవసాయాధికారులు ఈ క్రాప్ నమోదుతో పాటు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కత్తెర..కాండం తొలుచు పురుగు నివారణకు ఎకరానికి ఇమమేక్టిన్ బెంజాయట్ 200 గ్రాములను పిచికారి చేసి నివారించుకోవాలన్నారు.నీటి తడులు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో వ్యవసాయాధికారి వెంకట్రావు,వ్యవసాయ విస్తరణాధికారులు మురళి,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహా ప్రభంజనం శ్రీ శ్రీ మహాప్రస్థానం

**బాపట్ల,ఫిబ్రవరి04,ప్రభాతవార్త:** మహాప్రస్థానం మహా ప్రభంజనం శ్రీ శ్రీ మహాప్రస్థానం తెలుగు సాహిత్య రంగాన్ని కుదిపివేసిందనితెలుగువారిని కదిలించివేసిందని జిల్లా అదనపు ఎస్ పి. టి పి విఠలేశ్వర్ అన్నారు.మహాప్రస్థానం 75 వసంతాల సందర్భంగా శ్రీ శ్రీ సాహిత్య నిధి వారి ప్రచురించిన జ్వాలాతోరణం పుస్తకాన్ని మంగళవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు అధ్యక్షత వహించారు. జిల్లా అదనపు ఎస్ పి. టి పి విఠలేశ్వర్ పుస్తకా విష్కరణవిష్కరణ చేశారు.విజయవాడ శ్రీ శ్రీ సాహిత్య అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు మాట్లాడుతూ శ్రీ శ్రీ మహాప్రస్థానంలో అక్షరాలే కత్తులుగా, ఈటెలుగా మారి, బడబాగ్నిని రగులుస్తాయని పేదవాళ్ల కన్నీళ్లు తుడుస్తాయన్నారు.ఎందరికో స్వాంతన కలిగిస్తాయని అది భవిష్యత్తుకు మార్గదర్శనం చేస్తుంది.అటువంటి మహాప్రస్థానాన్ని నేటి యువత పఠించి,స్ఫూర్తి పొందడం ఎంతైనా అవసరం ఉందన్నారు.అనంతరం సభలో శ్రీ శ్రీ జాతీయ పురస్కార గ్రహీత అడుసుమిల్లి మల్లికార్జున ను అదనపు ఎస్ పి సత్కరించారు. కార్యక్రమంలో ఇంకా చిత్రకారుడు జీవి, ఉపాద్యాయులు ఎన్ రామకృష్ణ, అధ్యాపకులు అబ్దుల్ కలాం, గురజాల శ్రీనివాస రావు, ఇక్కుర్తి శ్రీనివాస్, పిన్నిబోయిన శ్రీమన్నారాయణ, మానవత కార్యదర్శి ఎం. ప్రసన్నాంజనేయలు, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు



**పిడుగురాళ్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండలంలోని శాంతినగర్ సమీపంలో మంగళవారం సాయంత్రం ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఇరువురికి గాయాలయ్యాయి. అదే సమయంలో పిడుగురాళ్ల సీఐ వెంకట్రావు, దాచేపల్లి సీఐ భాస్కర్‌రావులు నరసరావుపే ఎస్పీ కార్యాలయానికి వెళ్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదాన్ని గమనించి అటుగా వెళ్తున్న ఆటోలను నిలిపి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు గాయపడిన వారిని తరలించారు. సీఐలు కూడా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## శ్రీపంచముఖి వారాహీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కొల్లిపర,పిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపరలో శ్రీపంచముఖి వారాహీ విగ్రహా పునః ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని గత రెండు రోజులుగా ఆలయం ఎదుట అర్చకులు హోమాలతో వేదమంత్రోచ్ఛారణలతో మార్మోగింది.మంగళవారం పరమయోగి హర్షిత్ మహారాజ్ ఆద్వర్యంలో పండితులు పరమయోగి హర్షిత్ మహారాజ్ ఆద్వర్యంలో పండితులు కార్తీక్‌శర్మ, సాయిశర్మలు గణపతి,నవగ్రహపూజలు చేయటంతో పాటు రుద్రహోమాలు, మహాచండీ హోమం,వారాహీ హోమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయం తరపు నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారుల కసరత్తు



**కారంపూడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు స్థానిక తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండలంలో 1052 మంది పట్టభద్రులు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నిలకు కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూలులో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సిద్ధలింగమూర్తి, తహశీల్దారు వెంకటేశ్వర్లునాయక్, ఎంపీడీఓ జి.శ్రీనివాసరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి పాల్గొన్నారు.

## క్రీడల వలన మానసిక ఆరోగ్యం పెరుగుతుంది. : మురళీకృష్ణ



**మంగళగిరి,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** క్రీడల వలన విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యం పెరుగుతుందని,చైతన్య విద్యాసంస్థ ఏజిఎం మురళీకృష్ణ అన్నారు.మంగళగిరి షరాఫ్ బజార్‌లోని శ్రీచైతన్య పాఠశాల్లో మంగళవారం స్పోర్ట్ స్ డే ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మురళీకృష్ణ మాటా ్లడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో పాల్గొంటే వారి మెదడు చురుగ్గా పనిచేయడమే కాకపోటీతత్వం పెరుగుతుందన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఆర్.ఐ.రామారావు,ప్రిన్సిపాల్ కుక్కమళ్ళ వాసు,కోఆర్డినేటర్ కృష్ణవేణి లతో కలసి బహుమతులు అందజేశారు.ఇంకా కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంధులకు ,చిన్నారుల చిరు సహాయం



**పిట్టలవానిపాలెం,ఫిబ్రవరి04,ప్రభాతవార్త:** అంధ విద్యార్థులు మరియు అంద కళాకారుల కోసం విజేత విద్యాలయం చిన్నారుల ఆర్థిక సహాయం అందజేశారు.అంధ విద్యార్థులు మరియు కళాకారుల కోసం పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం విజేత విద్యాలయం చిన్నారులు తమ వంతుగా సమకూర్చిన సహాయం 90,799 రూపాయలను సంస్థ నిర్వాహకురాలు సుమకు చిన్నారులు అందజేశారు. నర్సరీ,ఎల్‌కేజి మరియు యుకెజీ తరగతుల్లో టాప్ 1,2,3 మరియు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు టాప్ 1,2,3 మరియు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు టాప్ 1,2,3 విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో జ్ఞాపికలు ప్రదానం చేశారు

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బందికి మెమోలు జారీ

**కారంపూడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మండలంలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న నలుగురు సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని పెదకొదమగుండ్ల, చినకొదమగుండ్ల, చినగార్లపాడు గ్రామాల్లో సచివాలయ సిబ్బంది రిజిస్టర్‌లో సంతకాలు చేసి సచివాలయంలోకి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పెద్దకొదమగుండ్ల గ్రామంలో వెటర్నరీ అసిస్టెంట్, చినకొదమగుండ్ల గ్రామంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్, చినగార్లపాడు గ్రామ సచివాలయంలో ఏఎన్ఎం, మహిళా పోలీసులకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు.

5-2Pg5.qxd:5-2Pg5.qxd 01/01/01 8:20 AM Page 1




# అంతరిక్షంలో ఏం జరుగుతోంది?

## మన నావిగేషన్ ఉపగ్రహం పనిచేస్తుందా! కూలిపోతుందా?

### భూకేంద్రాల నుంచి అలుపెరగకుండా శ్రమిస్తున్న శాస్త్రవేత్తలు

### ఇప్పటికీ అసలు కక్ష్యను చేరని ఎన్‌విఎస్-2



రాకెట్ ప్రయోగానికి ముందు క్లీన్ రూంలో నావిగేషన్ ఉపగ్రహానికి తుది పరీక్షలు చేస్తున్న దృశ్యం (ఫైల్)

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** భారత నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్2 ఇస్రో శాస్త్రవేత్తలను కంటికి కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఉపగ్రహం ప్రస్తుతం అంతరిక్షంలో పరిభ్రమించకుండా ఒక్కచోటనే ఉండిపోయినట్లు తెలుస్తోంది. నావిగేషన్ సేవల కోసం శ్రీహరికోట నుంచి గత నెల 29న జిఎస్‌ఎల్‌వి-ఎఫ్15 రాకెట్ ద్వారా 2,250 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్-02 ఉపగ్రహాన్ని ఇస్రో అంతరిక్షంలోకి చేర్చింది. సాధారణంగా నిర్ణీత కక్ష్యకు కొంచెం అటుఇటూ వెళ్లినప్పటికీ ఉపగ్రహంలోని లామ్‌ను మండించి ఖచ్చితమైన కక్ష్యకు చేరుస్తారు. ఈ వ్యవస్థ ఒక్క జిఎస్‌ఎల్‌వి రాకెట్లోనే ఉంటుంది. భూమి నుంచి కనీసం 36 వేల కిలోమీటర్ల జిఎస్‌ఓ ఆర్బిట్‌లో ఉపగ్రహం పనిచేయాల్సి రావడంతో లిక్విడ్ అపోజి మోటార్ (లామ్)ను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం ఈ లామ్ పనిచేయడం లేదు. దీనితో ఉపగ్రహంలోని త్రస్టర్లను మండించడానికి శాస్త్రవేత్తలు మరో ప్రయత్నం చేస్తున్నారు. బెంగళూరు సమీపంలోని హాసన్‌లో ఉన్న మాస్టర్ కంట్రోల్ ఫెసిలిటీ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని నియంత్రించే కార్యక్రమంలో ఉన్నారు. వాస్తవానికి 29న ప్రయోగించిన 100వ రాకెట్ ఈ ఉపగ్రహాన్ని క్షేమంగానే విడిచిపెట్టింది. గత నెల 30న అందులో సాంకేతిక లోపం తలెత్తింది. మొదటిసారి రైజింగ్ ఆపరేషన్ చేయాలనుకున్నప్పుడే లోపం శాస్త్రవేత్తలు గమనించినట్లు సమాచారం. మళ్లీ ఈనెల 1న రెండోసారి రేజింగ్ ఆపరేషన్ సమయాన ఉపగ్రహం పనితీరు సక్రమంగా లేదని గుర్తించారు. ఆక్సిడైజర్ పిఎల్‌కు అందిస్తే ఉపగ్రహం పూర్తిగా తమ అదుపులోకి వచ్చి అనుకున్న కక్ష్యకు చేరువై మిగిలిన నావిగేషన్ ఉపగ్రహాలతో కలిసి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అయితే అది సాధ్యమేనా అనే అనుమానాలు లేకపోలేదు. ఒకవేళ ఉపగ్రహం అక్కడే కదలకుండా ఉంటే అంతరిక్షంలో ఏదయినా ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదని కొందరు అంటున్నారు. ఈ ఉపగ్రహాన్ని వేరే ఉపగ్రహాలు ఢీకొనడం వంటి సంఘటనలు జరిగే అవకాశాన్ని కాదనలేక పోతున్నారు. అలాకాకుండా ఉపగ్రహాన్ని క్రమేణా భూవాతావరణంలోకి తీసుకొచ్చి ప్రమాదం తప్పించవచ్చన్నది ఒక ప్రయత్నంగా ఉంది. అయితే ఎన్‌విఎస్02 నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటిదాకా కావాల్సిన సమాచారం రాబట్టుకోవడం మాత్రమే చేస్తున్నారు. త్రస్టర్లను మండించలేకపోవడం, వృత్తాకార కక్ష్యకు ఉపగ్రహం చేరకపోవడం వలన కక్ష్యలో వచ్చే మార్పుల కారణంగా ఉపగ్రహం ముక్కలై మండిపోవడం జరుగుతుందన్నది ఒక వాదన. భవిష్యత్ తరం నావిక్ వ్యవస్థలో భాగంగా ఇస్రో ఇప్పటికే ఎన్‌విఎస్01ను ప్రయోగించి ఉంది. ఇది రెండవ ఉపగ్రహం. మరో మూడు ఇలాంటి ఉపగ్రహాలు ప్రయోగించి ఒక దానికొకటి సహకారంతో మన జిపిఎస్ సేవలు విస్తృతం చేయాలని శాస్త్రవేత్తలు నమ్మకం పెట్టుకొని దీన్ని ప్రయోగించారు. కనీసం రూ.300 కోట్లు వెచ్చించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఉపగ్రహం ఏదయినా అయితే మళ్లీ మరో నాలుగు ఉపగ్రహాలను రూపొందించాల్సిన అవసరం ఇస్రో శాస్త్రవేత్తలకు ఉంది. దానికి కొంత సమయాభావం పడుతుందని లెక్కలు వేస్తున్నారు. మొత్తంమీద పూర్తి స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ మనకు అందుబాటులోకి రావాలంటే ఈ ఉపగ్రహం పనితీరు మెరుగు పడాలని ప్రజలు కూడా ఆశిస్తున్నారు.

# విదేశీయులను వెంటనే పంపించేయండి



## అసోం ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అసోం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమంగా రాష్ట్రంలోకి వచ్చిన విదేశీయులను వెంటనే పంపివేయకుండా నిర్బంధ కేంద్రాల్లో నిరవధికంగా ఉంచడంపై మండిపడింది. వారిని స్వస్థలాలకు పంపడానికి ముహూర్తం కోసం ఎదురు చూస్తున్నారా అని ప్రశ్నించింది. నిర్బంధ కేంద్రాల్లో ఉంచిన 63 మందిని రెండు వారాల్లోగా పంపించేయాలని న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఎవరైనా దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవారని తెలిసినప్పుడు వారిని పంపివేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. నిర్బంధంలో ఉన్న విదేశీయులను వారి దేశాలకు పంపించమంటే వారి చిరునామా తెలియదని పేర్కొంటూ మీరు తరలింపు ప్రక్రియను ప్రారంభించడానికి నిరాకరిస్తున్నారు. అది మనం పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశంకాదు. అలాగే వారిని జీవితాంతం కేంద్రంలో ఉంచి పోషించలేం కదా వెంటనే వారిని వారి దేశాలకు తరలించండి. దానికి ఏమైనా ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా? అని సుప్రీంకోర్టుప్రశ్నించింది. అస్సాంలో ఉన్న అన్ని నిర్బంధ కేంద్రాల నుంచి ఇప్పటి వరకు ఎంత మందిని వారిదేశాలకు పంపించారన్న నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. అస్సాం సహా మరికొన్ని రాష్ట్రాల్లో అక్రమ వలసదారులు పెద్దఎత్తున పెరిగిపోవడంతో స్థానికుల్లో అభ ద్రతా భావంఅధికమవుతోంది. తమ వనరులు పొరుగు దేశస్తుల పాలవుతున్నాయని తాము మైనారిటీలుగా మారే ముప్పుందని వారు వాపోతున్నారు. వలసదారుల్లో కొందరు మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతూ దేశభద్రతకు ముప్పుగానూ పరిణమిస్తున్నారు. ఈనేపథ్యంలో అక్రమంగా రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్న వారిని తమ దేశాలకు పంపడంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన అత్యున్నత న్యాయస్థానం పై విధంగా స్పందించింది.

# మైయిటీలను రెచ్చగొడుతున్న సిఎం బీరేన్‌సింగ్

## సుప్రీంలో కుకీ మానవహక్కుల సంస్థ పిటిషన్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4:** మణిపూర్‌రాష్ట్రంలో జాతుల వైరాన్ని ముఖ్యమంత్రి బీరేన్‌సింగే రెచ్చగొడుతున్నారని దాఖలయిన పిటిషన్లపై విచారణకు ముందు సిఎఫ్ఎస్‌ఎల్ నివేదిక వచ్చిన తర్వాత నిర్ణయిస్తామని సుప్రీంకోర్టుప్రకటించింది. లీక్ అయిన ఆడియో టేపులను సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీకి పంపించామని, ఆ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌దేనా అని నిర్ధారించిన తర్వాత పిటిషన్ల విచారణపై నిర్ణయానికి వస్తామని చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌లతో కూడిన బెంచ్ ప్రకటించింది. సిఎఫ్ఎస్‌ఎల్ నివేదిక ఆరువారాల్లోపు సీల్డ్ కవర్‌లో అందచేయాలని ఆదేశించింది. పిటిషన్ విచారణను మార్చి 24వ తేదీకి వాయిదా వేసింది. తదుపరి వాయిదాకు ముందు ఈ కేసును మళ్లీ లిస్టింగ్ చేసుకోవాలని అప్పటికి సిఎఫ్ఎస్‌ఎల్ నివేదిక అందుతుందని న్యాయమూర్తులు వెల్లడించారు. కుకీ ఆధ్వర్యంలోని మానవహక్కుల ట్రస్టు ఈ ఆడియో టేపులపై స్వతంత్ర విచారణ జరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసింది. విచారణలో భారత సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా మణిపూర్ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. పిటిషనర్ వేర్పాటువాద ఆలోచనలతో ప్రత్యేక సిద్ధాంతాలను అమలుచేసదిగా ఆతని వైఖరి ఉందని వాదించారు. అంతేకాకుండా సుప్రీంకోర్టు నియమించిన జడ్జిల ప్యానెల్ కూడా ఇలాంటి సంఘటనలను ప్రస్తావిస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. మణిపూర్‌లో ఈ రావణకాష్టం అలాగే కొనసాగేందుకు ఈ తెగలు కృషిచేస్తున్నాయని కలవరం వ్యక్తంచేసిన అంశాన్ని గుర్తు చేసారు. కోర్టుముందుంచిన ఆడియో టేపులపై సిఎఫ్‌ఎస్‌ఎల్ నివేదిక వచ్చాకగాని నిర్ణయానికి రాలేమని అన్నారు. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ ఈ ఆడియో టేప్‌లను ఒక ప్రైవేటు ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబ్ ట్రూత్ ల్యాబ్స్ విశ్లేషించిందని 93శాతం ఈ స్వరం ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌కు చెందినదిగానే వెల్లడించినట్లు గుర్తుచేసారు. ప్రభుత్వ సంస్థల నివేదిక కంటే ట్రూత్‌ల్యాబ్ నివేదిక హేతుబద్ధంగా ఉంటుందని ప్రశాంత్‌భూషణ్ చెప్పారు. కుకీ గ్రూప్ సంస్థ తన పిటిషన్‌లోకోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని ఆడియో క్లిప్‌లపై సత్వర విచారణచేయాలని కోరింది. క్రైస్తవులు ఎక్కువగా ఉన్న కుకీలకు, హిందూత్వం ఎక్కువ తీసుకున్న మైయిటీ కులస్తులమధ్య జాతులవైరం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్‌యూనియన్ ఆఫ్ మణిపూర్ (ఆట్సుమ్) 2023 మే 3వ తేదీ నిర్వహించిన ర్యాలీ అనంతరం ఈ ఉద్రిక్తతలు చెలరేగాయి. 2023మేనెలనుంచి కూడా మణిపూర్‌లో ఉద్రిక్తతలు పెరిగిపోయాయి. కేంద్ర ప్రభుత్వం పారామిలిటరీ దళాలను పంపించి పరిస్థితిని అదుపు చేస్తున్నా ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

# రాహుల్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపైజరిగిన చర్చలప్రారంభంలో రాహుల్‌చేసిన ప్రసంగం సభాహక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు విజ్ఞప్తి చేసారు. రాహుల్‌గాంధీ పార్లమెంటులో స్వయంగా చైనీ దళాలు భారత గడ్డపై ఉన్నాయని ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిరెన్ రిజిజు తీవ్రంగా స్పందిస్తూ రాహుల్ అబద్ధాలు వల్లెవేస్తున్నారంటూ పెద్దపెట్టున నినాదాలుచేసారు. రాహుల్ ప్రసంగంలో చరిత్రాత్మక అంశాలను విస్మరించారని, మన దేశాన్ని అపహాస్యం చేసారని, భారత గణతంత్ర వ్యవస్థను కించపరిచారంటూ దూబే తన లేఖలో స్పీకర్‌కు వివరించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలుతెలిపే అంశంపై ప్రసంగించిన రాహుల్ తన ప్రసంగంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కారు, ప్రధాని మోడీపై ధ్వజమెత్తారు. ఉత్పత్తిరంగాన్ని నిర్వీర్యం చేసారని, మేకిన్ ఇండియా కార్యాచరణ మంచిదే అయినా భారత్ వినియోగించుకోలేకపోయిందని, అందుకు బాధ్యత ప్రధాని మోడీదేనని అన్నారు. అంతేకాకుండా చైనా దళాలు భారత గడ్డపైకి ప్రవేశించడానికి కూడా ప్రధాని మోడీయే బాధ్యుడనితెలిపారు. కాంగ్రెస్ నాయకుడు బోగస్ వార్తలనుప్రచారంచేస్తున్నారని ఇలాంటి అసంబద్ధ వాదనలు, భావజాలం, భాషను ఇకపై వాడకూడదని గుర్తుచేస్తున్నామని మంత్రి కిరెన్ రిజిజు అన్నారు. ఆ తర్వాత స్పీకర్ ఓంబిర్లాను కలిసి గాంధీ వ్యాఖ్యలకు ఆధారాలు చూపించాలని డిమాండ్ చేసారు. అంతేకాకుండా బిజెపి ఎంపిలు గాంధీపై సభాహక్కుల నోటీస్ ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. సాక్ష్యాధారాలు చూపించకపోతే హక్కుల ఉల్లంఘననోటీస్ తప్పదని వారంటున్నారు. పార్లమెంటను తప్పుదోవ పట్టించేవిధంగా వ్యవహరించినసభ్యులపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు జారీచేసే హక్కు పార్టీ ఎంపిలకు ఉంటుంది. పార్లమెంటులో ప్రసంగిస్తూ రాహుల్ గాంధీ నిరుద్యోగం అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఉత్పత్తిరంగ ఉద్యోగాలను చైనాకు అప్పగించేసామని, చైనా దళాలు మనభూభాగంలోని 4వేల కిలోమీటర్ల లోపలికి చొచ్చుకువచ్చాయని ఆరోపించారు. మేకిన్‌ఇండియా విఫలం కావడంతోనే చైనా మన భూభాగంలోకి వచ్చేస్తోందని ఉత్పత్తిరంగానికి కూడా చైనాకు అప్పగిస్తున్నామని ఆయన ఆరోపించారు.



# నేడు మహాకుంభ మేళాకు ప్రధాని మోడీ

## త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 5న ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి చెప్పినట్లు సమాచారం. బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళతారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళతారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయలుదేరుతారు అని సదరు సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించినట్లు సమాచారం. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోడీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ప్రధాని వెంట యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉండనున్నారట. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోడీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144యేళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

# తొక్కిసలాట పెద్ద సంఘట కాదు..అనుకోకుండా జరిగిన దుర్ఘటన

## అయోధ్య ఎంపి హేమమాలిని



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మహాకుంభ్‌నగర్‌లో జరిగిన తొక్కిసలాట పెద్ద సంఘటన ఏమీ కాదని అనుకోకుండా జరిగిన సంఘటన అని దురదృష్టకరమని అన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మహాకుంభ్‌మేళాకు భారీ ఏర్పాట్లు చేసారని ఇంత పెద్దఎత్తున జరిగిన ఆధ్యాత్మికమేళాలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, ఈ తొక్కిసలాట అనుకోకుండా జరిగిందని, దేశవిదేశాలనుంచి అనేకమంది వస్తున్నారని, లక్షలాదిగా వస్తున్న భక్తులను అదుపు చేయడం కూడా ఒకదశలో కష్టమే అవుతుందని అయోధ్య ఎంపి అన్నారు. ప్రతిపక్షసభ్యులు చేస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. వాస్తవంగా మృతులసంఖ్యను యుపి ప్రభుత్వం దాచిపెడుతుందన్న వాదనలపై ఆమె స్పందిస్తూ వాళ్లు ఏదనుకుంటూ అదే చెపుతుంటారని, తప్పుడు వార్తలు ప్రచారంచేయడం వారి నైజమని ఆమె విమర్శించారు. గతవారంలోనే హేమమాలిని త్రివేణి సంగమంలో పవిత్రస్నానం చేసారు. తనకు లభించిన అదృష్టమని, త్రివేణి సంగమంలోస్నానంచేయడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె అన్నారు. అయితే హేమమాలిని వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి తారిక్ అన్వర్ స్పందించారు. యుపిలోని కతిహార్‌కు చెందిన ఈ ఎంపి హేమమాలినికి ఇలాంటి తొక్కిసలాటలపై అవగాహన లేదని అన్నారు. ఆమె మహాకుంభ్‌మేళకు వెళ్లినపుడు ఆమెకు విఐపి మర్యాదలు అందాయని, అధికారులు మొత్తం విఐపిల మర్యాదల్లో మునిగి తేలుతున్నారని,క్షేత్రస్థాయిలో సామాన్యుల బాధలు వారికి ఎలా తెలుస్తాయని అన్నారు. ఇదొక పెద్ద సంఘటన కానేకాదని ఆమె చెప్పడం బాధితులపట్ల ఆమెకున్న వైఖరిని స్పష్టం చేస్తుందని విమర్శించారు.

# ట్రంప్ చర్యకు చైనా ప్రతిచర్య



## దిగుమతులపై సుంకాలు పెంచిన జిన్‌పింగ్

### భయాలు రేకెత్తిస్తోన్న ఇరు దేశాల వాణిజ్య యుద్ధం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధానికి చైనా నుంచి బలమైన ప్రతిస్పందన వచ్చింది. చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ కార్య నిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేయగా.. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గు, లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్‌లపై 15 శాతం సుంకాలు విధిస్తున్నట్లు చైనా ప్రకటించింది. చమురు, వ్యవసాయ పరికరాలపై ఆ టారిఫ్ 10 శాతం ఉంటుందని స్పష్టం చేసింది. టంగ్‌స్టన్ సంబంధిత పదార్థాల ఎగుమతులపై నియంత్రణ విధించింది. పివిహెచ్ కార్పొరేషన్, ఇల్యూమినా ఇంక్ వంటి అమెరికా సంస్థలను విశ్వసనీయత లేని వాటి జాబితాలో చేర్చింది.

ఇదేగాకుండా అనైతిక వ్యాపార పద్ధతులు అవలంబిస్తున్న అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం గూగుల్‌పైనా చైనా విచారణ జరపనుంది. ఈ రెండు పెద్ద దేశాలు ఒకదానిపై ఒకటి సుంకాలు విధించుకోవడంతో ట్రేడ్ వార్ భయాలు మొదలయ్యాయి. ఇప్పటికే చైనా కరెన్సీ యువాన్ విలువ పతనమైంది. ఆ ప్రభావం ఇతర దేశాల కరెన్సీలపైనా పడింది. ఆస్ట్రేలియా డాలర్, న్యూజిలాండ్ డాలర్ విలువలు పడిపోయాయి. ట్రంప్ సుంకాలు విధించడంపై ఇప్పటికే చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండపడింది. దాన్ని డబ్ల్యుటిఓలో సవాల్ చేస్తామని ప్రకటించింది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులు కాపాడుకోవ డానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

తాజాగా సుంకాల రూపంలో కౌంటర్ ఇచ్చింది. ఇదిలా ఉంటే ముందు నుంచీ హెచ్చరిస్తున్నట్లుగానే తమ పొరుగుదేశాలైన మెక్సికో, కెనడాలతోపాటు చైనాపైనా ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు. దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున టారిఫ్ విధించారు.

అయితే ఈ రెండు దేశాల విషయంలో తర్వాత ట్రంప్ కాస్త ఉపశమనం కల్పించారు. ఇరు దేశాలల అధినేతలు అమెరికా సరిహద్దుల వెంట భద్రతను కట్టుదిట్టం చేస్తామని హామీ ఇవ్వడంతో టారిఫ్‌ల అమలును నెల రోజుల పాటు నిలిపివేశారు.

# మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మెమోరియల్‌కు స్థలం కేటాయించిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ డిసెంబర్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన స్మారకం ఏర్పాటుకోసం కేంద్రం భూమి కేటాయించిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్మారకం కోసం ఇచ్చిన స్థలం పక్కనే ఉన్న ఈ భూమిని సింగ్ కుటుంబ సభ్యులకు ఇచ్చిందని పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ కోసం సింగ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ కోసం ప్రభుత్వం వేచి చూస్తోందని మీడియా కథనాలు తెలిపాయి. ఒకసారి



అది ఏర్పాటైన తర్వాత ఆ స్థలాన్ని అప్పగించనుంది. అంతేకాకుండా నిర్మాణం నిమిత్తం రూ.25 లక్షలు ఇవ్వనుంది. ఢిల్లీలోని రాజ్ ఘాట్ ప్రాంగణంలోని రాష్ట్రీయ సమితి కాంప్లెక్స్‌లో ప్రణబ్‌ముఖర్జీ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. ఈ విషయాన్ని గత నెల ఆయన కుమార్తె శర్మిష్ట ముఖర్జీ ధృవీకరించారు. కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఢిల్లీ సిఎం అతిశిపై పోలీసుల ఎఫ్‌ఐఆర్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్దిగంటల్లో పోలింగ్‌ప్రారంభం అవుతున్న తరుణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ ఎమ్మెల్యే అతిషి మొర్లేనాపై పోలీసులు కేసునమోదు చేసారు. ఆమె కల్కాజీ అసెంబ్లీస్థానంనుంచి పోటీచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించారంటూ ఆమెపై ఢిల్లీపోలీసులు కేసునమోదు చేసారు. స్థానిక గోవింద్‌పూరి పోలీస్‌స్టేషన్‌లో ఢిల్లీసీఎం అతిశిపై పలు సెక్షన్లకింద కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు సాగుతోందని పోలీస్ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫతేసింగ్ మార్గ్‌లో ఆప్ అభ్యర్థి అతిషి 50నుంచి 70 మంది మద్దతు దారులతోపాటు పది వాహనాలతో కనిపించడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆప్రాంతాన్ని ఖాళీ చేయాలని పోలీ సులు ఆదేశించారు. కానీ ఆ అధికారిని తన విధులు నిర్వర్తించకుండా అడ్డుకున్నారని పోలీ సులు వాదిస్తున్నారు. మరోవైపు సీఎం అతిశి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. బిజెపి అభ్యర్థిరమేష్ బిదూరి తోపాటు వాళ్లకుటుంబ సభ్యులు బహిరంగంగా దాడులకు దిగుతున్నారని విమర్శించారు. వీరిపై ఎన్నికల సంగం ఎలాంటి చర్యలు చేపట్టదన్నారు. ఆ క్రమంలో ఎన్నికల కమిషన్‌పై ఆమె విమర్శలు గుప్పించారు.

# చిన్నారి మాటలకు ఫిదా అయిన మంత్రి..

# అంగన్‌వాడీ మెనూలో మార్పులు



**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** బుజ్జిబుజ్జి మాటలతో ఓ చిన్నారి చేసిన రిక్వెస్ట్ నెట్టింట్లో వైరల్‌గా మారింది. ఇది కాస్త మంత్రి దృష్టికి చేరడంతో ఆమె స్పందించారు. దానిని ఆమె ఫేస్‌బుక్‌లో షేర్ చేశారు. అంగన్వాడీలో ఉప్మాకు బదులు బిర్యానీ, చికెన్ ఫ్రై కావాలి అని కేరళకు చెందిన శంకు అనే చిన్నారి తన తల్లిని అడుగుతున్న వీడియో ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టింది. ఇంట్లో బిర్యానీ తింటూ పిల్లాడు ఈ కోరిక కోరాడు. ఆ ముద్దుముద్దు మాటలను తల్లి వీడియో తీసి, పోస్ట్ చేయడంతో అది వైరల్ అయింది. ఇది కాస్త మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వీణా జార్జ్ దృష్టికి చేరింది. దానిని ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశారు. ఇప్పుడు పెడుతున్న ఆహారాన్ని ఒకసారి పరిశీలిస్తాం. పోషకాహారం అందేలా ప్రస్తుతం వివిధ రకాల పదార్థాలను అందిస్తున్నాం. ఈ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ ద్వారా గుడ్లు, పాలు అందించే పథకం విజయవంతంగా అమలవుతోంది అని మంత్రి మాటాడారు. ఇక శంకు వీడియోను చూసి నెటిజన్లు ముచ్చటపడ్డారు. అంగన్వాడీ పిల్లలకు మరింత మెరుగైన ఆహారం అందించాలని కోరారు.

# శీఘ్రంగా అణుబాంబు తయారీపై ఇరాన్ సైంటిస్టుల దృష్టి

**టెహ్రాన్, ఫిబ్రవరి 4:** ఇరాన్ ప్రభుత్వం అణుబాంబు తయారుచేయాలనుకోవాలనే దానిని సిద్ధం చేసేందుకు ఉన్న మార్గాలను అక్కడి శాస్త్రవేత్తలు రహస్య యత్నాలు మొదలుపెట్టారు. ఈ విషయాన్ని అమెరికా ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టినట్లు ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది. దేశ నాయకత్వం నుంచి అణుబాంబు తయారీకి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే అందుబాటులో ఉన్న యూరేనియం నిల్వలతో కొనిన నెలల్లోనే దానిని సిద్ధం చేసేలా ప్రణాళిక వేస్తున్నారు. ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని బైడెన్ అధికారంలో ఉన్నప్పుడే సేకరించారు. తాజాగా ఇప్పుడు ట్రంప్ కార్యవర్గంతో కూడా దీనిని పంచుకొన్నారు.

ఇటీవల సిరియా, పాలస్తీనా, లెబనాన్‌లో చోటు చేసుకొన్న పరిణామాలతో పశ్చిమాసియాలో ఇరాన్ పట్టు సడలిపోయింది. దానిని పరోక్ష బలగాలను ఇజ్రాయెల్, అమెరికా మద్దతుతో సిరియా తిరుగుబాటుదారులు అణచివేశారు. ఇజ్రాయెల్ క్షిపణి, వైమానిక దాడులతో ఆయుధ తయారీ సామర్థ్యం కూడా దెబ్బతిన్నది.



మరోవైపు ట్రంప్ అధికారం చేపట్టిన వెంటనే ఇజ్రాయెల్‌లో నెతన్యాహును బలోపేతం చేశారు. ఇక ఇరాన్ కూడా బాంబుగ్రేడు యూరేనియంను ఉత్పత్తి చేసే దిశగా తన సంట్రిఫ్యూజ్ లో మార్పులు చేసి 60 శాతం వరకు శుద్ధి చేస్తోందని అంతర్జాతీయ అణుశక్తి చెబుతోంది. పౌర అణు అవసరాల కోసం ఏ దేశం కూడా ఆ స్థాయిలో యూరేనియంను శుద్ధి చేయదని చెబుతున్నారు.

వాస్తవానికి ఒక అణుబాంబు తయారీకి 42 కిలోలు 90 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంటే సరిపోతుంది. ప్రస్తుతం ఇరాన్ వద్ద 200 కిలోల మేరకు 60 శాతం శుద్ధి చేసిన యూరేనియం ఉంది. గత వారం ఇరాన్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ తమ అణు స్థావరాలపై దాడులు చేస్తే చాలా వేగంగా, బలంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇది ఆలౌట్ వార్‌కు దారి తీస్తుందని పేర్కొన్నారు.

# టెక్సాస్ నుంచి వలసదారుల విమానం..

# స్వదేశానికి 205 మంది భారతీయులు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** అక్రమ వలసదారులపై అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి కఠినంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ సాగుతోంది. ఈ క్రమంలో అమెరికాకు అక్రమంగా వలసవెళ్లిన భారతీయులను విమానంలో వెనక్కి తరలిస్తున్నారు. ఇప్పటికే ఓ విమానం భారత్‌కు బయల్దేరింది. అందులో 205 మంది భారతీయులు ఉన్నారని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఆ విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకుంటుందని తెలుస్తోంది.

సి-17 యుఎస్ ఎయిర్‌క్రాఫ్ట్ వీరిని తరలిస్తోంది. భారత్‌కు చేరుకోవాడానికి 24 గంటలు పడుతుందని అంచనా. అక్రమ వలసదారులపై అమెరికా అనుసరిస్తున్న విధానాలపై ఇప్పటికే భారత్ తన స్పందనను తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. త్వరలో ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారని తెలుస్తోంది. ఈ తరుణంలో అక్రమంగా వలస వెళ్లిన భారతీయుల తొలి విడత తరలింపు జరుగుతోంది.

05 - 02 Pg6exHMNWJQE.qxd:05 - 02 Pg6exHMNWJQE.qxd 01/01/01 9:41 AM Page 1



# అనూహ్యరాజకీయ పరిణామాల నడుమ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో కూటమి పట్టు

## -26ఓట్లతో డిప్యూటీ మేయర్‌గా టిడిపి కార్పొరేటర్ మునికృష్ణ



డిప్యూటీ మేయర్ మునికృష్ణ

**తిరుపతి,ఫిబ్రవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** వారంరోజులుగా వైసిపి కార్పొరేటర్లలో నెలకొన్న ఆధిపత్యపోరు...సందిగ్ధత...సమన్వయంతో నడిపించలేని అనైక్యత చివరకు 35వ డివిజన్ ఒకేఒక టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ రెండవ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. అంచనాలు తారుమారుచేస్తూ వైసిపి కార్పొరేటర్లు ఆరునెలలముందునుండే కూటమిపార్టీల చెంతన చేరడంతో మంగళవారం ఉదయం జరిగిన డిప్యూటీ మేయర్ ఎన్నికకు ముందే నాటకీయ పరిణామాలతో ఏకంగా 25మంది వైసిపి కార్పొరేటర్లు కూటమిపార్టీకి మద్దతు తెలపడంతో టిడిపి పాగా వేసినట్లయింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో 50మంది కార్పొరేటర్లుఉండగా ఒక డివిజన్‌లో 2021లో ఎన్నికలు వాయిదాపడ్డాయి. ఏడాదిన్నరక్రిందట 24వ డివిజన్ వైసిపి కార్పొరేటర్ హనుమంతునాయక్ మరణంతో ఖాళీఅయ్యింది. గత ఏడాది మార్చిలో ఎన్నికల నేపథ్యంలో 4వడివిజన్ కార్పొరేటర్(పూర్వ డిప్యూటీ మేయర్)భూమన అభినయ్‌రెడ్డి రాజీనామా చేశారు. 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ ఒక్కొడే గతంలోనూ టిడిపి నుండి ఎన్నికైన వాడే. గత నాలుగేళ్ళలో ఆయన కౌన్సిల్‌లో ఎదుర్కొన్న పరాభవాలు, అనుభవాలు, చేదు సంఘటనలు ఇప్పుడు ఆయనకు కలిసొచ్చిన అవకాశంగా డిప్యూటీ మేయర్ పదవిని అందుకునేలా చేసిందనేది కూటమికి మద్దతుగా నిలిచిన 25మంది వైసిపి కార్పొరేటర్లు వాదన వినిపించడం విశేషం. 47మంది కార్పొరేటర్లు బలమున్న తిరుపతి నగరపాలక కౌన్సిల్‌లో వైసిపి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి(వైసిపి), తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు(జనసేన), ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం(వైసిపి) ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్నారు. మంగళవారం ఉదయం తర్జనభర్జనలు అనంతరం మొదలైన డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో 26మంది కార్పొరేటర్లు టిడిపి మునికృష్ణకు ఓటువేశారు. వైసిపి అభ్యర్థి లడ్డు భాస్కర్‌రెడ్డికి 21మంది మద్దతుగా నిలిచారు. దీంతో వైసిపికి పూర్తిస్థాయి బలమున్నప్పటికీ కొందరు కార్పొరేటర్లు తీరుతో టిడిపి కార్పొరేటర్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఆయన డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైనట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి శుభం బన్సల్ ప్రకటించారు. తిరుపతి నగరపాలక కౌన్సిల్‌లో గత ఎనిమిదినెలలుగా వైసిపికి చెందిన కార్పొరేటర్లు 20మందివరకు కూటమివైపే మొగ్గు చూపుతున్నారు. గతంలోనే ఏకంగా వీరంతా కలసి టిడిపి పార్టీ కండువాలు వేసుకునేందుకు అమరావతివెళ్ళారు. అక్కడ టిడిపి అధినేత, సిఎం చంద్రబాబునాయుడు నుండి సంకేతాలు రాకపోవడంతో స్వతంత్రులుగానే కొన సాగుతున్నారు. వీరంతా ఇప్పుడు డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తమ ఓటును కూటమి బలపరిచిన ఆర్‌సి మునికృష్ణకే వేసి మద్దతు తెలిపారు. కాగా 2021 ఏప్రిల్‌లో జరిగిన తొలి కౌన్సిల్ ఎన్నికల్లో 50 మంది కార్పొరేటర్లకుగాను అప్పటి అధికారంలో ఉన్న వైసిపి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి 22 డివిజన్లలో వైసిపి కార్పొరేటర్లను ఏకగ్రీవం చేసుకున్నారు.మిగిలిన 28 డివిజన్లకు ఎన్నికలు 26మంది వైసిపివారే. తాజాగా ఉన్న 48మంది కార్పొరేటర్లలో ఒక టిడిపి కార్పొరేటంకు అనూహ్యంగా అవకాశం దక్కింది. ఇప్పటికీ మేయర్‌గా కొనసాగుతున్న డాక్టర్ శిరీష, ఉప మేయర్‌గా ఉన్న ముద్రనారాయణ రానున్న రోజుల్లో పదవులు వదలుకుంటారా?లేక కూటమిచెంత చేరుతారా అనేది కాలం నిర్ణయించనుంది.

తిరుపతిలో బలమైన బిసి వర్గానికి చెందిన రష్ ఆస్పత్రి అధినేత డాక్టర్ సిపాయిసుబ్రమణ్యంను డిప్యూటీ మేయర్ ఎన్నికకు కొన్ని గంటల ముందు కూటమి పార్టీలు కిడ్నాప్‌చేశారని, ఫోన్‌లో కూడా అందుబాటులో లేరని వైసిపి వర్గీయులు ఆరోపించారు.

## అమరావతి మీదుగా ఎర్రుపాలెం నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ పనులు

**విజయవాడ.ఫిబ్రవరి4.ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మీదుగా ఎర్రుపాలెం నంబూరు మధ్య కొత్త రైల్వే లైన్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. 56 కి.మీ. మేర నిర్మించే ఈ ప్రాజెక్టుకు రూ.2,545 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేసినట్లు వెల్లడించారు. విజయవాడలో డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ వేర్వేరుగా విలేకరులకు వెల్లడించారు ఏపీలోని వివిధ ప్రాజెక్టుల నిర్మాణానికి భూసేకరణలో జాప్యమయ్యేదని, సీఎం చంద్రబాబు వివిధ శాఖలతో ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ వల్ల సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. భూసేకరణ త్వరగా పూర్తయితే పనుల్లో వేగం పెరుగుతుందని చెప్పారు.గతేడాది బడ్జెట్‌లో ఏపీకి రూ.9,151 కోట్లు కేటాయించారు.ఈసారి రూ.9,417 కోట్లకు పెంచారు. రైలు ప్రమాదాలు నివారించే కవచ్ వ్యవస్థను కర్నూలు గుంతకల్లు మార్గంలోని 122 కి.మీ. మేర అందుబాటులోకి తెచ్చాం. బల్హార్ష విజయవాడ మార్గంలో ఏపీ పరిధిలో 36 కి.మీ, విజయవాడ గూడూరు మధ్య 293 కి.మీ, నల్వార్ గుంతకల్లు ఎర్రగుంట్ల రేణిగుంట మార్గంలో 401 కి.మీ, విజయవాడ దువ్వాడ మధ్య 330 కి.మీ. పరిధిలో కవచ్ ఏర్పాటు పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

## ఎపిలో కుల గణన సర్వే చేపట్టాలి

### : పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ. ఫిబ్రవరి4. ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్ పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్ లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు.దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శన మన్నారు.

## మార్చి ఆఖరు వరకూ ఖరీఫ్ ధాన్యం సేకరణ

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ గడువును ప్రభుత్వం పొడిగించింది. మార్చి నెలాఖరు వరకు సేకరించనున్నట్లు పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ మనజీర్ జిలాని తెలిపారు. మార్చి తర్వాత వచ్చినా, అవసరమైతే రబీలో సేకరించే విషయాన్ని పరిశీలిస్తామని చెప్పారు. నిజమైన రైతుల వద్ద ఉన్న ధాన్యం మొత్తాన్ని కొంటామని, రైతుల పేరుతో ఇతరులు విక్రయించాలని చూస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కృష్ణా జిల్లాల్లో పలుచోట్ల పంట కోసి, వరి కుప్పలువేశారు. అదే పొలంలో రెండో పంటగా అపరాలు వేసినందున , ఆపంట చేతికొచ్చే వరకు వరి కుప్పలు నూర్చే వీల్లేదు. శ్రీకాకుళం జిల్లాలోనూ ధాన్యం నిల్వలున్నాయి. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఖరీఫ్ ధాన్యం ఆలస్యంగా వస్తుంది. ఆయా జిల్లాల రైతుల వినతుల మేరకు ధాన్యం సేకరణ గడువును ప్రభుత్వం పొడిగించింది. వైకాపా హయాంలో 2023 ఖరీఫ్‌లో 29 లక్షల టన్నుల ధాన్యం సేకరించగా, ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 2024 ఖరీఫ్‌నకు సంబంధించి ఇప్పటికే 31.52 లక్షల టన్నులు సేకరించింది. మరో 4 లక్షల టన్నుల వరకు రైతుల వద్ద ఉన్నట్లు అంచనా. అప్పట్లో ధాన్యం అమ్మిన రైతులకు నెలల తరబడి డబ్బులు రాకపోగా, ఈ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తోంది. ఇప్పటికే రూ.7222 కోట్లు చెల్లించింది.

## ఇంద్రకీలాద్రిలో సూర్యోపాసన సేవ

### వైభవంగా శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణం



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని మంగళవారం మాఘమాసం శుద్ధ షష్టి సందర్భంగా నిర్వహించారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను చూడముచ్చటగా అలంకరించిన కళ్యాణ వేదికలపై వేంచేపు చేసి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో మాఘ మాసం షష్టి, రథసప్తమి తిథుల సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవను మంగళవారం నిర్వహించారు. ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యనమస్కారాలు ఆచరిస్తూ అరుణ పారాయణ గావించిన అర్చకులు శ్రీ స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. లోకసంక్షేమార్థం నిర్వహించిన ఈ సేవలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ కె రామచంద్ర మోహన్ మాట్లాడుతూ ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్థశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్య హృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహిస్తారని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని తెలిపారు.

## ఎగువ కాఫర్ డ్యాం పొడవునా బట్రెస్ డ్యాం

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరంలో విదేశీ నిపుణులు డి సిస్కో, డేవిడ్ పాల్ ఆధ్వర్యంలోసోమవారమూ కీలక చర్చలు జరిగాయి. ఇందులో పోలవరం అథారిటీ సభ్య కార్యదర్శి రఘురామ్ , కేంద్ర జలసంఘం నుంచి సరబ్‌జీత్‌సింగ్ బక్షి, రాకేష్, అశ్వనీకుమార్ వర్మ,రమేష్ కుమార్‌తో పాటు ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, వివిధ కేంద్ర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాల్ కోసం ఏర్పాటు చేసిన ప్లాట్‌ఫాం వరదల సమయంలో సీపేజీ నీటితో మునిగిపోకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలి ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో కూడా ఈ సమావేశంలో చర్చించారు. పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం సీపేజీని నియంత్రించేందుకు ఆ డ్యాం పొడవునా బట్రెస్ డ్యాం నిర్మించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న ఎగువ కాఫర్ డ్యాం 2458 మీటర్ల పొడవునా దిగువ వైపు దీన్ని నిర్మిస్తారు. డ్యాం గర్భం వద్ద నిర్మించడం వల్ల దిగువ వైపు నుంచి వస్తున్న సీపేజీని అరికట్టడానికి ఇది ఉపకరిస్తుందని పోలవరం విదేశీ నిపుణులు ఇప్పటికే తేల్చారు. అందుకు సంబంధించి సోమవారం నాటి సమావేశంలో చర్చించారు. ఇందులో చెప్పిన మార్పులు, చేర్పులు చేసి పంపితే తాము అనుమతులు ఇస్తామని కేంద్ర జలసంఘం పెద్దలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## తొలిదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కోగలం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ ఫిబ్రవరి 04 ప్రభాతవార్త ప్రతినిధి:** నివారణ, ముందస్తు పరీక్షలు, తొలిదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం ద్వారానే క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కోగలమని ఏపీ ఆరోగ్యశాఖా మంత్రిసత్యకుమార్ యాదవ్ అన్నారు.

ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ఎక్స్ వేదికగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశారు. నోటి , రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లకు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉచిత ముందస్తు పరీక్షలు నిర్వహిస్తోంది. ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలి మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.



సూర్య భగవానునికి ప్రత్యేకాభిషేకాలు

## సత్యవ్రత భాస్కరక్షేత్రంలో రథసప్తమి వేడుకలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** సత్యవ్రత భాస్కర క్షేత్రంలో పురాణఇతిహాసాలు పేర్కొంటున్న శ్రీకాళహస్తి క్షేత్రంలో రథసప్తమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. హిందూ సంస్కృతీ, సాంప్రదాయాల్లో రథసప్తమి విశిష్టమైన పర్వదినంగా భావిస్తారు. ఇంటింటా సూర్యపూజలను నిర్వహించి సూర్యదేవునికి విశేష పూజలను నిర్వహించారు.

**శివయ్యసన్నిధిలో సూర్యభగవానునికి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో రథసప్తమి సందర్భంగా సూర్యదేవునికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలోని సూర్యదేవుని విగ్రహానికి విశేష అభిషేకాలు నిర్వహించి పుష్పాలంకరణలు చేసి హారతులిచ్చారు.ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి. అభిషేకాల్లోనూ ఆలయానికి విచ్చేసిన భక్తజనం స్వామి వారి ఆలయంలోని సూర్యదేవున్ని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో మొక్కుకున్నారు. అలాగే జలవినాయకుని సమీపంలోని సూర్యదేవుని ఆలయంలోనూ విశేష పూజలను నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి విశిష్ట అలంకారం చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో సూర్యదేవున్ని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు.

**సూర్యపుష్కరిణి జలాలతో . . .** ఇక్కడే వెలసియున్న సూర్యపుష్కరిణి జలాలతో గతంలో స్వామి అమ్మవార్లకు నిత్యం అభిషేకాలను నిర్వహించే వారు. ఇక్కడి సూర్యపుష్కరిణి విశిష్టత గురించి పురాణాల్లో చెప్పబడి వుంది. సూర్య ప్రభ వాహనంపై స్వామి వారిని వుంచి గ్రామోత్సవం నిర్వహించారు.

**ఊరేగింపులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో అభిషేకాల నిర్వహణ జరిగింది. సాధారణంగా శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై అమ్మవారిని చప్పరంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవంతో పాటు ఉభయదారులు సమీప గ్రామానికి చెందిన మునగాల భక్త వత్సల నాయుడు కుటుంబసభ్యులు వెంటరాగా కన్నుల పండువగా గ్రామోత్సవం జరిపారు. స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసి తేరువీధిలోని వాహనాల మండపం వద్ద ఉత్సవ వాహనాల్లో ప్రతిష్టించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవంను ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్,సిఎస్ఓ నాగభూషణం యాదవ్,ద ఫేదార్ రాజా తదితరులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా సాగింది.

## ఎన్డీఏ కూటమి నాయకుల అనైతిక విధానాలపై ఇసికి ఫిర్యాదు

**విజయవాడ,ఫి బ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** అడ్డదారిలో విజయం సాధించడమే లక్ష్యంగా మున్సిపల్ ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి నాయకులు రౌడీయిజం చేస్తూ అనైతిక విధానాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేశామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం వైయస్సార్‌సీపీ ఇంఛార్జ్ మల్లాది విష్ణు వెల్లడించారు. తిరుపతిలో ఓటింగ్‌కు వెళ్తున్న తమ పార్టీ కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సు పై దాడి చేసి ధ్వంసం చేయడంతో పాటు, నలుగురు కార్పొరేటర్లను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. చివరకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యంను కూడా టీడీపీ గూండాలు కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన ఘటన చూస్తే.. మనం ఏపీలో ఉన్నామో.. బీహార్‌లో ఉన్నామో అర్థం కాని పరిస్థితి అని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన అన్ని చోట్లా ఇదే పరిస్థితి నెలకొందని ఎస్ఈసీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడిన మల్లాది విష్ణు వెల్లడించారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఎన్నికలకు ముందు నుంచే ఎస్ఈసీకి చెప్పామని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పోలీసుల దృష్టికి తీసుకెళ్తూ అప్రమత్తం చేస్తూనే ఉన్నామని మల్లాది విష్ణు తెలిపారు. తిరుపతి కార్పొరేటర్లకు భద్రత కల్పించమని ప్రాధేయపడినా పోలీసులు పట్టించుకోలేదని, తమకేమీ సంబంధం లేదన్నట్లు వ్యవహరించారని చెప్పారు. పవిత్రతకు మారుపేరైన తిరుపతి విశిష్టతను కూటమి నాయకులు దౌర్జన్యకాండతో కాల రాస్తున్నారని, కార్పొరేటర్లను, ఎమ్మెల్సీలను తమవైపు తిప్పుకునేందుకు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు బరిలోకి దిగి ప్రలోభాలకు గురి చేశారని, లొంగని వారిని బెదిరించారని వెల్లడించారు.

అందుకే వరసగా మూడు రోజుల నుంచి ఎస్ఈసీకి ఫిర్యాదు చేస్తున్నామని వివరించారు. తిరుపతిలో తమ పార్టీకి కేవలం ఒకే కార్పొరేటర్ ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ఆదేశాలతో, డిప్యూటీ మేయర్ పదవి కోసం టీడీపీ చేసిన అరాచకాలు, దౌర్జన్యాలను ప్రజలే ఈసడించుకుంటున్నారని మల్లాది విష్ణు వివరించారు.

## పింఛన్ల పంపిణీ ఉదయం 7గంటలకు ప్రారంభించాలని సిఎం ఆదేశం

### హర్షం వ్యక్తం చేసిన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం

**విజయవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ప్రతినెలా 1వ తేదీన పంపిణీ చేసే పెన్షన్లు ఉదయం 5 కు కాకుండా 7 గంటలకు ప్రారంభించేలా ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే సాయంత్రం 5 గంటలలోపు ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్లను 100 శాతం పూర్తి చేయగలరని, దీన్ని దృష్టిలో వుంచుకుని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులు మరోమారు ఆలోచించి నిర్ణయించాలని కోరారు.

## తిరుపతి ఐఐటిలో నేషనల్ ఇంటిగ్రేషన్ టూర్



తిరుపతి ఐఐటిలో ఈశాన్య ప్రాంత విద్యార్థులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో మంగళవారం ఈశాన్య ప్రాంతాలకు చెందిన 25 మంది విద్యార్థులు హాజరై పాల్గొన్నారు. వారికి ఐఐటిటి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్య నారాయణ ఐఐటి విద్య గురించి లాభాలు, భవిష్యత్తు గురించి విద్యార్థులకు వివరించారు. 25 మంది విద్యార్థులు స్టూడెంట్స్ ఎక్స్‌పీరియన్స్ ఇన్ ఇంటర్-స్టేట్ లివింగ్ ప్రోగ్రాం కింద వారి నేషనల్ ఇంటిగ్రేషన్ టూర్‌లో భాగంగా తిరుపతి ఐఐటి క్యాంపస్ సందర్శనకు వచ్చారు. ఈ టూర్ లక్ష్యం ఏమిటంటే టూర్ ఉద్దేశ్యం విద్యార్థులు దేశ వ్యాప్తంగా వివిధ సాంస్కృతిక సంప్రదాయ పద్దతులను అవగాహన చేసుకోవటానికి అధ్యయనం చేయటానికి పరిచయం చేసుకోవటానికి సమీకరించటానికి అవకాశాన్ని అందించటం జరుగుతుందన్నారు. విద్యార్థులకు డైరెక్టర్ ప్రొఫేసర్ కె.యన్, సత్యనారాయణ డీన్ ఆఫ్ కాంపిటెన్సి డెవలప్‌మెంట్ అండ్ అవుట్‌రిచ్ యాక్టివిటీస్ ప్రొఫేసర్ అరుణ్ తంగిరాల జాతీయ సమైక్యత, సాంస్కృతిక మార్పిడి ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు అత్యాధునిక ల్యాబ్‌లు మౌళిక సదుపాయాలు, వివిధ సాంకేతికతలు సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్శన వారికి ప్రీమియర్ ఇన్స్టిట్యూట్ విద్యా,పరిశోధనా వాతావరణంలో విలువైన సమాచారాన్ని అందించారు.విద్యార్థుల్లో ఐక్యత,అవగాహను పెంపొందించానికి కీలక పాత్ర పోషిస్తూ దేశం సంబందాలను బలోపేతం చేసుకుంటుందన్నారు.

## ఉగాది నుంచి పి4 విధానం అమలు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణకు పోర్టల్



పీ-4 విధనంపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ., ఫిబ్రవరి 4,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పీ4 విధానాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. పీ4 విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది...అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతనివ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సీఎం అన్నారు. దీనిపై సమగ్ర విధి విధానాలను రూపొందించేందుకు ప్రజల నుంచి సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తీసుకునేందుకు ప్రత్యేకంగా పోర్టల్‌ను తీసుకురావాలని అధికారులను సీఎం ఆదేశించారు. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని పీ4 విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. సచివాయంలో ప్లానింగ్ శాఖపై సమీక్ష సందర్భంగా పీ4 కార్యక్రమం ప్రారంభంపై అధికారులతో చర్చించారు. పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలతో పాటు కొంత ఉన్నత స్థాయిలో ఉన్నవారు పేదలకు సాయం చేసేందుకు ముందుకొస్తున్నారని ....వీరందరినీ ఒక గొడుగు కిందకు తెచ్చి పీ4 విధానం అమలు చేస్తామని చెప్పారు. ఇదే సమయంలో ప్రత్యేక సర్వే ద్వారా అట్టగుడున ఉన్న వర్గాలను గుర్తించి...వారికి సాయం అందేలా చేస్తామన్నారు. దీనికోసం అవసరమైన డేటాను సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సొంత ఊళ్లు, మండలాలను అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చారని...అలా ఆసక్తి ఉన్న వారిని స్వయంగా ఆహ్వానించి...ఉగాది రోజున పీ4 కార్యక్రమాన్ని ఆవిష్కరిస్తామన్నారు. పబ్లిక్‌ప్రైవేట్‌పీపుల్స్ పార్ట్నర్‌షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలకు అడుగులు వేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కల్తీపాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో కల్తీపాల విక్రయం జోరుగా సాగుతోందని ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజిలెన్స్ డిఎస్పీ నాగభూషణం హెచ్చరించారు. కల్తీ పాలను నేరుగా డైరీలకు పంపుతున్నారని, ఇది అనంతపురం జిల్లానే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో కల్తీ పాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని, దీనిపై నిగాబెట్టి రాప్తాడు నియోజకవర్గంలోని బండమీదపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున కల్తీపాల తయారీ విక్రయం కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రామిరెడ్డి అనే వ్యక్తి ఇంట్లో కల్తీ పాలకు సంబంధించి తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనేక రకాలైనటువంటి కెమికల్ ఉపయోగించి పాలను తయారు చేస్తున్న విషయాన్ని గుర్తించామన్నారు. పాలలో చిక్కదనం కోసం పామాయిల్, ఉప్పున మాల్టోడెక్సిన్ అనే రసాయన పదార్థాలను కలుపుతున్నారని, తాము ఆ ఇంటిపై దాడి చేసినప్పుడు ఆ రసాయన పదార్థాల నిల్వలు ఉన్నాయని ఆయన చెప్పారు. రామిరెడ్డిని అదుపులోకి తీసుకొని విచారించగా చాలా కాలంగా ఈ పాలను తయారుచేసి విక్రయిస్తున్న విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియ మిగతా వాళ్లు కూడా కొందరు చేస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయని, ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయన్నారు. శాంపిల్స్ హైదరాబాద్‌లోని పరీక్ష కేంద్రాలకు పంపామని, ఫుడ్ సేఫ్టీ వాళ్లు కూడా పంపారని నివేదికలు వచ్చాక తగు చర్యలు తీసుకుంటా మన్నారు. కల్తీ పాలను పాల డైరీలు పంపుతున్నారని, నేరుగా వినియోగదారులు పంపలేదని తమ దృష్టికి వచ్చిందన్నారు. కల్తీ పాల వల్ల ప్రజలకు క్యాన్సర్ రావడమే కాకుండా అనేక రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బండమీదపల్లి గ్రామంలో నలుగురు వ్యక్తులు ఈ విధమైనటువంటి తయారీ చేసి నేరుగా పాల డైరీలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కల్తీపాల తయారీ భారీగా సాగుతోందని ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తించి అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న ఇటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో జిల్లాలో అనేక చోట్ల ఈ రకమైన పాల తయారీ చేసి విక్రయాలు చేస్తున్న విషయాన్ని పసిగట్టగా ఆఖరికి బండమీద పల్లిలో తయారీదారుల వ్యవహారం వెలుగులోకి వచ్చిందన్నారు.

# కులగణన సర్వేపై శాసన మండలిలో చర్చ

## ప్రకటన ప్రవేశపెట్టిన డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

## అనుమానాల నివృత్తికి అవకాశం ఇచ్చిన మండలి ఛైర్మన్



**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రత్యేకంగా సమావేశమైన శాసనమండలిలో ప్రభుత్వం రెండు ప్రకటనలను ప్రవేశ పెట్టింది. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కులసర్వే-2024పై అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలోని ప్రత్యేక వర్గాల ఉప ఉపవర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్‌తో నియమించబడిన ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికపై ప్రకటనను ప్రభుత్వం తరపున మంగళవారం శాసన మండలిలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రకటన చేసిన నేపథ్యంలో రెండు అంశాలపై చర్చ లేకుండా కేవలం మండలి సభ్యులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి అవకాశం కల్పించారు. మంగళవారం రాష్ట్ర శాసన సభతోపాటు శాసనమండలి ప్రత్యేకంగా సమావేశమైంది. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారభం కాగానే.. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రస్తుతం కేబినెట్ మీటింగ్ కొనసాగుతోంది.. కొంత సమయం ఇస్తే మీటింగ్ ముగిసిన తరువాత రెండు అంశాలపై ప్రభుత్వం ప్రకటన చేస్తుందని తెలిపారు. దీంతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 2.20 గంటలకు సభ ప్రారంభం కాగానే.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండలిలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో శాసన మండలిలో కేబినెట్ ఆమోదం తెలిపిన కులగణన నివేదిక రిపోర్టును ప్రవేశ పెట్టారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ప్రకటనపై సాధారణంగా చర్చ ఉండదని సభ్యులు కేవలం అనుమానాలను(క్లారిఫికేషన్స్) అడగాలని మండలి ఛైర్మన్ సూచించారు. ప్రతిపక్ష నేత మదుసూదనాచారి మాట్లాడుతూ బీసీ కులగణనపై సమగ్రంగా చర్చ జరగాలి.. అలాంటి చర్చ జరగాలంటే పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని కోరారు. నివేదిక కోసం రాష్ట్ర ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉందని విమర్శించారు. డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ వెబ్‌సైట్‌లో నివేదిక ఉందని దానిపై స్పష్టం ఇవ్వాలని బండ ప్రకాష్ కోరారు.

ప్రభుత్వం ప్రకటించిన కులగణన వివరాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం లేదన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నివేదికను మండలిలో ప్రవేశపెట్టిన సందర్భంగా సభ్యుల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమాధానమిచ్చారు. షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం కుటుంబ సర్వే సమాచారాన్ని ఉపయోగిస్తుందన్నారు. రాష్ట్రంలో మొత్తం బీసీల సంఖ్య 56. 33 శాతం అని సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా తేలింది. ఈ సంఖ్యల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, బడ్జెట్లో కేటాయింపులకు సర్వే సమాచారాన్ని వినియోగిస్తామన్నారు. సర్వే సమాచారం ఆధారంగా సమగ్రత, పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని ఈ సర్వే సూచిస్తుందన్నారు. ఈ సర్వే సమాచారం ఆధారంగా రాబోయే రోజుల్లో చాలా చేయబోతున్నామని.. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్ ఒక ఎక్స్ రే లాంటిదన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో 3.56 లక్షల మంది సర్వేలో పాల్గొనలేదని.. అందులో కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారు ఉన్నారన్నారు. వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. టిఆర్ఎస్ నాయకులు సమగ్ర కుటుంబ సర్వే పేరిట ఒకేరోజు ఆరు గంటల్లో సర్వే పూర్తి చేశామని తెలిపారు. మీరు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఏం చేసుకున్నారో.. ఎవరికీ తెలియదు. మీరు అధికారంగా చేసి ఉంటే సభలో పెట్టలేదు బహిరంగంగా ప్రకటన చేయలేదు కాబట్టి అది అధికారిక డాక్యుమెంట్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులగణనపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సైంటిఫిక్ సర్వే జరగలేదు.. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిది.

సర్వే ఆధారంగా రాష్ట్ర వనరులు సంపదను అభివృద్ధికి కావలసిన విధంగా వినియోగిస్తాం. రాజకీయ, విద్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వారిని గుర్తించి ఆ వర్గాల ప్రగతికి వినియోగిస్తాం.

బలహీన వర్గాలకు మేలు జరగాలన్న ఆలోచన ఉండదు కాబట్టి టిఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై నమ్మకం ఉండదన్నారు. వివిధ ప్రజా సంఘాలు సామాజికవేత్తలు మేధావులు ఇతర భాగస్వాములు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సర్వే షెడ్యూల్ను రూపొందించాం. హౌస్ లిస్టింగ్ షెడ్యూల్, సర్వే షెడ్యూల్, ఎన్ని మరేటర్లకు మార్గదర్శకాలు జారీ చేశాం. సర్వే ఫారం లో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా అదనపు, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 క్షేత్రస్థాయిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్‌గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశారు

ప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్‌కి ఎన్యూమరేటర్‌ను, ప్రతి పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్‌ను నియమించామన్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లను నియమించడం జరిగింది. 6 నవంబర్ 20 24న హౌస్ లిస్టింగ్ ప్రారంభమైంది

6 నవంబర్ నుంచి 8 నవంబర్ వరకు మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్. అసలైన సర్వే 9 నవంబర్ 24 నుంచి తెలంగాణ గవర్నర్ గారితో ప్రారంభమైంది. సర్వే మొత్తం 50 రోజుల్లో పూర్తయింది. సర్వే పూర్తయ్యే సమయానికి గ్రామీణ ప్రాంతంలో 66,99,62 నగర ప్రాంతంలో 45, 15, 532 కాగా మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,1134 సర్వే నుంచి వచ్చిన ఫలితాలు రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది.

ఎస్సీలో 61,84,3119 ఉండగా ఇది మొత్తంలో 17.43 శాతం. బిసి(ముస్లిం మైనారిటీలు మినహా) 1,64,09,179 ఉండగా ఇది మొత్తంలో 46.25 శాతం. ముస్లిం మైనార్టీలలో మొత్తం 44,57,012 ఉండగా ఇది మొత్తంలో 12.56 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలలో బీసీలుగా 35,76,588 ఉండగా ఇది మొత్తంలో 10.08 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలలో ఓసీలు 8,80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతంగా ఉంది. ముస్లిం మైనారిటీలు మినహా ఓసీలు 47, 21, 115 ఉండగా ఇది మొత్తంలో 13.31 శాతంగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

# రీ సర్వే చేయాలి

## చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు

## అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేకు సంబంధించి ఫార్మెట్‌ను మార్చి రీసర్వే చేయాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ డిమాండ్ చేశారు. ఈ సర్వే వివరాలపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. శాసనసభలో మంగళవారం ప్రవేశపెట్టిన కుల గణన సర్వే నివేదికపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సర్వే కోసం 56 అంశాలను పరిగణలోకి తీసుకున్నారని, అది సరికాదన్నారు. ఈ ప్రొఫార్మాలో పలు అంశాలు ఉండడంతో చాలా మంది సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. హడావిడీగా కాకుండా ఈ అంశాలను తగ్గించి మళ్లీ ఫార్మెట్‌ను మార్చి రీ సర్వే చేయించాలని సూచించారు. ప్రభుత్వం కేవలం కుల గణన సర్వే నిర్వహించి అసెంబ్లీలో తీర్మానం చేస్తే సరిపోదన్నారు. ఈ సర్వే విషయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలని స్పష్టం చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బీసీలు వెనకబడి ఉన్నారన్నారు. ఎన్నో దశాబ్దాలుగా బీసీలు తమ హక్కుల కోసం పోరాడుతూనే ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం చేయించిన కులగణన సర్వేపై కొన్ని వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నా యని పేర్కొన్నారు. గడిచిన పదిహేనేళ్లలో బీసీల జనాభా పెరగలేదని సర్వేలో వెల్లడించడం సరికాదని తప్పుపట్టారు. 2011 జనాభా లెక్క ల ప్రకారం 3.54 కోట్ల మంది ఉన్నారని, 14 ఏళ్లలో 14 లక్షల జనాభానే పెరిగినట్లు చూపించడంలో వాస్తవం ఉందా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏ కులం జనాబా ఎంత పెరిగిందో ప్రభుత్వం వెల్లడిం చాల్సిందేనన్నారు. దేశ, రాష్ట్రాభివృద్ధిలో వెనుకబడిన వర్గాలది కీలక పాత్ర అని తెలియచేశారు. ఎస్సీల జనాభా, ముస్లింల జనాభా తగ్గినట్లుగా ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వే చెప్తోందన్నారు. హైదరాబద్ నగరం పరిధిలో 30 శాతం మంది కూడా సర్వేలో పాల్గొనలేదని వెల్లడైనట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీలో చాలా మంది తమ వివరాలు చెప్పలేదని స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఎదగాలని బీసీలు భావిస్తున్నా రని స్పష్టం చేశారు. జనాభా దామాషా మేరకు రాజకీయ న్యాయం జరగాలని బీసీ వర్గాలు భావిస్తున్నారన్నాయని చెప్పారు. కేవలం సర్వే చేయించి, ఆ నివేదికను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాల్సించి కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించినట్లు బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్సిందేనన్నారు. సర్వే ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పారు.

# కులగణన ఉద్దేశం ఏమిటి?

## సిపిఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** కులగణనపై అసెంబ్లీలో చర్చ పెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కులగణనపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడారు. కులగణన సర్వేపై అనేక అభ్యంతరాలు ఉన్నాయన్నారు. సర్వేను సభలో పెట్టారని, దీని ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలన్నారు. మూడు లక్షల కుటుంబాలు సర్వేలు పాల్గొనలేదన్నారు. ఒకపనిచేస్తే విమర్శలు వస్తాయని, సమాచారం దాస్తే ఎవరికేం ఉపయోగం తనకు తెలియదన్నారు. ప్రభుత్వంపై విమర్శల కంటే సూచనలు చేస్తే ఉత్తమం అన్నారు. కులగణన లిస్టులను గ్రామాలలో ఉంచి మిగిలిన వారి పేర్లు నమోదు చేయాలన్నారు. రీ సర్వే చేయాలంటే ఎప్పటికీ అవ్వదన్నారు. 2014 సర్వేను ఈ సర్వేతో పోల్చకూడదన్నారు. ఒక్క రోజులో హడావుడిగా చేసిన సర్వేకు ఈ సర్వేకు చాలా తేడా ఉందన్నారు. సర్వేను సభలో ప్రవేశపెట్టారు. దీని ఉద్దేశ్యం ఏమిటన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచుతారా? లేదా ? పెంచితే ఎంత పెంచుతారో చెప్పాలన్నారు. ఈ సర్వే కాగితాలకే పరిమితం అవుతుందా అన్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటొద్దని సుప్రించెప్పిందన్నారు. జడ్జిమెంట్‌కు లోబడే ప్రభుత్వం పనిచేస్తుందా అన్నారు. కామారెడ్డిలో 44శాతం పెంచుతామని హామి ఇచ్చారని, ఎంత పెంచినా ప్రాక్టికల్‌గా ఉండాలని, ఇక్కడ చర్చపెట్టి కేంద్రానికి పంపి చేతులు దులుపుకోవద్దన్నారు.

# హైడ్రా విషయంలో వెనక్కి తగ్గేది లేదు

## పేదల ఇళ్లు కూల్చుతామంటే ఊరుకోను

## ఇప్పటికే తనపై 173 కేసులు ఉన్నాయన్న దానం నాగేందర్

## పార్టీ మార్పునకు సంబంధించి నోటీసులు అందలేదన్న ఎమ్మెల్యే

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నగరంలోని పేదల ఇళ్లను కూల్చివేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని,అధికారుల విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఖైరతా బాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత దానం నాగేందర్ అన్నారు. హైడ్రా అధికారుల విషయంలోనూ వెనక్కి తగ్గేదిలేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే తాను అధికారుల విషయంలో రాజీ పడలేదని అన్నారు. అవసరమైతే జైలుకు కూడా వెళ్తానని, ఇప్పటికే తనపై 173 కేసులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హైడ్రా ఆపరేషన్ విషయంలో దానం నాగేందర్ అసహనం వ్యక్తం చేశారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, తన ఇంట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి, కెసిఆర్ ఫొటోలు ఉన్నాయని, వారి ఫొటోలు ఉంటే తప్పేమిటని ప్రశ్నించారు. నాయకుల విషయంలో ఎవరి అభిప్రాయం వారికి ఉంటుందన్నారు.

శీ పటాన్‌చెరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కెసిఆర్ ఫొటో ఉండ టంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు పంపించిన విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా, ఇప్పటివరకు తనకు ఎలాంటి నోటీసులు రాలేదని ఆయన అన్నారు. నోటీసులు వచ్చాక స్పందిస్తానని తెలిపారు. పేదల ఇళ్లు కుల్చుతా అంటే ఊరుకోం. హైడ్రా విషయంలో కూడా వెనక్కి తగ్గేదిలేదు. నా ఇంట్లో వైఎస్సార్, కెసిఆర్ ఫొటో ఉంది. ఇంట్లో లీడర్ల ఫొటోలు ఉంటే తప్పేం టి? ఎవరి అభిమానం వాళ్లది' అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

శీఎలాంటి పబ్లిక్ నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేస్తున్నారన్నారు. అధికారులు చేసే పనుల వల్ల ప్రజల మధ్య తాము తిరగలేకపోతున్నామని అన్నారు. పేదప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఆయన గతంలోనూ నగరంలో ఫుట్‌పాత్‌ల కూల్చివేతలపై అధికా రులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# శాసనమండలి నుంచి బిఆర్ఎస్ వాకౌట్

## బిసి రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత

## ఇవ్వాలి: ఎమ్మెల్సీ కవిత డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే నివేదికపై ప్రతిపక్ష బీఆర్ఎస్ శాసనమండలి నుంచి వాకౌట్ చేసింది. శాసనమండలిలో ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై ప్రభుత్వం ప్రకటన చేసింది. అయితే ఈ నివేదికపై ప్రకటన కాకుండా చర్చకు అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ పట్టుపట్టింది. ప్రభుత్వం ప్రకటన జారీ చేస్తే దానిపై చర్చ ఉండదని.. కేవలం అనుమానాల నివృత్తి(క్లారిఫికేషన్స్) మాత్రమే ఉంటుందని మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రకటనపై క్లారిఫికేషన్లు ఉంటే అడగాలని ఛైర్మన్ సూచించారు. ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వేపై కొండను తవ్వి ఎలుకను పట్టిందన్నారు. గతంలో బీఆర్ఎస్ చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలకి.. ఇప్పటి లెక్కలకి బీసీ జనాభా తగ్గిందనే అభిప్రాయం వ్యక్తం అవుతుందని అన్నారు. అందుకు మంత్రులు కలుగజేసుకొని గతంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తే వాటి వివరాలను గత బీఆర్ఎస్ ఎందుకు ప్రకటించలేదని.. ఎక్కడ దాచిపెట్టిందని ప్రశ్నించారు. వారు అప్పటి లెక్కలను బహిర్గతం చేసి ఉంటే.. ఇప్పటి లెక్కలతో పోల్చి చూసేవారమని ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని భావించామని.. కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ కుమార్‌రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే.. ప్రకటన రూపంలో శాసనమండలిలో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా? లేదా? అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలన్నారు.

# జనవరిలో ఎసిబి కేసుల సంఖ్య 19

## లంచం సొమ్ము రూ.1.45 లక్షలు,

## అక్రమ ఆస్తులు రూ.65.50 లక్షల జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఈ యేడాది జనవరి నెలలో 19 ఎసిబి కేసులు నమోదయ్యాయి. ఇందులో పది కేసులు రెడ్ హ్యాండెడ్ ట్రాప్‌కు సంబంధించినవి కాగా ఒకటి ఆదాయానికి మించి ఆస్తులు కలిగినవి. మూడు కేసులు క్రిమినల్, అసభ్య ప్రవర్తన, మరో మూడు రెగ్యులర్ కేసులు, ఇంకో మూడు అక్రమాస్తులకు సంబంధించిన విచారణ కేసులు. ఈ సందర్భంగా ఆయా సర్కారీ విభాగాలకు చెందిన 14 మంది ఉద్యోగులు, ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పట్టుబడగా, వీరివద్ద నుంచి లక్షా 45 వేల రూపాయల లంచం తాలూకు సొమ్మును జప్తు చేశారు. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి ఒక అధికారి వద్ద 65 లక్షల 50 వేల అక్రమాస్తులు పట్టుబడ్డాయి. కాగా సర్కారీ విభాగాల్లో అవినీతి గురించి ఎవరి వద్ద ఎలాంటి సమాచారం ఉన్నా 1064 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎసిబి డిజి విజయ్‌కుమార్ తెలిపారు. దీంతోపాటు ఎసిబి విభాగా నికి సంబంధించి ఫేస్‌బుక్, ట్విటర్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# నిజాం నిరంకుశత్వంపై పోరాడిన మగ్దూం మొయినుద్దీన్

## 117వ జయంతి వేడుకల్లో కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** ఆనాటి నిజాం నవాబు నిరంకుశత్వంపై మగ్దూం మొయినుద్దీన్ రాజీలేని పోరాటం చేశారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన నిర్మాణ దక్షకుడు, ఏఐటీయూసీ ఆనాటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా మూడు నాలుగు పర్యాయాలు పనిచేశారని గుర్తు చేశారు. మగ్దూం మొయినుద్దీన్ 117వ జయంతి సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో కూనంనేని సాంబశివరావు మొయినుద్దీన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మొయినుద్దీన్ ఉన్నతమైన చదువులు చదివి గొప్ప కవిగా పేరుగాంచారని అన్నారు. నిజాం దుందుడుకు చర్యలు, దమనకాండకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. ముస్లింలంతా నిజాం ప్రభువు తాబేదారులనే చర్చ జరుగుతుంటే షేక్ బందగి, షోయబుల్లాఖాన్, మొయినుద్దీన్ వంటి అనేకమంది న్యాయం కోసం మతం, కులాన్ని పక్కనపెట్టి నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా, ప్రజల బాధలే లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వస్తే 1947 సెప్టెంబర్ 11న నిజాం నవాబు స్వతంత్ర రాజ్యాంగ ప్రకటించుకున్నాడని కూనంనేని గుర్తు చేశారు. 1945 నుండి కమ్యూనిస్టులు పోరాటం చేసి సాధించిన భూములను పటేల్ సైన్యం కుమ్మక్కై భూములను లాక్కునే ప్రయత్నం చేయగా.. పటేల్ సైన్యం కమ్యూనిస్టులపై చేస్తున్న దాడులను తిప్పి కొట్టడానికి సాయుధ పోరాటమే శరణ్యమని 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ అధ్యక్షులు రావి నారాయణరెడ్డి, భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ ప్రాంత కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మగ్దం మొయినుద్దీన్‌లు ముగ్గురు సాయుధ పోరాటానికి పిలిపివ్వడం జరిగిందన్నారు.

# బిసిలకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు



మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

## మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బీసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తే బీసీల ఐక్యంతో మరో అతిపెద్ద ఉద్యమం వస్తుందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని అన్నారు. తెలంగాణ ఉద్యమం కన్నా తీవ్రంగా ఈ ఉద్యమం ఉండబోతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనిస్తున్నారని, బీసీల కోసం మరో ఉద్యమం రాబోతోందన్నారు. 1947 స్వతంత్ర ఉద్యమం, 1969 తెలంగాణ ఉద్యమం మనం చూడలేదని, కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం చూశామని, కానీ ఇప్పుడు బీసీలకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదని హెచ్చరించారు. శాసనసభ రూల్స్, ప్రొసిజర్స్ తుంగలో తొక్కారని, తెలంగాణ సమాజం న్యాయం కోసం, కామారెడ్డి డిక్లరేషన్ యధాతథంగా అమలు చేయడం కోసం తెలంగాణ సమాజం ఎదురుచూస్తుందన్నారు. స్పీకర్ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అడిగిన వెంటనే సభ వాయిదా వేయడం ఖండిస్తున్నామన్నారు. స్పీకర్ సభను వాయిదా వేసే ముందు మమ్మల్ని అడగరా అని ప్రశ్నించారు. ప్రాధాన్యత గల అంశాలపై నాలుగు రోజులు చర్చ లేకుండా ఒక్క రోజులో ముగించడం ఏమిటన్నారు. నేను ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని, ఇంత బాధ్యతారహి తంగా, అన్యాయంగా, కుట్రపూరితంగా వ్యవహరించడం ఎప్పుడు చూడలేదన్నారు. సర్వేలో అనుమానాలు ఉన్నాయని, అవి నివృత్తి కావాలన్నారు. కుల గణన తప్పు అని మేము అంటున్నామని, కరెక్టు అని నిరూపించుకోవాలన్నారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ అని పిలిచి నిమిషం కూడా నడపక ముందు వాయిదా వేయడం అంటే అవ మానించినట్లే అన్నారు.

### ఒక్క మాట మాట్లాడకుంటా వాయిదా : వేముల ప్రశాంత్‌రెడ్డి

అసెంబ్లీ ప్రారంభం కాగానే ఒక్క మాట కూడా మాట్లాడకుండానే వాయి దా వేశారని, శాసన సభ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చేశారని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఏపీ చరిత్రలో కూడా ఇలా జరగలేదని, సభలో ఒక్క మాట కూడా చెప్పకుండా వాయిదా వేశారన్నారు. ఒక్క మంత్రి కూడా శాసన సభలో లేరని, ఇది శాసనసభను అవమాన పరచడం కాదా అన్నారు.

### కాంగ్రెస్ బిసిలకు ఇచ్చే గౌరవం ఇదేనా?: గంగుల కమలాకర్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చే గౌరవం ఇదేనా ? బీసీ గణనపై చర్చ అని అసెంబ్లీకి 11 గంటలకు పిలిచి వాయిదా ఎందుకు వేశారని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రశ్నించారు. బీసీలను రమ్మని సభ వాయిదా వేశారని, ఇదా మీరు బీసీలకు ఇచ్చే గౌరవమన్నారు. కేబినెట్ చర్చ లేకుండా, అప్రూవల్ లేకుండా ఇదేం పద్ధతని, ఏం చేసే ఉద్దేశ్యంతో మీరు ఇలా చేస్తున్నారని మండిపడ్డారు.



### బిసిలపై బిఆర్ఎస్ మొసలి కన్నీరు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బిసిలపై బీఆర్ఎస్‌మొసలి కన్నీరు కారుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. గతంలో ఒక్కరోజు సర్వే చేసి నివేదిక బయట పెట్టని ఈ పార్టీ ఈరోజు బీసీ కుల గణనపై మాట్లాడుతుందన్నారు. స్పీకర్ అనుమతితో సభ వాయిదా పడిందన్నారు. స్థానిక సంస్థల్లో 34శాతం ఉన్న బీసీల రిజర్వేషన్లు 29శాతానికి తగ్గించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దన్నా రు. ఆ రోజు బీసీలపై మీకున్న చిత్తశుద్ధి ఏ మైందనిప్రశ్నించారు.

### దేశ చరిత్రలో గుర్తు ఉండిపోయే రోజు : బీర్ల ఐలయ్య

50 రోజుల్లో కులగణన దేశచరిత్రలో ఎన్నడూ జరగలేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గంగుల కమలాకర్‌కు బీసీ కుల గణనపై మాట్లాడే హక్కు లేదని, మీరు గతంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు ఫాంహౌస్‌లో దాచి పెట్టారని విమర్శించారు.

### తెలంగాణ రోల్ మోడల్: ప్రభుత్వ విప్ రాంచంద్రానాయక్

దేశ చరిత్రలో తెలంగాణ ఒక రోల్ మోడల్, కేవలం 50 రోజుల్లో కుల గణన పూర్తి చేశామని ప్రభుత్వ విప్ రాంచంద్రానాయక్ అన్నారు. సభాపతి అందరికీ మాట్లాడే అవకాశం ఇస్తామని అన్న కూడా రాజకీయ అవివేకంతో బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారన్నారు.

## మీడియా పాయింట్

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటి దగ్గర తయారు చేసిన స్క్రిప్ట్ మీలాగా మేము చదవడం లేదని దేవరకద్ర ఎమ్మెల్యే చధుసూదన్ రెడ్డి అన్నారు. ఫాం హౌస్‌లో నలుగురు కూర్చొని బిల్లులు అసెంబ్లీలో పెట్టే సాంప్రదాయం మాది కాదన్నారు. ఇప్పుడు అంతా ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతుందని, ఇది హరీశ్‌రావు గుర్తించాలన్నారు.

### ప్రభుత్వ తీరు బాగాలేదు: ఎమ్మెల్యే పాయల్ శంకర్

శాసనసభలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు బాగాలేదని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



అన్నారు. బిజెపి ఎమ్మెల్యేలు కాటేపల్లి వెంకటరమణారెడ్డి, రాకేష్ రెడ్డి, రామారావు పవార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మేము హుటాహుటిన నియోజకవర్గం నుండి వస్తే సభ ప్రారంభించిన వెంటనే వాయిదా వేయడం భాదాకరన్నారు. వారికి సమస్యల పై చర్చించే ఆలోచన లేనట్లు ఉందని, కేబినెట్ మీటింగ్ కూడా ఒకే రోజు పెట్టాల్సిన అవసరం ఏముందన్నారు. మేము ప్రజా సమస్యలపై మాట్లాడితే ప్రజాసమయం దుర్వినియోగం అంటారని, మరి ఈ రోజు వారు చేసిందేమిటని ప్రశ్నించారు.


కెనరా బ్యాంక్ Canara Bank

ఎఆర్ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

REDEMPTION NOTICE

టు:

(1) మెస్సర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ శ్రీ కె శ్రీనివాసులు, డోర్ నెం. 4-5-27/63ఎ, 3వ లేను, 5వ క్రాస్ రోడ్డు, విద్యానగర్, గుంటూరు జిల్లా-522006.

(2). శ్రీ. కె శ్రీనివాసులు, తండ్రి: కె రాఘవయ్య, ఫ్లాట్ నెం. 102, సాయి అనూహ్య ఎన్క్లేవ్, 7/2, చంద్రమౌళినగర్, గుంటూరు జిల్లా-522007.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ మెస్సర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 2,09,70,300.48 (అక్షరాల రెండు కోట్ల తొమ్మిది లక్షల డెబ్బై వేల మూడు వందల రూపాయలు మరియు నలభై ఎనిమిది పైసలు) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 27.08.2019 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 23.12.2019న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.01.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,39,29,986.38/- (అక్షరాల ఐదు కోట్ల ముప్పై తొమ్మిది లక్షల ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఆరు రూపాయలు మరియు ముప్పై ఎనిమిది పైసలు) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన రిట్ పిటీషన్ నెం. 8155/2018 ప్రతిపాదనకు అనుగుణంగా ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు-వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం, డి.నెం. 362/1ఎ5, డాక్యుమెంట్ నెం.179/2013, తేది:11.01.2013 ప్రకారం శ్రీ కె శ్రీనివాసులుకి చెందిన ఎ॥ 0.29 సెంట్ల ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.

తేది: 30.01.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్




## ఐసిసి టీమ్ ఆఫ్ ది టోర్నీలో నలుగురు

# భారత్ అమ్మాయిలకు చోటు

**న్యూఢిల్లీ:** అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌ను వరుసగా రెండోసారి సాధించిన భారత జట్టులోని పలువురు ప్లేయర్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) టీమ్‌లో చోటు దక్కింది. ఈ నెల 2వ తేదీన మలేసియాలో జరిగిన అండర్ టీ20 వరల్డ్ కప్ టైటిల్ పోరులో నికీ ప్రసాద్ నేతృత్వంలోని భారత అమ్మాయిల జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై జయభేరిమోగించిన సంగతి తెలిసిందే. ఈ టోర్నీ ఆసాంతం విశేషంగా రాణించిన తెలంగాణ స్టార్ ఓపెనర్ గొంగడి త్రిష సహా మొత్తం నలుగురు భారత క్రికెటర్లకు ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్‌లో స్థానం లభించింది. త్రిష ఓపెనింగ్ భాగస్వామి కమలిని, లెఫ్టార్మ్ స్పిన్ ద్వయం వైష్ణవి శర్మ, ఆయుశి శుక్లాలు కూడా ఐసీసీ ఎంపిక చేసిన జట్టులో ఉన్నారు. హార్డ్ హిట్టర్ త్రిష ఈ టోర్నీ చరిత్రలోనే తొలి సెంచరీతో సహా 309 పరుగులు చేసింది. లెగ్‌స్పిన్‌తో 7 వికెట్లను కూడా పడగొట్టింది. ఆమెతో జోడీగా దిగిన కమలిని 143 పరుగులు చేసింది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్లో కమలిని (50 బంతుల్లో 56 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీతో ఆకట్టుకుంది. భారత స్పిన్నర్లలో ఆయుశి 14 వికెట్లను చేజిక్కించుకోగా, వైష్ణవి 17 వికెట్లతో టోర్నీలోనే అగ్రస్థానంలో ఉంది. మలేసియా పై హ్యాట్రిక్‌తో ఆమె (5/5) అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసింది. ఇక ఈ ఐసీసీ టీమ్ ఆఫ్ ద టోర్నీలో స్థానం దక్కిన వారిలో కైలా రేనెకె (కెప్టెన్, దక్షిణాఫ్రికా), జెమ్మా బోతా (దక్షిణాఫ్రికా), త్రిష, కమలిని, ఆయుశి శుక్లా, వైష్ణవి శర్మ (భారత్), దేవినా పెరిన్, కేటీ జోన్స్ (ఇంగ్లండ్), కావోంహెబ్రే (ఆస్ట్రేలియా), చమొది ప్రబొద (శ్రీలంక), పూజ మహతో (నేపాల్), 12వ ప్లేయర్‌గా ఎన్‌తబిసెంగ్ నిని (దక్షిణాఫ్రికా) ఉన్నారు.



# నేషనల్ గేమ్స్‌లో.. తెలంగాణ షూటర్ సురభికి కాంస్యం

**న్యూఢిల్లీ:** నేషనల్ గేమ్స్‌లో తెలంగాణకు రెండో పతకం లభించింది. షూటర్ సురభి భరద్వాజ్ కాంస్య పతకం గెలిచింది. భోపాల్ వేదికగా జరిగిన విమెన్స్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో సురభి 488.8 స్కోరుతో మూడో స్థానంలో నిలిచి పతకం అందుకుంది. ఇండియా స్టార్ షూటర్, పంజాబ్‌కు చెందిన సిఫ్ట్ కౌర్ సమ్రా 461.2 స్కోరుతో గోల్డ్ అందుకుంది. అదే రాష్ట్రానికి చెందిన సీనియర్ షూటర్ అంజుమ్ మోద్గిల్ 458.7 స్కోరుతో సిల్వర్ గెలిచింది. మరో గేమ్‌లో మహిళల 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్‌లో సురభి 425.9 పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచి నిరాశ పరిచింది. ఈ విభాగంలో ప్రియ (461.4), విదర్శ (461.1), మాణిని (448.6) పతకాలు కైవసం చేసుకున్నారు. మరోవైపు బాస్కెట్ బాల్ 3+3 మహిళల విభాగంలో తెలంగాణ విమెన్స్ టీమ్ ఫైనల్ చేరుకొని పతకం ఖాయం చేసుకుంది. ఇక మెన్స్ బాస్కెట్‌బాల్ టీమ్ కాంస్య పతక పోరుకు అర్హత సాధించింది.

# మరో లీగ్‌లోకి ఐపిఎల్ ఫ్రాంచైజీ ఎంట్రీ

## రూ.1,251.11 కోట్లతో కొత్త జట్టు కొనుగోలు

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ టీమ్ లక్నో సూపర్ జెయింట్స్ క్రికెట్ అభిమానులను అలరించేందుకు మరో లీగ్ లోకి అడుగుపెట్టింది. ది హండ్రెడ్ లీగ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఈ లీగ్ కు చెందిన మాంచెస్టర్ ఒరిజినల్స్ టీమ్ వేలానికి రాగా, ఎల్ఎస్‌జీ యాజమాన్యం ఆ జట్టును కళ్లు చెదిరే ధర పెట్టి దక్కించుకుంది. టీమ్ మొత్తం విలువలోని 49 శాతం వాటాను ఊహించని విధంగా భారీ ధరతో బిడ్డింగ్



వేసి గెలుపొందింది. అంతకుముందు హండ్రెడ్ లీగ్ లోని లండన్ స్పిరిట్ జట్టు కోసం బిడ్ వేసి విఫలమైన లక్నో సూపర్ జైంట్స్ యాజమాన్యం, ఇప్పుడు మాంచెస్టర్ ఒరిజినల్స్‌ను బిడ్డింగ్ వేసి సొంతం చేసుకుంది. దాదాపు 116 మిలియన్ పౌండ్ల (దాదాపు రూ.1,251 కోట్లు) భారీ ధరకు మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టును లక్నో యాజమాన్యం అయిన సంజీవ్ గోయెంకా ఆర్‌పిఎస్‌జి గ్రూప్ కొనుగోలు చేసింది. తమతో లక్నో జత కట్టడంపై మాంచెస్టర్ కు చెందిన లంకషైర్ యాజమాన్యం సంతోషం వ్యక్తం చేసింది. తాజాగా ది హండ్రెడ్ లీగ్ లోకి ఐపీఎల్ స్టార్ టీమ్ ముంబయి ఇండియన్స్ కూడా అడుగుపెట్టింది. ఈ లీగ్ కు చెందిన ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టును భారీ ధరకు ముంబయి యాజమాన్యం కొనుగోలు చేసింది. దీంతో ది హండ్రెడ్ లీగ్ లోకి అడుగుపెట్టిన రెండో ఐపీఎల్ టీమ్ గా లక్నో జెయింట్స్ నిలిచింది. గతంలో 2016-17 సమయంలో ఐపీఎల్ లో రైజింగ్ పుణె జెయింట్స్ ను కొనుగోలు చేసిన సంజీవ్ గోయెంకా గ్రూప్ 2021లో లక్నో జట్టును రూ.7,090 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అలానే సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అయిన సన్ గ్రూప్ కూడా హండ్రెడ్ లీగ్ లోని నార్తరన్ సూపర్ ఛార్జర్స్, ట్రెంట్ రాకెట్స్‌ను కొనుగోలు చేయాలని ఆసక్తిగా చూపిస్తున్నట్లు సమాచారం. వీటితో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్ కో ఓనర్స్ అయిన జీఎంఆర్ గ్రూప్ సౌతాంప్టన్ బ్రేవ్ లో వాటాను సొంతం చేసుకోవాలని ఆశిస్తోంది.



## భారత్‌లో తొలిసారి బాక్సింగ్

# ప్రీమియర్ లీగ్

## వచ్చే నెలలో 6 ప్రధాన నగరాల్లో పోటీలు

**న్యూఢిల్లీ:** భారత బాక్సింగ్ అభిమానులను ఆకట్టుకునేందుకు మరో కొత్త లీగ్ ప్రారంభం కాబోతోంది. ఇటీవల దేశంలో తొలిసారి ఖో ఖో వరల్డ్ కప్ పోటీలు నిర్వహించిన భారత్ ఇప్పుడు బాక్సింగ్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించబోతోంది. ఇందులో భాగంగా ప్రముఖ బాక్సింగ్ లీగ్‌గా పేరొందిన ఆంథోనీ పెట్టిస్ ఫైటింగ్ చాంపియన్‌షిప్ (ఏపీఎఫ్‌సీ), ఇండియన్ ప్రొ బాక్సింగ్ లీగ్ (ఐపీబీఎల్) భారత్‌లో తొలిసారి బాక్సింగ్ పోటీలు నిర్వహించబోతున్నాయి. వచ్చే నెలలో దేశంలోని ఆరు ప్రధాన నగరాలు ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, ముంబై, గోవా, బెంగుళూరు వేదికలుగా ఈ బాక్సింగ్ పోటీలను నిర్వ హించనున్నాయి. ఇందుకోసం యూఎఫ్‌సీ లైట్‌వెయిట్ మాజీ చాం పియన్ ఆంథోనీ పెట్టిస్ తొలిసారి భారత్‌కు రాబోతున్నాడు.

డబ్ల్యూ బీసీ, ఇండియా ఛాంపియన్ సబరి జైశంకర్, సెర్గియో పెట్టిస్ మధ్య ప్రధాన పోరు జరుగుతుందని ఇండియన్ ప్రో బాక్సింగ్ లీగ్ మంగళవారం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇప్పటికే పలు ప్రపంచ బాక్సింగ్ కౌన్సిల్ (డబ్ల్యూ బీసీ) టైటిళ్లు సొంతం చేసుకున్న సబరి, సెర్గియో మధ్య పోరు రసవత్తరంగా సాగే అవకాశముంది.

# తొలి వన్డేలో డేంజరస్ ప్లేయర్స్

## పవర్ ఫుల్ ప్లేయింగ్ 11

## రేపు ఇంగ్లండ్‌తో రోహిత్ సేన ఢీ


**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఈ నెల 6న ప్రారంభం కానుంది. టీ20 సిరీస్ లో భారత జట్టు 41తో విజయం సాధించిన నేపథ్యంలో, వన్డే సిరీస్‌పై అంచనాలు పెరిగాయి. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు, ఇంగ్లాండ్‌ను ఓడించడానికి పవర్ ఫుల్ ప్లేయింగ్ ఎలెవెన్‌తో సిద్ధమవుతోంది. తొలి వన్డేలో టీమిండియా ప్లేయింగ్ 11లో డేంజరస్ ఆటగాళ్లతో రోహిత్ రంగంలోకి దిగుతున్నాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసింది. టీం ఇండియా పూణేలో విజయంతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. కానీ, ముంబైలో కూడా ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదు. ఐద వ, చివరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌ను 150 పరుగుల తేడాతో ఓడించి 4-1తో సిరీస్‌ను గెలుచుకుంది. భారత జట్టు మొదట బ్యాటింగ్‌లో ఇంగ్లండ్‌పై తన అత్యధిక టీ20ఐ స్కోరును చేసింది. తరువాత బౌలింగ్‌లో అద్భుతాలు చేసింది. ఇంగ్లండ్ జట్టును కేవలం 97 పరుగులకే ఆలౌట్ చేసింది. వాంఖడే స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు చాలా బాగుంది. కానీ, ఇంగ్లండ్ జట్టు విఫలమైంది. వన్డే సిరీస్‌లో భారత్, ఇంగ్లండ్ మరోసారి ఢీ కొట్టనుంది. టీ20 సిరీస్ ముగిసిన తర్వాత, ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో భారత్ ఇంగ్లండ్ మధ్య అభిమానులు ఉత్కంఠను చూసే అవకాశం మళ్లీ వచ్చింది. ఈ రెండు జట్ల మధ్య 3 వన్డే మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఈ నెల 6 నుంచి సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం, టీ20 సిరీస్‌లో భాగం కాని భారత జట్టులోని కొంతమంది ఆటగాళ్లు మొదటి వన్డే ఆడాల్సిన నాగ్‌పూర్‌కు చేరుకున్నారు. భారత్-ఇంగ్లండ్ మధ్య రెండో వన్డే ఈ నెల 9న కటక్‌లో జరగనుండగా, సిరీస్‌లోని మూడో, చివరి వన్డే ఈ నెల 12న అహ్మదాబాద్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ అరగంట ముందుగా అంటే మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. ఈ సిరీస్ కోసం




టీమిండియా ప్లేయర్లను ఇప్పటికే భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇందులో చాలా మంది కీలక ఆటగాళ్లు తమ తమ బ్యాటక్లకు పదును పెడుతున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భాగమైన కొంతమంది ఆటగాళ్లు ఈ ఇప్పుడు వన్డే జట్టులో కూడా కనిపించనున్నారు. ఇక ఈ వన్డే సిరీస్‌కు టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11లో రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ.

# ఐదు రోజులూ ఆఫీసుకు రావాల్సిందే: డెల్

**ముంబై, ఫిబ్రవరి 4:** టెక్ కంపెనీలన్నీ వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి స్వస్తి పలుకుతున్నాయి. ఇప్పటికే చాలా సంస్థలు తమ ఉద్యోగులంతా ఆఫీసుకు రావాలని అల్టిమేటం జారీచేశాయి. తాజాగా ప్రముఖ కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్ కూడా హైబ్రిడ్, రిమోట్ వర్క్ పాలసీకి స్వస్తి చెబుతున్నట్లు పేర్కొంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ మైఖేల్ డెల్ ఇ-మెయిల్ ద్వారా ఉద్యోగులకు సమాచారం అందచేసినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. డెల్ కార్యాలయాల దగ్గర నివసించే ఉద్యోగులు ఇకపై హైబ్రిడ్, రిమోట్ వర్క్ విధానంలో పని చేయడానికి వీలుండదని మైఖేల్ డెల్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో తెలిపారు. వారంలో ఐదు రోజులు తప్పనిసరిగా ఆఫీస్ నుంచి పని చేయాలని తెలియ చేశారు. మార్చి 3 నుంచే ఈ నిబంధనలు అమల్లోకి వస్తాయని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే కార్యాలయం సమీపంలో నివసిస్తున్న ఉద్యోగులకు మాత్రమే ఈ నిబంధనలు వర్తిస్తాయని తెలుస్తోంది. సుదూర ప్రాంతాల్లో నివసించే ఉద్యోగులు రిమోట్‌గా పని చేసేందుకు సీనియర్ లీడర్ల నుంచి తగ్గిన కారణాలు చూపించి తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. లేదంటే వారెవరికీ పదోన్నతులు ఉండవని తెలుస్తోంది. భవిష్యత్తులో నియమించుకొనే వారికి ఇకపై రిమోట్ విధానం ఉండదని అందులో పేర్కొంది. కరోనాకు ముందు నుంచే డెల్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్




విధానం అమల్లో ఉండేది. కంపెనీ వ్యవస్థాపకుడు, సిఇఒ మైఖేల్ డెల్ ఖుదా దీన్ని ప్రోత్సహించే వారు. పైగా ఆఫీసుకు రావాలని ఆదేశిస్తున్న కంపెనీలను ఆయన తప్పుబట్టారు. కానీ తాజాగా డెల్ విధానాల్లో సమూల మార్పులు వచ్చాయి. అందరూ కలిసి పనిచేయడం, తమ ఆలోచనలను పంచుకోవడం సంస్థ వృద్ధికి దోహదం చేస్తుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ ఆఫీసుకు రావాలని కోరుతోంది.

# బిఎస్ఇ టర్నోవర్ రూ.425 లక్షల కోట్లు

**ముంబై, ఫిబ్రవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు రాణించాయి. కెనడా, మెక్సికో దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడంతో మార్కెట్లలో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. వాణిజ్య యుద్ధ భయాలు రేపిన ట్రంప్ నుంచి సానుకూల నిర్ణయం వెలువడడంతో ఆసియాతో పాటు మన మార్కెట్లు సూచీల భారీ లాభాలకు కారణమైంది. చివరికి సెన్సెక్స్ 1226.94 పాయింట్లలాభంతో 78,413.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 378.20 పాయింట్లు పెరిగి 23,739.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.87.07గా కొనసాగుతోంది. రూ.5.5 లక్షల కోట్లు ఇన్వెస్టర్ల సంపద పెరిగి రూ.425 లక్షల కోట్లకు చేరింది. ఎల్అండ్‌టి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడగా, ఐటిసి హోటల్స్, జొమాటో, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, మారుతి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెక్సికో, కెనడాపై సుంకాల విషయంలో ట్రంప్ తన నిర్ణయాన్ని వాయిదా వేయడం సూచీల లాభాలకు కారణమైంది. దీంతో ఆసియా మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ లాభపడ్డాయి. రేట్లకోతపై ఆర్‌బిఐ నుంచి సానుకూల సంకేతం వస్తుందన్న అంచనాలతో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కూడా సూచీల ర్యాలీకి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. జనవరిలో కార్ల విక్రయాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేయడంతో ముమ్ముందు ఆటోమొబైల్ రంగానికి డిమాండ్ ఉంటుందన్న అంచనాలతో ఆయా కంపెనీల షేర్లు రాణించాయి. ఇటీవల మార్కెట్ పతనాన్ని ఇన్వెస్టర్లు అవకాశంగా తీసుకుని కొనుగోళ్లకు దిగడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.



# డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ డీలా

**ముంబై, ఫిబ్రవరి 4:** డాక్టర్అగర్వాల్స్ ఐ హాస్పిటల్ మాతృ సంస్థ డాక్టర్ అగర్వాల్ హెల్త్‌కేర్ షేర్లు మంగళవారం స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చి ఇన్వెస్టర్ల నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.402 తో పోలిస్తే బిఎస్ఇలో 1.27శాతం డిస్కౌంట్ తో రూ.396 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. డాక్టర్ అగర్వాల్స్ హెల్త్‌కేర్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ జనవరి 29న ప్రారంభమై 31న ముగిసింది. ధరల శ్రేణి రూ.382-402గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.3,027.26 కోట్లు సమీకరించాలనుకుంది. ఐపిఒలో భాగంగా రూ.300 కోట్లు విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.2,727.26 కోట్ల విలువైన షేర్లు జారీ చేసింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్క లాట్ కోసం రూ.14,070 వెచ్చించారు. ఈ పబ్లిక్ ఇష్యూ మొత్తం గా 1.55 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది. అయినప్పటికీ లిస్టింగ్‌లో మాత్రం రాణించలేకపోయింది. డిస్కౌంట్‌తో లిస్ట్ అయిన తర్వాత ఈ షేర్లు మరింత కుంగాయి. వాస్తవానికి 2010లో




స్థాపించబడిన డాక్టర్ అగర్వాల్స్ హెల్త్ కేర్ ప్రజలకు దేశవ్యాప్తంగా కంటి ఆరోగ్యానికి సంబంధించిన అనేక సేవలను అందిస్తోంది. ఇదే క్రమంలో సర్జికల్ అండ్ నాన్ సర్జికల్, కంటి ఆరోగ్యానికి సంబంధించిన మందులు, లెన్స్ వంటి వాటిని కూడా విక్రయిస్తోంది. తాజా ఐపిఒ నుంచి సమీకరించిన మొత్తాన్ని కంపెనీ రుణాల చెల్లింపులకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించాలని నిర్ణయించింది.

# జిమ్నీ మేనియా బుకింగ్స్ నిలిపివేత

**జపాన్, ఫిబ్రవరి 4:** దేశీయ ప్రముఖ వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి ఓ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా జపాన్‌లో తీసుకొచ్చిన జిమ్నీ 5డోర్ వేరియంట్ బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. జపాన్‌లో మారుతీ జిమ్నీ బుకింగ్‌లను జనవరి 30 నుంచి ప్రారంభించింది. ఏప్రిల్ 3 నుంచి డెలివరీలు అందిస్తామని కంపెనీ పేర్కొంది. ఈ ఎస్‌యువి అక్కడి ప్రజల నుంచి మంచి డిమాండ్‌ను సొంతం చేసుకుంది. బుకింగ్‌లు ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే 50వేల బుకింగ్‌లు సొంతం చేసుకుంది. డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడం, వెయిటింగ్ పీరియడ్ పెరగడంతో బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ బుకింగ్‌లు ఎప్పుడు తిరిగి ప్రారంభించేదీ వెల్లడించలేదు. జపాన్‌లో మారుతీ జిమ్నీ స్పీడ్ మాన్యువల్ వేరియంట్ ప్రారంభ ధర రూ.14.88 లక్షలు, ఏటీ వెర్షన్ ధర రూ.15.43 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. భారత్‌లో వీటి ధరలు రూ.12.74 లక్షలు, రూ.14.79 లక్షలుగా ఉన్నాయి. మహీంద్రా థార్ రాక్స్, ఫోర్స్ గుర్ఖా వంటి 5 డోర్ ఎస్‌యువిలకు జిమ్నీ పోటీ ఇస్తోంది.




# వాణిజ్యం

# టాటా కంపెనీ కొనుగోలుకు ఆర్‌బిఐ గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** టాటా గ్రూప్ ఆధ్వర్యంలో ఉన్న టాటా కమ్యూనికేషన్స్ పేమెంట్ సొల్యూషన్స్ లిమిటెడ్ (టిసిపిఎస్ఎల్)ను భారత్‌లోని ఆస్ట్రేలియాకు చెందిన ఫిన్‌టెక్ కంపెనీకి విక్రయించేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆమోదం లభించింది. ఆస్ట్రేలియాకు చెందిన ఫైండీ ఆధ్వర్యంలోని భారతీయ అనుబంధ సంస్థ ట్రాన్సాక్షన్ సొల్యూషన్స్ ఇంటర్నేషనల్ (టిఎస్ఐ)కు టిసిపిఎస్ఎల్‌ను విక్రయించే ప్రణాళికలను ఆర్‌బిఐ ముందుంచారు. దాంతో తాజాగా వాటిపై ఆర్‌బిఐ నిర్ణయం తీసు కుంది. రూ.330 కోట్ల విలు వైన ఈ డీల్ వల్ల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని ప్రాంతాల్లో ఆర్థిక సేవలు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నవంబర్ 2024లో ప్రకటించిన ఈ కొనుగోలు టిసిపిఎస్ఎల్ వైట్ లేబుల్ ఎటిఎం ప్లాట్ ఫామ్, ఇండికాష్ ఎటిఎంల నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడానికి ఫైండీకి వీలు కల్పిస్తుంది. టిఎస్ఐ ప్రస్తు తం 7,500కు పైగా బ్రౌన్ లేబుల్ ఎటిఎంలకు బ్యాక్ ఎండ్ కార్యకలాపాలు అందిస్తోంది. ఈ కొనుగోలుతో ఫైండీ 4,600 ఆపరేషనల్ ఇండికాష్ ఎటిఎంలను తీసుకుంటుంది. మరో 3వేల ఎటిఎం పొందేందుకు ఫైండీకి అవకాశం లభిస్తుంది. ఫైండీ సిఇఒ దీపక్ వర్మ మాట్లాడుతూ భారత్‌లో ఆర్థిక సేవలను విస్తరించేందుకు ఈ కొనుగోలు ఉపయోగపడుతుందన్నారు. ఈ ఎటిఎంలను కంపెనీ ప్రస్తుత నెట్‌వర్క్‌తో అనుసంధానించడంతో బ్యాంకింగ్ సేవలు లేని మారుమూల ప్రాంతాల్లో ఆర్థిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.




# జోరందుకున్న తయారీ రంగం

**ముంబై, ఫిబ్రవరి 4:** భారత తయారీ రంగం జనవరి నెలకు పటిష్టమైన వృద్ధిని నమోదు చేసింది. హెచ్ఎస్‌బిఐఇ ఇండియా తయారీ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) గత డిసెంబరులో 56.4 శాతంగా ఉంటే, 2025 జనవరి నెలలో 57.7కు దూసుకెళ్లింది. ఎగుమతులు 14 యేళ్లలోనే బలమైన వృద్ధిని చూపించడం ఇందుకు మద్దతుగా నిలిచినట్టు ఈ సర్వే అభిప్రాయపడింది. 50 పాయింట్లకుపైగా తయారీ పిఎంఐ నమోదు అయితే దాన్ని విస్తరణ గా, అంతకు దిగువకు పడిపోతే క్షీణతగా పరిగణిస్తుంటారు. 'భారత తయారీ పిఎంఐ ఆరు నెలల గరిష్ట స్థాయికి జనవరి లో చేసుకుంది. దేశీయ, ఎగుమతుల డిమాండ్ బలంగాఉంది. ఇది వృద్ధికి మద్దతు నిచ్చింది' అని హెచ్ఎస్‌బిసి ముఖ్య భారత ఆర్థిక వేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. తయారీ దారులకు కొత్త ఆర్డర్లలో వృద్ధి ఉన్నట్లు దీనికి అను గుణంగా తమ ఉత్పత్తిని పెంచుకుంటున్నట్లు పిఎంఐ సర్వే తెలిపిం ది. రానున్న కాలంలో 32శాతం సంస్థలు వృద్ధి పట్ల సానుకూల అంచనాలతో ఉంటే, కేవలం ఒకశాతం సంస్థలు క్షీణతను అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14